ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం — కాస్త వాలంటీ మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం, 10 నవంబర్ 2026 | Tuesday 10 November 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 200 | Vol.No 28 Issue No .200 | www.visionandhra.in



కొడంగల్ కు కృష్ణా జలాలు తెచ్చి తీరుతా... ఇది ఎల్లమ్మ తల్లి పై ఆన

- కేసీఆర్ పాలనకు కౌంటర్.. కొడంగల్ అభివృద్ధికి రేవంత్ భారీ ప్లాన్!
- పాలమూరును పదేళ్లు పడావు పెట్టిన కేసీఆర్..
- 9 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- లగచర్ల బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

లగచర్ల బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్‌లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పాలమూరును పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు తెచ్చి తీరుతానని, ఇది ఎల్లమ్మ తల్లిపై ఆన అని ప్రకటించారు. రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్ది, సాగునీరు, విద్య, వైద్యం, రహదారుల రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

లగచర్ల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాలమూరు జిల్లా అభివృద్ధి, వలసలు, ప్రాజెక్టులు, కొడంగల్ అభివృద్ధిపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. కేసీఆర్, కేటీఆర్, మోదీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

75 ఏండ్లలో పాలమూరు కష్టాలు తీరలేదు.. వలసలు ఆగలేదు

బూర్గుల రామకృష్ణారావు నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది పాలమూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ఈ ప్రాంతంలో వలసలు ఆగలేదని సీఎం అన్నారు. మన ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. మన పొలాలకు నీళ్లు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 75 ఏండ్లలో ఒకరిని అడిగే పరిస్థితే తప్ప కావాల్సింది చేసే సమయం రాలేదన్నారు. పాలమూరు జిల్లా ప్రజలు ఎన్నో ఏండ్లుగా నీటి కోసం,

02

పాలమూరు కన్నీళ్లు తుడుస్తా.. కొడంగల్ భూములను తడుపుతా!

సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విజన్ ఆంధ్ర తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ కార్వాంగ ఆనంద్ గౌడ్

దీపావళి వెలుగుల్లో కొడంగల్‌లో సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆనంద్ గౌడ్



కొడంగల్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ముఖ్యమంత్రిని విజన్ ఆంధ్ర పత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ కార్వాంగ్ ఆనంద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు

03



కొడంగల్ లో వెలుగులు నింపిన సీఎం పుట్టినరోజు...

కుటుంబంతో కేక్ కట్ చేసిన రేవంత్ రెడ్డి

- దీపావళి వెలుగుల్లో పుట్టినరోజు సంబరం..
- సీఎంకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల శుభాకాంక్షల వెల్లువ

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

దీపావళి పండుగ రోజున కొడంగల్ మరింత వెలుగులతో వెలిగిపోయింది. ఆదివారం కొడంగల్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ

02

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక ఫోన్ సంభాషణ

చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారమవుతుందని స్పష్టం చేసిన పీఎంఓ

శాంతి స్థాపనకు అవసరమైన అన్ని చర్యలకు సహకరించేందుకు భారత్ సిద్ధమని వెల్లడి

02

యుద్ధాన్ని ముగించేలా ఇతర దేశాల నేతలతో భారత్ చర్చలు జరపాలని కోరిన జెలెన్స్కీ

కొడంగల్ అగ్రికల్చర్ కాలేజ్ భూమిపూజకు అల్దాస్ జానయ్యను దూరం పెట్టిన రేవంత్ రెడ్డి

- మహిళా ప్రొఫెసర్ వేధింపుల ఆరోపణల నేపథ్యంలో సీఎం కీలక నిర్ణయం..
- వీసీకి మహిళా కమిషన్ నోటీసులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

కొడంగల్‌లో జరిగిన అగ్రికల్చర్ కాలేజ్ భూమిపూజ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య కనిపించకపోవడం తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే ఆయనను ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దూరంగా ఉంచినట్లు సమాచారం. అగ్రికల్చర్ యూనివర్సిటీ మహిళా ప్రొఫెసర్‌ను లైంగికంగా వేధించినట్లు వచ్చిన ఆరోపణల కేసులో విచారణకు హాజరు కావాలని ఇప్పటికే వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యకు తెలంగాణ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణల నేపథ్యంలోనే ఆయనను భూమిపూజ కార్యక్రమానికి ఆహ్వానించలేదని అధికార వర్గాలు చెబుతున్నాయి.

02



తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతే దిక్సూచి

- ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉంది..
- సీఎం జన్మదిన వేడుకల్లో మంత్రి అజారుద్దీన్ ప్రసంగం


02

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవ పట్ల ముఖ్యమంత్రికి

తెలంగాణలో జనగణన - 2027 నిర్వహణకు తేదీలు ఖరారు

- జనవరి 10 నుంచి స్వీయ జనగణన..
- జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఇంటింటి సర్వే..
- మార్చి 1 నుంచి 5 వరకు రివిజనల్ రౌండ్



తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

తెలంగాణలో జనగణన - 2027 నిర్వహణకు తేదీలు ఖరారయ్యాయి. జనాభా లెక్కల సేకరణకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నెం.155 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వగా, దానికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఈ జీవో జారీ చేసింది. 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను ప్రామాణిక తేదీగా నిర్ణయించారు. ఆ సమయానికి రాష్ట్రంలో ఉన్న జనాభా ఆధారంగానే జనగణన లెక్కలు నమోదు చేయనున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ జనగణనలో భాగంగా తెలంగాణలో కూడా పకడ్బందీగా లెక్కలు సేకరించనున్నారు.

02



కోర్టు ధిక్కరణ..

కలెక్టర్‌కు ఆరు నెలల జైలు శిక్ష!

- కోర్టు ధిక్కరణ కేసులో సంచలన తీర్పు..
- రూ. 2,000 జరిమానా..
- అప్పీల్ కోసం శిక్ష అమలు 4 వారాలు వాయిదా

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి తెలంగాణ హైకోర్టు 6 నెలల జైలు శిక్ష విధించింది. కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద ఈ శిక్ష విధిస్తూ జస్టిస్ కె. లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. జైలు శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా కూడా విధించింది. ఈ తీర్పు అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.

అసలు కేసు ఏంటి? బాధితులు ఎందుకు కోర్టుకు వెళ్లారు?

2025 ఆగస్టు నెలలో తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు పలువురు బాధితులు. తమ భూములు అన్యాయంగా, ఎలాంటి సరైన కారణం లేకుండా నిషేధిత జాబితాలో

02



ప్రజలకు సత్వర న్యాయమే లక్ష్యం...

- ప్రజావాణి లో ఎస్పీ జానకి

- బాధితుడి బాధను సొంత బాధగా భావించి పరిష్కరించాలి..
- అధికారులకు ఎస్పీ కీలక ఆదేశాలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

ప్రజావాణి అంటే కేవలం దరఖాస్తులు తీసుకోవడం కాదు.. బాధితులకు

02


ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తే ఎలా ఉంటుందో కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి

- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో నిరూపితమైందన్న చంద్రబాబు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 58.9 శాతం ఓట్లతో కూటమి చారిత్రక విజయం
- వంద పట్టణ స్థానిక సంస్థల్లో 94 చోట్ల పాగా వేసిన కూటమి పార్టీలు
- 28 జిల్లాల్లో 27 జెడ్పీలను గెలుచుకుని గ్రామీణ ప్రాంతాల్లోనూ తిరుగులేని ఆధిపత్యం
- మేయర్లు, చైర్‌పర్సన్లలో మహిళలకు 60 శాతం, వెనుకబడిన వర్గాలకు 62.9 శాతం ప్రాతినిధ్యం

అమరావతి నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

ప్రజాస్వామ్యబద్ధంగా, అత్యంత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజా తీర్పు ఏ విధంగా ఉంటుందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిరూపించాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎటువంటి భయభ్రాంతులు, ప్రలోభాలు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, అందుకే కూటమికి ఇంతటి అపూర్వమైన విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, ఓట్ల సరళి, అభ్యర్థుల ఎంపికలో చూపిన సామాజిక న్యాయాన్ని గణాంకాలతో సహా ముఖ్యమంత్రి సమగ్రంగా విశ్లేషించారు.

02



కోర్టు ధిక్కరణ.. కలెక్టర్‌కు ఆరు నెలల జైలు శిక్ష!

చేర్చారని, దీంతో తమ భూములను అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక, రిజిస్ట్రేషన్ చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని, తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోర్టును వేడుకున్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, ఈ విషయంపై 60 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించింది. బాధితుల విజ్ఞప్తిని పరిశీలించి, రికార్డులను చూసి, నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బాధితులకు త్వరగా న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే కోర్టు ఈ గడువు విధించింది.

ఆదేశాల అమలులో జాప్యం.. కోర్టు తీవ్ర ఆగ్రహం

అయితే, హైకోర్టు ఆదేశాలు ఇచ్చి చాలా కాలం గడిచినా, ఇప్పటివరకు ఆదేశాలను అమలు చేయలేదు. 60 రోజుల గడువు ముగిసినా కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తమ ఫైళ్లు అలాగే పెండింగ్‌లో ఉన్నాయని బాధితులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, కలెక్టర్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించకపోవడం అంటే న్యాయ వ్యవస్థను ధిక్కరించడమేనని ధర్మాసనం పేర్కొంది. అధికారులు కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే సామాన్య ప్రజలకు న్యాయం ఎలా లభిస్తుందని ప్రశ్నించింది. కోర్టు ఆదేశాలను పాటించకపోవడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని పేర్కొంటూ, కలెక్టర్ నారాయణ రెడ్డికి 6 నెలల జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా విధించింది.

శిక్ష అమలు 4 వారాలు వాయిదా.. అప్పీల్‌కు అవకాశం

అయితే, తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు జస్టిస్ కె. లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. ఈ నాలుగు వారాల్లోగా కలెక్టర్ పై కోర్టులో అప్పీల్ చేసుకోవచ్చు. అప్పీల్‌లో తీర్పును సవాలు చేసే అవకాశం కల్పించారు. ఈ తీర్పుతో అధికార వర్గాల్లో కలకలం రేగింది. కోర్టు ఆదేశాలను సకాలంలో అమలు చేయకపోతే ఎంతటి ఉన్నత అధికారి అయినా శిక్ష తప్పదని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. భూ సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ఈ తీర్పు కొంత ఊరటనిచ్చిందని చెప్పవచ్చు. తదుపరి పరిణామాలు ఏ విధంగా ఉంటాయోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

తెలంగాణలో జనగణన

జనగణన షెడ్యూల్ పూర్తి వివరాలు..

జనవరి 10 నుంచి 24వ తేదీ వరకు – స్వీయ జనగణన:

ప్రజలు తమంతట తాము ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇంటి వద్దనే కూర్చొని, మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవచ్చు. దీని వల్ల జనగణన సిబ్బందిపై భారం తగ్గడంతో పాటు, ప్రజలకు సమయం కూడా ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. స్వీయ జనగణన చేసుకునే వారు సరైన, పూర్తి సమాచారాన్ని అందించాలని ప్రభుత్వం సూచించింది.

జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు – ఇంటింటి జనాభా లెక్కల సేకరణ:

ఈ దశలో జనగణన సిబ్బంది ప్రతి ఇంటికి నేరుగా వెళ్లి జనాభా లెక్కలను సేకరిస్తారు. కుటుంబ సభ్యుల సంఖ్య, వయస్సు, విద్య, వృత్తి, ఇతర వివరాలను నమోదు చేస్తారు. స్వీయ జనగణన చేసుకోని వారి వివరాలను కూడా ఈ సమయంలోనే సేకరిస్తారు. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లోని ప్రతి ఇంటిని కవర్ చేసే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు – రివిజనల్ రౌండ్:

జనగణనలో చివరి దశ రివిజనల్ రౌండ్. ఈ ఐదు రోజుల్లో మిగిలిపోయిన ఇళ్లు, సవరణలు, అదనపు సమాచారాన్ని సేకరించి, జనగణన ప్రక్రియను పూర్తి చేస్తారు. ఏవైనా తప్పులు దొర్లితే సరిచేసుకోవడానికి, నమోదు కాని వారిని చేర్చడానికి ఈ రౌండ్ ఉపయోగపడుతుంది.

జనగణన ఎందుకు ముఖ్యం?

జనగణన అనేది కేవలం లెక్కలు మాత్రమే కాదు, దేశం, రాష్ట్రం అభివృద్ధికి దిశా నిర్దేశం చేసే కీలక ప్రక్రియ అని అధికారులు చెబుతున్నారు. జనాభా ఆధారంగానే ప్రభుత్వ పథకాలు, నిధుల కేటాయింపు, నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్లు వంటి అనేక అంశాలు నిర్ణయించబడతాయి. అందుకే ప్రతి పౌరుడు తప్పనిసరిగా జనగణనలో పాల్గొని, సరైన సమాచారం అందించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. జనగణన ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. జిల్లా, మండల స్థాయిలో అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టనున్నారు.

ప్రజలకు సత్వర న్యాయమే లక్ష్యం...

న్యాయం అందించడమేనని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా, బాధ్యతాయుతంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వారందరి దరఖాస్తులను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఒక్కొక్క బాధితుడిని నేరుగా కలిసి, వారి సమస్యలను ఓపిగ్గా, సావధానంగా అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, వేధింపులు, ఇతర సమస్యలతో వచ్చిన బాధితుల వినతులను స్వీకరించిన ఎస్పీ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఒక కాగితంగా కాకుండా, ఒక బాధితుడి బాధగా, ఒక కుటుంబం ఆవేదనగా భావించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చట్టపరిధిలో సమగ్ర విచారణ జరిపి, నిజమైన బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి న్యాయం జరిగే వరకు దానిని వదిలిపెట్టవద్దని, పరిష్కారం అయిన తర్వాత కూడా బాధితుడికి సమాచారం అందించాలని ఆమె తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం, అలసత్వం ఉండకూడదని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు భయపడి రావడం కాదు, ధైర్యంగా, నమ్మకంతో రావాలని, అందుకు అనుగుణంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, వారి రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఎలాంటి భయం, సందేహం లేకుండా తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు.

కొడంగల్ అగ్రికల్చర్ కాలేజ్ భూమిపూజకు

అల్దాస్ జానయ్యను దూరం పెట్టిన రేవంత్ రెడ్డి

ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి వేదిక వద్దు.. సీఎం స్పష్టమైన సంకేతం మహిళా ప్రొఫెసర్ వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని అగ్రికల్చర్ కాలేజ్ భూమిపూజ వంటి ప్రతిష్ఠాత్మక, పవిత్ర కార్యక్రమానికి ఆహ్వానించడం సరికాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించినట్లు తెలుస్తోంది. అందుకే ఆయనను దూరం పెట్టాలని స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని సమాచారం. మహిళలపై వేధింపుల విషయంలో ఎంతటి ఉన్నత స్థాయి వ్యక్తి అయినా ఉపేక్షించేది లేదన్న సందేశాన్ని సీఎం ఈ నిర్ణయం ద్వారా పంపించారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

మహిళా కమిషన్ విచారణపై ఉత్కంఠ

మహిళా కమిషన్ నోటీసుల అనంతరం ఈ కేసుపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో నిజానిజాలు తేలాల్సి ఉందని, బాధిత మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం జరగాలని మహిళా సంఘాలు, విద్యా వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిపై వచ్చిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఒకవైపు మహిళా కమిషన్ విచారణ, మరోవైపు భూమిపూజ కార్యక్రమానికి వీసీని దూరం పెట్టడం.. ఈ రెండు పరిణామాలు ఇప్పుడు విద్యా వర్గాల్లో, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. కొడంగల్ అగ్రికల్చర్ కాలేజ్ భూమిపూజలో వీసీ అల్దాస్ జానయ్య లేకపోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ వ్యవహారంపై తదుపరి పరిణామాలు ఏ విధంగా ఉంటాయోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కొడంగల్ కు కృష్ణా జలాలు తెచ్చి తీరుతా...

ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని, అయినా గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. వలస కూలీలుగా ఇతర ప్రాంతాలకు వెళ్లి బతుకుతున్న పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ పాలమూరును మోసం చేశాడు..

ఆనాడు పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించిన కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తారని నమ్మామని చెప్పారు. తెలంగాణ రావాలని.. కష్టాలు తీరాలని కనిపించిన దేవుడికల్లా దండం పెట్టామని అన్నారు. తెలంగాణ వచ్చినా.. ముఖ్యమంత్రిగా బాధ్యత ఇచ్చినా పాలమూరు జిల్లా గుండెలపై తన్ని గజ్వేల్‌కు పోయిండని విమర్శించారు.

భుజాలపై మోసిన పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పదేళ్లు పడావు పెట్టాడని, కక్షగట్టి పాలమూరు అభివృద్ధిని అడ్డుకున్నాడని మండిపడ్డారు. ఇన్నేండ్లు ఏ దేవుడు మన కష్టాలు వినలేదన్నారు. పాలమూరు ప్రజలు తనను నమ్మి భుజాలపై మోస్తే, ఆయన మాత్రం ఆ నమ్మకాన్ని వమ్ము చేశారని సీఎం ధ్వజమెత్తారు.

2023లో ఆత్మగౌరవాన్ని నిలబెట్టే అవకాశం దక్కింది.

2023లో ముక్కోటి దేవతల ఆశీస్సులతో.. కొడంగల్ బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే అవకాశం దక్కిందని సీఎం అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి ఏ ఒక్కరోజైనా సెలవు తీసుకోలేదని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని, ప్రజల కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

పదేళ్లలో కేసీఆర్ 8 లక్షల 11 వేల కోట్లు అప్పు పెట్టి ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని విమర్శించారు. నాకు అప్పు చేసే అలవాటు లేదు.. అబద్ధాలు చెప్పే అలవాటు అసలే లేదని స్పష్టం చేశారు. తాను చెప్పేది చేస్తానని, చేసేదే చెప్తానని సీఎం అన్నారు.

ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు.. కేసీఆర్ అప్పులకు 2 లక్షల కోట్లు చెల్లింపు

ప్రభుత్వం ఉద్యోగుల కష్టాలు చూసి 11 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇవ్వాలని ఆలోచన చేశామని చెప్పారు. జనవరి 1, 2024 నుంచి ప్రతీ నెల మొదటి తారీఖున జీతాలు పడుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో జీతాల కోసం ఉద్యోగులు నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ప్రతీ సంవత్సరం కేసీఆర్ అప్పులకు తప్పులకు 80 వేల కోట్లు చెల్లిస్తున్నామని, కేసీఆర్ అప్పులకు తప్పులకు ఈ 34 నెలల్లో 2 లక్షల కోట్లకు పైగా చెల్లించామని సీఎం వెల్లడించారు. అయినా అభివృద్ధిని ఆపలేదని, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. మాట్లాడాలి రమ్మంటే కేసీఆర్ రాడని, ఆయన తింటే కుంభకర్ణుడు.. పంటే బకాసురుడు అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాకుండా, ప్రజా



సమస్యలపై చర్చకు రాకుండా తప్పించుకుంటున్నారని విమర్శించారు.

మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పనులు.. కేటీఆర్‌పై ఘాటు విమర్శలు

మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పనులు మేం మొదలు పెడితే.. కేసీఆర్, కేటీఆర్ అడ్డుకుంటామంటున్నారని సీఎం మండిపడ్డారు. కేటీఆర్‌కు గడ్డం రావడానికి 50 ఏండ్లు పట్టింది.. బుద్ధి రావడానికి ఎన్నేండ్లు పడుతుందో అని ఎద్దేవా చేశారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే ఎన్నటికీ నక్క పులి కాదని, కేటీఆర్ నువ్ గడ్డం పెంచుకున్నా.. గడ్డం మోకాళ్ల వరకు పెంచుకున్నా ఎన్నటికీ రేవంత్ కాలేవని అన్నారు. రేవంత్ రెడ్డి కావాలంటే గుండె ధైర్యం ఉండాలి.. నమ్ముకున్న వారి కోసం నిలబడే తెగువ కావాలని, పది జన్మలు ఎత్తినా నువ్వు రేవంత్ రెడ్డి కాలేవని ఘాటుగా వ్యాఖ్యానించారు.

మేం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేసుకుంటే మీకు కడుపుమంట ఎందుకు? అని ప్రశ్నించారు. పాలమూరుకు నీళ్లు వస్తే వారికి ఎందుకు బాధ అని నిలదీశారు.

డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు.. ఎల్లమ్మ తల్లిపై ఆన

డిసెంబర్ నాటికి కృష్ణా జలాలు తెచ్చి కొడంగల్ బీడు భూములను తడుపుతామని సీఎం హామీ ఇచ్చారు. కొడంగల్ భూముల్లో పచ్చని పంటలు పండేలా చేసే బాధ్యత నాదని, ఇది పోలేపల్లి ఎల్లమ్మ తల్లిపై ఆన అని చెప్పారు. ఎవరు అడ్డమొచ్చినా.. అడ్డు వచ్చిన వారిని తొక్కుకుంటూ కొడంగల్‌కు కృష్ణా జలాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. కొడంగల్ రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే తన కోరిక అని అన్నారు.

కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా.. 9 వేల కోట్లతో అభివృద్ధి పనులు ఆనాడు కొడంగల్ బిడ్డలు చదువుకోవాలంటే పక్క జిల్లాలకు, పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సి ఉండేదని, ఇవాళ కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా చేసి.. ఉన్నత చదువులకు కొడంగల్ వచ్చేలా చేసుకుంటున్నామని అన్నారు. కొడంగల్ అభివృద్ధి జరుగుతుంటే కొందరు ఏడుపులు మొదలు పెట్టారని విమర్శించారు. ఇవాళ 9 వేల కోట్లతో కొడంగల్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని, రాబోయే రోజుల్లో వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి.. అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. రోడ్లు, విద్య, వైద్యం, సాగునీరు.. అన్ని రంగాల్లో కొడంగల్‌ను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రజలు అండగా ఉంటే ఢిల్లీలో మోదీనైనా, కేడీనైనా ఎదిరిస్తానని సీఎం అన్నారు. నిరంతరం పనిచేసి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే బాధ్యత నాదని పేర్కొన్నారు. సంక్రాంతి తరువాత ప్రజాబలం పేరుతో ప్రజల్లోకి వస్తామని, అందరం కలిసికట్టుగా ఎల్నినోను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ప్రజాబలంతో సునామీ సృష్టిస్తామని, ఆ సునామీలో మోదీ, కేడీ కొట్టుకుపోతారని అన్నారు. జర్నలిస్టులు అధైర్యపడొద్దని, మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదని సీఎం హామీ ఇచ్చారు.

కొడంగల్ లో వెలుగులు నింపిన సీఎం పుట్టినరోజు...

సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఎంతో ఆప్యాయంగా జరుపుకున్నారు. ఒకవైపు దీపావళి పర్వదినం, మరోవైపు పుట్టినరోజు. ఈ రెండు శుభ సందర్భాలు ఒకేరోజు రావడంతో సీఎం నివాసం పండుగ వాతావరణంతో నిండిపోయింది. ఉదయం నుంచే నివాసానికి కుటుంబ సభ్యులు, సన్నిహితులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తరలివచ్చారు. కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసిన సీఎం, అందరితో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. “మీరు మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలి, రాష్ట్రానికి మరింత మంచి చేయాలి“ అని ఆశీర్వదించారు. ఈ వేడుకలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వారందరూ సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, దీపావళి శుభాకాంక్షలు కూడా అందజేశారు. పుట్టినరోజును తన సొంత గడ్డపైనే, తన ప్రజల మధ్యనే జరుపుకోవడం సీఎంకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, “నా కుటుంబం అంటే కొడంగల్ ప్రజలే“ అని సీఎం చెప్పినట్లు తెలిసింది. పండుగ, పుట్టినరోజు ఒకేసారి రావడంతో కొడంగల్‌లో ఆదివారం రోజంతా సంబర వాతావరణం నెలకొంది.

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక ఫోన్ సంభాషణ

ఆహార భద్రత, ఇంధన రక్షణపై అన్ని పక్షాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు జైశంకర్ స్పష్టీకరణ

రష్యా–ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధ సంక్షోభాన్ని కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన వివరాలను భారత ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా విడుదల చేసింది.

పీఎంఓ ప్రకటన ప్రకారం.. రష్యాతో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిణామాలపై తన అభిప్రాయాలను అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంలో భారత్ ఎల్లప్పుడూ అనుసరించే ‘మానవతా దృక్పథాన్ని’ (ఝబఖఊఅ–ఎవఈతీఅఊ ఖజాజాతీశ్రీఖఎష్ట్ర) పునరుద్ఘాటించారు. వివాదాలను కేవలం చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది భారత్ యొక్క స్థిరమైన విధానమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన అన్ని రకాల ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. అలాగే, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వివిధ రంగాలలో భారత్–ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై కూడా నేతలిద్దరూ చర్చించారు.

మరోవైపు, ఈ ఫోన్ సంభాషణపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు అవసరమైన దౌత్య ప్రక్రియలు, తదుపరి చర్యలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు పేర్కొంది. రాబోయే అబుదాబీ సమావేశ ఎజెండా కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని జెలెన్స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక వైఖరితోనే ఉందని, రష్యా నుంచి కూడా యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించే విధంగా అలాంటి చొరవే అవసరమని ఆయన పేర్కొన్నారు.

“ఇది యుద్ధాన్ని కొనసాగించాల్సిన సమయం కాదు.. ముగించాల్సిన సమయం అని రష్యా నాయకత్వంతో సహా అందరికీ ప్రధాని మోదీ గతంలో పలుమార్లు స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలో యుద్ధానికి ముగింపు పలికేలా భారత్ తన వంతుగా ఎలాంటి చర్యలు తీసుకోగలదో గుర్తించడం, ఇతర దేశాల నాయకులతో సంప్రదింపులు జరపడం ఎంతో కీలకం“ అని జెలెన్స్కీ వ్యాఖ్యానించారు. నల్ల సముద్రంలో నిలిచిపోయిన ధాన్యపు ఎగుమతులు, ఆహార భద్రత అంశంపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. ఆహార రవాణా కారిడార్ల పునరుద్ధరణలో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో భారత్ చేసే ప్రయత్నాల కోసం తాము ఎదురుచూస్తున్నామని ఉక్రెయిన్ తెలిపింది. సముద్ర మార్గాలను అడ్డుకోవడం వల్ల రష్యా ఆర్థిక వ్యవస్థతో పాటు వివిధ దేశాల్లోని కోట్లాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెలెన్స్కీ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇటీవల అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఈ సంక్షోభ పరిష్కారం కోసం భారత్ నిరంతరం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. పౌర నౌకలు మరియు నావికులపై దాడులు జరగకుండా చూడటం, నల్ల సముద్రం ద్వారా ధాన్యపు ఎగుమతులను పునరుద్ధరించడం, అలాగే ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగకుండా చూడటం అనే మూడు ప్రధాన అంశాలపై భారత్ రష్యా, ఉక్రెయిన్ మరియు యూరప్ దేశాలతో చర్చిస్తోందని తెలిపారు.

ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తే ఎలా ఉంటుందో కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి

పులివెందులలో దశాబ్దాల తర్వాత స్వేచ్ఛా వాయువులు

ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖపట్నంలో 2.47 లక్షలు, విజయవాడలో 1.30 లక్షలు, గుంటూరులో 96 వేలకు పైగా మెజారిటీలతో నగరాలు కూటమిని ఆదరించాయన్నారు. ముఖ్యంగా దశాబ్దాల తర్వాత పులివెందులలో ఓటర్లు ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేశారని, ఫలితంగా 13,875 ఓట్ల భారీ మెజారిటీతో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవితో పాటు 40 వార్డుల్లో 37 వార్డులను కూటమి కైవసం చేసుకుందని తెలిపారు. కడప కార్పొరేషన్‌లో 65,588 ఓట్ల ఆధిక్యంతో పాటు 66 వార్డుల్లో 64 స్థానాల్లో కూటమి అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారన్నారు. కడప జిల్లాలోని మొత్తం 9 పట్టణ స్థానిక సంస్థలనూ ప్రజలు కూటమి చేతిలో పెట్టారని, రౌడీ రాజకీయాలకు ప్రజలు శాశ్వతంగా చరమగీతం పాడారని పేర్కొన్నారు.

2024 కంటే పెరిగిన ప్రజాదరణ

పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కలిపి కూటమి పార్టీలు (టీడీపీ, జనసేన, బీజేపీ) ఏకంగా 58.9 శాతం ఓట్లను సాధించాయని ముఖ్యమంత్రి తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి 55.3 శాతం ఓట్లు రాగా, తాజా ఎన్నికల్లో అది మరో 3.6 శాతం పెరగడం ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన ఆమోద ముద్ర అని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ ఓట్ల శాతం 39.81 నుంచి 33.56 శాతానికి పడిపోయిందని, ఆ పార్టీ 6.25 శాతం ఓట్లను కోల్పోయిందని వివరించారు. కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల శాతంలో ఏకంగా 25.34 శాతం అంతరం ఉందన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో కూటమి 59.9 శాతం ఓట్లతో 94 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేయగా, జెడ్పీటీసీ ఎన్నికల్లో 57.6 శాతం ఓట్లతో 87.5 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు పలికారనడానికి పట్టణాల్లో 65.7 శాతం, పరిషత్ ఎన్నికల్లో 62.83 శాతం పోస్టల్ బ్యాలెట్లు కూటమికే రావడమే నిదర్శనమని చెప్పారు.

పల్లె, పట్టణం... అంతటా క్లీన్‌స్వీప్

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 28 జిల్లాలకు గాను 27 జిల్లాల పరిషత్‌లను కూటమి తన ఖాతాలో వేసుకుందని చంద్రబాబు వెల్లడించారు. 659 జెడ్పీటీసీ స్థానాల్లో 575 స్థానాలను గెలుచుకోగా, అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, మార్కాపురం, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో వైసీపీ ఖాతా కూడా తెరవలేకపోయిందన్నారు. ఎంపీటీసీల్లో మొత్తం 9,818 స్థానాలకు గాను 7,803 స్థానాలను గెలుచుకుని, రాష్ట్రంలో 90 శాతం మండల పరిషత్‌లను దక్కించుకునే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఇక పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం 100 మేయర్, చైర్‌పర్సన్ స్థానాల్లో కూటమి 94 చోట్ల విజయం సాధించింది. ఇందులో 13 మేయర్ పదవుల్లో 12, 87 చైర్‌పర్సన్ పదవుల్లో 82 దక్కాయి. పార్టీల వారీగా చూస్తే టీడీపీకి 70, జనసేనకు 20, బీజేపీకి 4 స్థానాలు లభించాయి. మొత్తం 3,941 వార్డుల్లో కూటమి 3,233 వార్డులను (82 శాతం) కైవసం చేసుకుంది. వైసీపీ కేవలం 4 మున్సిపాలిటీలకు, 558 వార్డులకే పరిమితమైందని, 22 పట్టణాల్లో ఆ పార్టీకి ఒక్క వార్డు కూడా దక్కలేదని వివరించారు.

సామాజిక న్యాయం – సరికొత్త నాయకత్వం

అధికార వికేంద్రీకరణ, సామాజిక న్యాయంలో కూటమి కొత్త ప్రమాణాలు నెలకొల్పిందని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ నుంచి ఎన్నికైన 70 మంది మేయర్లు, చైర్‌పర్సన్లలో 42 మంది (60 శాతం) మహిళలేనని వివరించారు. పది మేయర్ పదవుల్లో విశాఖ, గుంటూరు, కడప, కర్నూలు, ఒంగోలు సహా ఎనిమిది నగరాలకు మహిళలే నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు 62.9 శాతం (44 స్థానాలు) ప్రాతినిధ్యం కల్పించామన్నారు. రాజకీయాల్లోకి యువతను, విద్యావంతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించామని, టీడీపీ మేయర్లు, చైర్‌పర్సన్లలో 78.6 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని సీఎం వెల్లడించారు. మేయర్ల సగటు వయసు 39 ఏళ్లు మాత్రమేనని తెలిపారు. రాజంపేటలో 26 ఏళ్ల డాక్టర్ దొంతం గాయత్రి, మచిలీపట్నంలో 29 ఏళ్ల షేక్ అబ్దుల్ అబీదా, విజయనగరంలో 31 ఏళ్ల అవనాపు భార్గవి, విశాఖలో 32 ఏళ్ల డాక్టర్ ముక్కా శ్రావణి మేయర్లుగా బాధ్యతలు చేపట్టడం యువశక్తికి నిదర్శనమన్నారు. రాజకీయ నేపథ్యం లేని సామాన్యులకు, ఉన్నత విద్యావంతులకు అవకాశం కల్పించడం ద్వారా మరో 30 ఏళ్ల పాటు రాష్ట్రానికి సేవలందించే బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

తెలంగాణ సమగ్ర అభివృద్ధికి

సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతే దిక్సూచి

ఉన్న దార్శనికత, నిబద్ధత, అంకితభావం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు చోదకశక్తిగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతే దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఆయన అన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి తగిన ప్రాధాన్యతనిస్తూ, వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి వంటి చురుకైన, ప్రజాసేవకు అంకితమైన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం తెలంగాణ ప్రజల అదృష్టమని అజారుద్దీన్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రతి నిర్ణయం ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకునే తీసుకుంటారని, అందుకే ప్రజల్లో ఆయనకు అపారమైన ఆదరణ లభిస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఖైరతాబాద్‌లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మంత్రి అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. కేక్ కట్ చేసి, సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది దీపావళి పండుగ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మరింత ప్రత్యేకంగా మారిందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు సామాన్య కుటుంబాల జీవితాల్లో ఆనందం, భద్రత, సౌభాగ్యం నింపేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. పేదలకు ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, భరోసా వంటి పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఆయన అన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు, మహిళలకు చీరలు పంపిణీ

ఈ సందర్భంగా అర్థవంతంగా వేడుకలను నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి సైకిళ్లు, ఇతర బహుమతులు అందజేయడంపై ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను అజారుద్దీన్ ప్రత్యేకంగా అభినందించారు. కేవలం వేడుకలు మాత్రమే కాకుండా, పేద విద్యార్థులకు సహాయం చేయడం, మహిళలను గౌరవించడం నిజమైన సేవ అని ఆయన అన్నారు. అలాగే నియోజకవర్గానికి చెందిన మహిళా పాల్గొనేవారికి చీరలను పంపిణీ చేశారు.

ప్రముఖులు హాజరు

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, వి. హన్మంతరావు, టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్, అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి, క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

సంపాదకీయం

వోట్ జీరో.. ఫండ్స్ హీరో

దేశంలో ఉన్న 2,074 రిజిస్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీల ఆర్థిక లెక్కలపై ఆ రిపోర్ట్. చదివాక ఒకటే ఫీలింగ్ వస్తుంది. ఇది పార్టీల జాబితా కాదు, ఘోస్ట్‌ల జాబితా.రిజిస్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీ అంటే ఎన్నికల సంఘం దగ్గర పేరు నమోదు చేసుకున్న పార్టీ. కానీ రాష్ట్ర పార్టీ హోదా గానీ, జాతీయ పార్టీ హోదా గానీ రాలేదు. ఓట్ల శాతం సరిపోక, సీట్లు రాక, లేదా రిజిస్టర్ అయ్యాక అసలు ఎన్నికల్లోనే దిగక. వీటికి సొంత గుర్తు ఉండదు. ఫ్రీ సింబల్స్ లిస్ట్‌లోంచి ఎంచుకోవాలి. ఉచిత ఓటర్ల జాబితా కాపీలు ఉండవు. దూరదర్శన్‌లో ఫ్రీ టైమ్ ఉండదు. పార్టీ ఆఫీస్‌కి సబ్సిడీ భూమి ఉండదు. ఇన్ని లేకపోయినా ఒక పవర్‌ఫుల్ బెనిఫిట్ మాత్రం ఉంది. ఆదాయపు పన్ను మినహాయింపు. కండిషన్స్ చాలా చిన్నవి. ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ వేయాలి, రూ20,000 దాటిన విరాళాల వివరాలు ఏటా ఎన్నికల సంఘానికి ఇవ్వాలి. అంతే. ఇంకా ట్విస్ట్ ఏంటంటే, రూ20,000 దాటిన విరాళమే రాలేదని చెప్పినా మినహాయింపు పోదు. ఒకసారి రిజిస్టర్ అయ్యావంటే ఆ కవచం నీ దగ్గరే ఉంటుందిభారత ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన తాజా విరాళాల నివేదికల ప్రకారం జాతీయ రాజకీయాల్లో ఆసక్తికరమైన గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. రూ. 20,000 అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్న విరాళాల సేకరణలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వెనుకబడిపోయింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ. 517.39 కోట్ల విరాళాలను పొందిన కాంగ్రెస్ 2025-26 నాటికి ఈ విరాళాల మొత్తం ఏకంగా 75 శాతం పడిపోయి రూ. 130.69 కోట్లకు పరిమితమైంది.దశాబ్ద కాలంలో కాంగ్రెస్ పార్టీ పొందిన విరాళాల్లో ఇది అతి తక్కువ.కాంగ్రెస్‌కు విరాళాలు ఇంత దారుణంగా పడిపోవడానికి ప్రధాన కారణం ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి వచ్చిన నిధులు గణనీయంగా తగ్గడమే. గతంలో ఈ ట్రస్ట్ నుంచి కాంగ్రెస్‌కు రూ. 216.34 కోట్ల వరకు విరాళాలు రాగా, ఈసారి అవి దాదాపు 88 శాతం పడిపోయి కేవలం రూ. 25 కోట్లకు చేరుకున్నాయి. 2025-26 నివేదికలోకాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రధాన విరాళాల్లో స్టార్ సిమెంట్స్ రూ. 5 కోట్లు , సజ్జన్ భజంకా రూ. 4 కోట్లు , ప్రేమ్ కుమార్ భజంకా రూ. 2 కోట్లు ప్రముఖంగా ఉన్నాయి.అంతకు మించిఎవరూ విరాళాలివ్వడం లేదు.అధికార భారతీయ జనతా పార్టీ తో పోలిస్తే కాంగ్రెస్ ఆదాయం చానా దూరంలో ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బీజేపీ ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదిక ప్రకారం.. రూ. 20,000 కంటే ఎక్కువ ఉన్న విరాళాల రూపంలో ఆ పార్టీ ఏకంగా రూ. 6,074.02 కోట్లను రాబట్టింది. ఇది కాంగ్రెస్ పార్టీ సేకరించిన విరాళాల మొత్తానికి దాదాపు 12 రెట్లు . బీజేపికి చెందిన 2025-26 విరాళాల నివేదిక ఇంకా ఇసిఐ వెబ్‌సైట్‌లో విడుదల కావాల్సి ఉంది.అయితే, ఈ రూ. 20 వేల పైబడిన విరాళాల వివరాలు మాత్రమే కాంగ్రెస్ పార్టీ మొత్తం ఆదాయాన్ని ప్రతిబింబించవు. చిన్న మొత్తాల విరాళాలు , సభ్యత్వ రుసుములు, కూపన్ల విక్రయం, బ్యాంక్ డిపాజిట్లపై వచ్చే వడ్డీల ద్వారా కాంగ్రెస్ అదనపు ఆదాయాన్ని పొందుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో కూపన్ నిధుల సేకరణ ద్వారానే కాంగ్రెస్‌కు రూ. 350 కోట్లకు పైగా సమకూరాయి. ఈసిఐ ద్వారా పూర్తి ఆడిట్ ఖాతాల నివేదిక వెలువడిన తర్వాతే రెండు ప్రధాన జాతీయ పార్టీల సమగ్ర ఆర్థిక స్థితిగతులపై పూర్తి స్పష్టత రానుంది. తెలంగాణలో 104 ఉన్నాయి. వాటిలో 78 పార్టీల ఆడిట్ రిపోర్ట్, విరాళాల రిపోర్ట్, రెండూ సీఈవో వెబ్‌సైట్‌లో లేవు. ప్రతి నాలుగు పార్టీల్లో మూడు. ఆంధ్రప్రదేశ్‌లో 65 పార్టీలు ఉంటే 45 పార్టీలకు ఒక్క పేపర్ కూడా లేదు. రెండు రాష్ట్రాలనూ కలిపితే 169 పార్టీల్లో 123 ఘోస్ట్‌లు. అంటే 72.8%. రెండు రిపోర్టులూ పక్కాగా పెట్టిన పార్టీలు తెలంగాణలో 17, ఏపీలో 14. దేశ సగటు 22.2% ఉంటే తెలంగాణ 16.3% దగ్గర ఆగిపోయింది. ఏపీ 21.5%. దేశం మొత్తం చూస్తే 2,074లో 1,330 పార్టీల లెక్కలు పబ్లిక్‌కి కనిపించవు, దాదాపు 64%. యూపీలో 530 పార్టీల్లో 304 పార్టీలది ఇదే కథ. ఉత్తరాఖండ్‌లో 26 పార్టీల్లో ఒక్కదానిది కూడా లేదు, జీరో. పుదుచ్చేరి, సిక్కిం, త్రిపుర, చండీగఢ్ కూడా అంతే.తెలంగాణలో లెక్కలు చెప్పిన 26 పార్టీల మొత్తం ఆదాయం కలిపి రూ18.98 లక్షలు. ఏపీలో 20 పార్టీల ఆదాయం రూ 70.8 లక్షలు. అదే ఏడాది గుజరాత్‌లోని 29 పార్టీలు రూ510 కోట్లు చూపించాయి. రూ1 కోటి దాటి ఆదాయం చూపిన 49 పార్టీల టాప్ లిస్ట్‌లో తెలంగాణ, ఏపీ పార్టీలు ఒక్కటి కూడా లేవు. కాబట్టి మన దగ్గర సమస్య భారీ మొత్తాలు కాదు. లెక్కలే లేకపోవడం. రిపోర్ట్ మన పార్టీలను ఏ తప్పూ చేశాయని అనలేదు, వెరిఫై చేయడానికి సమాచారమే లేదని మాత్రమే చెప్పింది. ఇక్కడ లెక్కలు ఇంకా విచిత్రంగా ఉన్నాయి. ఒక పార్టీ నాకు మొత్తం రూ100 విరాళంగా వచ్చింది అని చెప్పి, అందులో రూ200 పెద్ద విరాళాలు అని చూపిస్తే మ్యాథ్స్ కూడా ఏడుస్తుంది. రిపోర్ట్‌లో ఇలాంటి 14 పార్టీలు ఉన్నాయి. అందులో రెండు తెలంగాణవి.మజ్లిస్ బచావో తహ్రీక్ ఆదాయం 0, మొత్తం విరాళాలు 0. కానీ కాంట్రిబ్యూషన్ రిపోర్ట్‌లో రూ1.29 లక్షల పెద్ద విరాళాలు ఉన్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 7 సీట్లలో పోటీ చేసి 49,423 ఓట్లు తెచ్చుకుంది. విశ్వ భారత్ పార్టీ ఆదాయం రూ900, మొత్తం విరాళాలు రూ200, పెద్ద విరాళాలు రూ 30,000. ఒక సీటులో పోటీ చేస్తే వచ్చిన ఓట్లు 55. యాభై ఐదు. ఇది టైపో కాదు.తెలంగాణ మొత్తం చూసినా అదే సీన్. రూ20,000 పైబడిన విరాళాలు రూ 84.8 లక్షలు, మొత్తం విరాళాలు రూ12.67 లక్షలు. ఏపీలో రూ 1.07 కోట్లు వర్సెస్ రూ 70.1 లక్షలు. పైగా ఖర్చు రూ 78.2 లక్షలు, ఆదాయం రూ70.8 లక్షలే. అంటే ఆడిట్ ఫైల్ ఒక కథ చెప్తోంది, కాంట్రిబ్యూషన్ రిపోర్ట్ మరో కథ చెప్తోంది. ఈ రెండు ఫైళ్లు ఒకదానితో ఒకటి మాట్లాడుకోలేదు.సరే, తెలుగు రాష్ట్రాలు చిన్న లెవల్. అసలు సినిమా గుజరాత్, ఢిల్లీ, రాజస్థాన్‌లో ఉంది..జన్ సురాజ్ పార్టీ ఈజ 2024-25లో రూ101 కోట్ల ఆదాయం చూపింది. ఖర్చు రూ9.2 కోట్లు మాత్రమే. బిహార్ 2025లో 238 సీట్లలో పోటీ చేసి 16,77,583 ఓట్లు తెచ్చుకుంది. కానీ గెలిచిన సీట్లు జీరో. తర్వాత 2026లో బాంకీపూర్ ఉపఎన్నికలో 64,151 ఓట్లతో ఒక సీటు గెలిచింది. ఆ పార్టీ విరాళాల్లో వేదాస్ వెంచర్స్ ఒక్కటే రూ85 కోట్లు 85 లావాదేవీల్లో ఇచ్చింది. ప్రశాంత్ కిషోర్ రూ10 కోట్లు 10 విరాళాల్లో ఇచ్చారని రిపోర్ట్ చెప్పింది. డబ్బు ఉంది, పోటీ ఉంది, ఓట్లు ఉన్నాయి, గ్రౌండ్ ఉంది. అక్కడ లెక్కలు పెట్టారు, ఫైల్ చేశారు, పబ్లిక్‌కి కనిపిస్తున్నాయి.ఇక తమిళగ వెట్రి కళగం సెప్టెంబర్ 2024లో రిజిస్టర్. ఈజ 2024-25లో డిక్లేర్ చేసిన ఆదాయం రూ7.57 లక్షలు. ఆ తర్వాత తమిళనాడు 2026 ఎన్నికల్లో 233 సీట్లలో పోటీ చేసి 1.72 కోట్ల ఓట్లు తెచ్చుకుంది. తమిళనాడులో 108, పుదుచ్చేరిలో 2, మొత్తం 110 సీట్లు. అంటే రూ7.57 లక్షలతో 110 సీట్లు. పక్కన న్యూ ఇండియా యునైటెడ్ పార్టీ రూ291 కోట్లతో 1,426 ఓట్లు. ఇప్పుడు చెప్పు, పొలిటికల్ పవర్ డబ్బుతో వస్తుందా, జనంతో వస్తుందా? పీఎంకే 4 సీట్లు, జన్‌సత్తా దళ్ లోక్‌తాంత్రిక్ 2 సీట్లు, ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీ రామ్) 1 లోక్‌సభ సీటు గెలిచాయి. చిన్న పార్టీలు ఓట్లతో సీట్లుగా మారగలవని ఇవే ప్రూఫ్.ఎన్నికల సంఘం బ్లైండ్ కాదు. 2025 ఆగస్టు 9న 334, సెప్టెంబర్ 18న 474, మొత్తం 808 పార్టీలు ఆరేళ్లు పోటీ చేయలేదని డీలిస్ట్ చేసింది. ఇంకో 359 పార్టీలపై ఆడిట్ ఖాతాలు ఇవ్వలేదని చర్యలు మొదలుపెట్టింది. 2022లో 537 పార్టీలను తొలగించింది. 2026 మార్చిలో రూల్ కూడా మార్చింది.

ఖాకీ వెనుక మనిషిని గుర్తించాలి..
పోలీసులకు మానసిక భరోసా

- పోలీసుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ
- శిక్షణ దశ నుంచే ఒత్తిడిని ఎదుర్కొనే మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యం టీజీపీఏలో మెంటల్ హెల్త్ కాన్‌క్లేవ్





తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడి, మానసిక ఆందోళనలు, వ్యక్తిగత మరియు కుటుంబ సమస్యలను గుర్తించి, వారి మానసిక ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ అకాడమీలో ఈ రోజు మెంటల్ హెల్త్ కాన్‌క్లేవ్ నిర్వహించారు. పోలీసు వ్యవస్థలో మానసిక ఆరోగ్యానికి ఇంతటి ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక కాన్‌క్లేవ్ నిర్వహించడం రాష్ట్రంలోనే ఇది తొలిసారి కావడం విశేషం.

అకాడమీ డైరెక్టర్ మరియు డీజీపీ అభిలాష బిస్త్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ (ట్రైనింగ్) అఖున్ సబర్వాల్, డీఐజీ బెటాలియన్స్ మురళీకృష్ణ, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డి. మురళీధర్, జి. కవిత, కె.ఆర్.కె. ప్రసాద్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. మానసిక ఆరోగ్య నిపుణులుగా ఆశా హాస్పిటల్ సీనియర్ సైకియాట్రిస్ట్ డాక్టర్ చైతన్య దీపక్, హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, ఐఎంహెచ్ సైకియాట్రీ విభాగాధిపతి డాక్టర్ సుధారాణి, హైదరాబాద్ సైకియాట్రిక్ సొసైటీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ దేవిక, క్లినికల్ సైకాలజిస్ట్ బి. అనుప్రియ, అకాడమీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి పాల్గొని తమ నిపుణుల అభిప్రాయాలు, సూచనలు అందించారు.

పోలీసుల ఉద్యోగం అంటేనే 24 గంటల అప్రమత్తత. నేరాలు, ప్రమాదాలు, విధుల ఒత్తిడి, కుటుంబానికి దూరంగా ఉండటం, నిద్రలేమి, ప్రజల నుంచి వచ్చే ఒత్తిడి, ఉన్నతాధికారుల నుంచి వచ్చే పనిభారం, రాజకీయ ఒత్తిళ్లు ఇవన్నీ కలిసి పోలీసుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని కాన్‌క్లేవ్‌లో నిపుణులు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పోలీస్ సిబ్బందిలో ఒత్తిడి కారణంగా జరుగుతున్న ఆత్మహత్యలు, కుటుంబ కలహాలు, విధుల్లో నిర్లక్ష్యం వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఈ నేపథ్యంలోనే మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు శాస్త్రీయమైన కార్యాచరణ అవసరమని అధికారులు భావించారు.

కాన్‌క్లేవ్‌లో ప్రధానంగా తీవ్రమైన మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, నిపుణుల ద్వారా తక్షణ వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్, అవసరమైన చికిత్స అందించే విధానం రూపొందించాలని నిర్ణయించారు. సమస్య ముదిరే వరకు వేచి చూడకుండా, మొదట్లోనే గుర్తించి సహాయం అందించాలని సూచించారు. ప్రతి జిల్లా, ప్రతి బెటాలియన్ స్థాయిలో మానసిక ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించాలని, అనుమానిత కేసులను వెంటనే నిపుణులకు రిఫర్ చేయాలని ప్రతిపాదించారు.

అలాగే స్వల్ప, మధ్యస్థ స్థాయి మానసిక సమస్యలకు క్రమబద్ధమైన కౌన్సెలింగ్, మానసిక సహాయక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి స్థాయి సమస్యకు తగిన విధంగా చికిత్స అందించేలా ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. అవసరమైన చోట 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని, గోప్యతకు భంగం కలగకుండా కౌన్సెలింగ్ సేవలు అందించాలని నిపుణులు సూచించారు.

ముఖ్యంగా కొత్తగా పోలీస్ శాఖలో చేరే సిబ్బందికి ఇండక్షన్ శిక్షణ నుంచే మానసిక దృఢత్వం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణ, కుటుంబ-వృత్తి జీవిత సమతుల్యతపై ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు, ఇన్‌సర్వీస్ శిక్షణలోనూ వీటిని నిరంతర కార్యక్రమాలుగా అమలు చేయాలని నిర్ణయించారు. శిక్షణ దశ నుంచే ఒత్తిడిని ఎదుర్కొనే మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. యోగా, ధ్యానం, శారీరక వ్యాయామం వంటి అంశాలను కూడా శిక్షణలో భాగం చేయాలని సూచించారు.

పైస్థాయి అధికారులు తమ కింద పనిచేసే సిబ్బంది సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని, వారికి అవసరమైన మానసిక మరియు వృత్తిపరమైన సహకారం అందించే వాతావరణాన్ని కల్పించాలని నిపుణులు సూచించారు. అధికారులు సిబ్బందితో స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలు వినాలని, దండనాత్మక ధోరణి కాకుండా సహాయక ధోరణితో వ్యవహరించాలని చెప్పారు. సానుకూల నాయకత్వం ద్వారానే సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని తగిన కౌన్సెలింగ్, సహాయక వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని, కుటుంబ-వృత్తి జీవిత సమతుల్యత సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. భార్యాభర్తల మధ్య విభేదాలు, పిల్లల చదువులు, ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలపై కూడా కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. ఈ చర్చల ఆధారంగా తెలంగాణ పోలీస్ శాఖలో అన్ని స్థాయిల సిబ్బందికి ఉపయోగపడే సమగ్ర మానసిక ఆరోగ్య పాఠ్యప్రణాళిక రూపొందించేందుకు ఆచరణాత్మక సూచనలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ కరికులమ్ ద్వారా పోలీసులు మానసికంగా దృఢంగా ఉండి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ కార్యాచరణను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ తెలిపారు.

దీపావళి వేళ కొడంగల్‌కు వరాల జల్లు..

- ఒకేరోజు చరిత్ర సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డి
- పండుగ రోజు పుట్టినరోజు వేడుకను ప్రజల మధ్యనే జరుపుకున్న సీఎం..



● విద్య, వైద్యం, పోలీస్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సాధికారతలో కొత్త అధ్యాయం

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):

ఆదివారం.. కొడంగల్ నియోజకవర్గం మొత్తం ఒకే పండుగలా మారిపోయింది. ఒకవైపు దీపావళి వెలుగులు, మరోవైపు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు. ఈ రెండు శుభ సందర్భాలను తన సొంత గడ్డపైనే, తన ప్రజల మధ్యనే జరుపుకోవాలని నిర్ణయించుకున్న సీఎం, ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఒక్క నిమిషం కూడా విశ్రాంతి తీసుకోకుండా నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని చుట్టేశారు. ఎక్కడ చూసినా జన సందోహం. ఎక్కడ చూసినా పూల వర్షం, మంగళ హారతులు, జేజేలు. దారి పొడవునా మహిళలు, యువకులు, విద్యార్థులు, రైతులు సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఒకేరోజు అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, కొడంగల్ చరిత్రలో మరువలేని రోజుగా ఈ ఆదివారాన్ని మలిచారు. ఈ పర్యటనలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో పర్యటన ప్రారంభం.. జూనియర్ కళాశాలతో శ్రీకారం

ఆదివారం పర్యటన బొంరాస్‌పేట్ నుంచి మొదలైంది. అక్కడ నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి వెలిగించి కళాశాలను ప్రారంభించిన అనంతరం తరగతి గదులు, సిబ్బంది గదులు, ల్యాబ్‌లు, లైబ్రరీని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి, వారి పేర్లు అడిగి, ఏం చదువుతున్నట్లరో, భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారో ఆప్యాయంగా అడిగారు. “బాగా చదవండి. కొడంగల్ బిడ్డలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి. పేద కుటుంబంలో పుట్టిన నేను సీఎం అయ్యానంటే, దానికి కారణం చదువే“ అని చెప్పడంతో విద్యార్థుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. గ్రామీణ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ప్రతి మండలంలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

అదే గ్రామంలో కొత్త పోలీస్ స్టేషన్.. ప్రజలకు భరోసా

బొంరాస్‌పేట్‌లోనే నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా సీఎం ప్రారంభించారు. స్టేషన్‌లోని సిబ్బంది గదులు, రికార్డు రూం, రిసెప్షన్‌ను పరిశీలించి, పోలీసు సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు సత్వర న్యాయం, భద్రత అందించడంలో పోలీసుల పాత్ర కీలకమని, ఆధునిక భవనాలు, సాంకేతికతతో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ అంటే భయం కాదు, భరోసా కావాలని సూచించారు.

కొడంగల్ పట్టణంలో పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయం.. మొక్క నాటిన సీఎం

అక్కడి నుంచి కొడంగల్ పట్టణానికి చేరుకున్న సీఎం, కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాలను ప్రారంభించారు. భవనం మొత్తం కలియదిరిగి పరిశీలించిన అనంతరం ప్రాంగణంలో మొక్కను నాటారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మొక్క నాటాలని పిలుపునిచ్చారు.

దుద్యాలలో మూడో పోలీస్ స్టేషన్.. ఒకేరోజు మూడు స్టేషన్ల ప్రారంభం చరిత్ర

దుద్యాల మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా సీఎం ప్రారంభించారు. ఒకేరోజు మూడు పోలీస్ స్టేషన్లను ప్రారంభించడం కొడంగల్ చరిత్రలోనే అరుదైన, చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ ఉండాలని సీఎం చెప్పారు.

హకీంపేట్‌లో పాఠశాల, కళాశాల.. చీూజూ ట్రస్టు సహకారానికి ప్రశంసలు

దుద్యాల మండలం హకీంపేట్‌లో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని సీఎం ప్రారంభించారు. చీూజూ ట్రస్టు సీఎస్‌ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. విద్యాభివృద్ధిలో ప్రైవేటు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సీఎం కొనియాడారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడిన సీఎం.. “పిల్లలను బడికి పంపండి, వారిని బాగా చదివించండి. చదువే మన బిడ్డల భవిష్యత్తును మారుస్తుంది. ఆడబిడ్డలను తప్పక చదివించండి“ అని పిలుపునిచ్చారు.

హకీంపేట్‌లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.. గ్రామంలోనే వైద్యం

అదే గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సీఎం ప్రారంభించారు. వార్డులు, పరీక్ష గదులు, మందుల నిల్వ గదిని పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లోనే నాణ్యమైన వైద్యం అందాలి. చిన్న అనారోగ్యానికి కూడా పట్టణాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు.

పర్సాపూర్‌లో “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి“.. అందరినీ కదిలించిన ఘట్టం

ఆదివారం పర్యటనలో అందరినీ కదిలించిన, అత్యంత భావోద్వేగభరిత ఘట్టం కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామంలో జరిగింది. గోరిపల్లి సుమిత్ర, శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని సీఎం ప్రారంభించారు. దీపావళి పండుగను ఆ ఇంట్లోనే, ఆ కుటుంబంతో కలిసి జరుపుకున్నారు. దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించిన సీఎం, వారింట్లోనే సన్నబియ్యంతో వండిన భోజనాన్ని స్వీకరించారు. సీఎంతో పాటు స్పీకర్, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా సన్నబియ్యం భోజనం చేశారు. ఒక ముఖ్యమంత్రి పేద కుటుంబం ఇంట్లో కూర్చుని భోజనం చేయడం చూసి గ్రామస్తుల కళ్లు చెమర్చాయి. ఆ తర్వాత పిల్లలు టపాసులు కాల్చగా, సీఎం వారితో కలిసి “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి“ వేడుకలో పాల్గొన్నారు. పిల్లలందరికీ పెన్నులను బహూకరించి, “బాగా చదవండి, పెద్దవాళ్లు కావాలి“ అని ఆశీర్వదించారు. ఇది కేవలం వేడుక కాదు, పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు నిదర్శనమని ప్రజలు అభిప్రాయపడ్డారు.

హకీంపేట్ ఇండస్ట్రియల్ హబ్‌లో మహిళా శక్తితో ముఖాముఖి.. 4.5 లక్షల కొత్త పింఛన్లు

ఆదివారం సాయంత్రం హకీంపేట్ ఇండస్ట్రియల్ హబ్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేలాది మంది మహిళలు తరలివచ్చారు. మహిళల హర్షధ్వానాల మధ్య సీఎం వేదికపైకి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, నేత, గీత కార్మికులకు కొత్తగా 4.5 లక్షల పింఛన్ల పంపిణీని సీఎం లాంఛనంగా ప్రారంభించారు. పలువురు మహిళలకు స్వయంగా పింఛన్లను అందజేశారు.

సీఎం ప్రసంగం.. మహిళల హృదయాలను తాకిన మాటలు

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. “ఆడబిడ్డల ఆనందంలో తోడుగా ఉండాలని, ఒక సోదరుడిగా మీకు సేవ చేసే అవకాశం భగవంతుడు నాకు కల్పించాడు. ఈరోజు నా పుట్టినరోజును మహిళా శక్తికి అంకితం చేస్తున్నా. 2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే నా జీవిత లక్ష్యం. మీరే నా కుటుంబం. మీరే నా ఆత్మబంధువులు.“ “మహిళలు ఉక్కు సంకల్పంతో ఆశీర్వదించారు కాబట్టే నాకు తెలంగాణ ముఖ్యమంత్రి హోదా, గౌరవం దక్కింది. నా సర్వశక్తులు ధారపోసి ప్రతి నిమిషం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ముందుకు నడుస్తానని మాట ఇస్తున్నా.“ “ఆడబిడ్డ నిలబడితే కుటుంబం నిలబడుతుంది. అందుకే ప్రతి పథకం మహిళల పేరుతోనే అందజేస్తున్నాం. ప్రస్తుతం 70 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారు. వారిని కోటికి పెంచి, కోటీశ్వరులను చేస్తాం“ అని ప్రకటించారు.


మహిళల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి.. సంఖ్యలతో సహా సీఎం వివరణ

- గడిచిన 34 నెలల్లో మహిళా సంఘాలకు రూ. 79 వేల కోట్ల రుణాలపై బ్యాంకు లింకేజీ, ఆ రుణాలపై రూ. 1,900 కోట్ల వడ్డీని ప్రభుత్వమే చెల్లించింది.
- రాష్ట్రంలో మంజూరు చేసిన 8.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను ఆడబిడ్డల పేరుతోనే అందజేశారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 25.5 లక్షల మంది పిల్లలకు రెండు జతల చొప్పున స్కూల్ డ్రెస్సుల కుట్టు పనులను మహిళలకు శిక్షణ ఇచ్చి అప్పగించారు.
- మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం, సచివాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలు.
- మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. ఇప్పటివరకు మహిళలు 37 లక్షల ప్రయాణాలు ఉచితంగా చేయగా, అందుకు ప్రభుత్వం ఆర్టీసీకి రూ. 13 వేల కోట్లు చెల్లించింది.
- రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.. ఏ పథకమైనా ఆడబిడ్డల పేరిటే.
- నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి రోజున కోటి మంది ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీరల పంపిణీ.

2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం బలోపేతం కావాలంటే మహిళలు వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం పిలుపునిచ్చారు. ఆడపిల్లలు ఉన్నత స్థానంలో నిలదొక్కుకోవాలంటే తప్పనిసరిగా చదువుకోవాలని, తమ పిల్లలను చదివిస్తామని మహిళలంతా మాట ఇవ్వాలని కోరారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా మహిళల కోసం ఇన్ని పథకాలు అమలు చేయలేదని, ఈ ప్రభుత్వం మహిళలదే, మహిళల కోసమే ఆలోచన చేస్తుందని సీఎం అన్నారు. ఆదివారం నాటి ఈ పర్యటన కొడంగల్ నియోజకవర్గ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, దీపావళి పండుగ రోజున కొడంగల్ ప్రజలకు ఇంతకంటే మంచి కానుక మరొకటి ఉండదని ప్రజలు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.



సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విజన్ ఆంధ్ర తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ కార్యాంగ ఆనంద్ గౌడ్



శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ, పుట్టినరోజు ఒకేరోజు రావడంతో కొడంగల్ మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఆదివారం కొడంగల్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా సీఎంను కలిసిన ఆనంద్ గౌడ్, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, విద్య, వైద్యం, మహిళా సాధికారత, గృహ నిర్మాణం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. సీఎం మరిన్ని సంవత్సరాలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ రోజున కొడంగల్‌కు అభివృద్ధి కానుకలను అందించడం ఎంతో సంతోషకరమని, ఇది కొడంగల్ ప్రజలకు మంచి దీపావళి కానుకగా నిలుస్తుందని ఆనంద్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆనంద్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపి, విజన్ ఆంధ్ర పత్రికకు, ఆయన కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు పత్రిక సోదరులు చారీ,మొయిన్ ఖాన్, శివ, లక్ష్మి కాంత్ తదితరులు ఉన్నారు...

డబ్బు కోసం దారుణ హత్య

- ఆన్‌లైన్‌లో అమ్మేందుకు బాలుడి అవయవాలు సేకరణ
- సోషల్ మీడియా వీడియోలు చూసి నేరానికి పాల్పడిన నిందితుడు
- మద్యం తాగించి, గొంతు కోసి చిన్నారిని చంపిన కిరాతకుడు
- నిందితుడిని అరెస్ట్ చేసి, అవయవాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



జష్‌పూర్ : త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఓ యువకుడు దారుణానికి ఒడిగట్టాడు. నాలుగేళ్ల బాలుడిని అత్యంత కిరాతకంగా హత్య చేసి, అతడి శరీరంలోని అవయవాలను ఆన్‌లైన్‌లో విక్రయించేందుకు ప్రయత్నించాడు. సోషల్ మీడియాలో చూసిన వీడియోల ప్రభావంతో ఈ ఘోరానికి పాల్పడినట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ అమానవీయ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని జష్‌పూర్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సన్నా పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్నీ గొర్రాపథ్ గ్రామానికి చెందిన బసుదేవ్ (27) కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. తన సంపాదనతో అసంతృప్తిగా ఉన్న అతడు, సులభంగా డబ్బు సంపాదించే మార్గాల కోసం తరచూ సోషల్ మీడియాలో వెతికేవాడు. ఈ క్రమంలోనే పిల్లల అవయవాలను అమ్మి డబ్బు సంపాదించవచ్చనే ఆలోచనకు వచ్చాడు. నవంబర్ 5వ తేదీన, తన బంధువు కుమారుడైన నాలుగేళ్ల జితేంద్ర రామ్‌ను మాయమాటలతో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ బాలుడికి మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం బాలుడి శరీరాన్ని కోసి కిడ్నీలు, ఊపిరితిత్తులు, కళ్లను వేరు చేసి ఒక ప్లాస్టిక్ బకెట్‌లో ఉంచాడు. మృతదేహాన్ని దుప్పటిలో చుట్టి, గోనె సంచిలో కుక్కి సమీపంలోని మొక్కజొన్న తోటలో నీటి గుంతలో పూడ్చిపెట్టాడు. నవంబర్ 5 నుంచి కుమారుడు కనిపించకపోవడంతో, అతడి తండ్రి రామ్‌జీత్ రామ్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గాలింపు చర్యలు చేపట్టగా, ఆదివారం గుంతలో పాక్షికంగా పూడ్చిపెట్టిన మృతదేహాన్ని గుర్తించారు. అనుమానంతో బసుదేవ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, అవయవాలు ఉన్న బకెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జష్‌పూర్ ఎస్‌ఎస్పీ లాల్ ఉమేద్ సింగ్ తెలిపారు.

2027 సంక్రాంతి బరిలో హీరోయిన్ల హవా!

హైదరాబాద్, నవంబర్ 9, : 2027 సంక్రాంతి సినిమాలు పలువురు హీరోయిన్లకు కీలకంగా మారాయి. కీర్తి సురేష్, కృతి శెట్టి, అనస్వర రాజన్, కాజల్ అగర్వాల్, ఐశ్వర్య లక్ష్మి, మానస వారణాసి భారీ విజయాల కోసం ఎదురుచూస్తున్నారు. వెంకటేష్-కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్‌లో కీర్తి, కృతి నటిస్తుండగా, చిరంజీవి 'కాకా'లో అనస్వర, బాలకృష్ణ 'దాదా'లో కాజల్ కనిపించనున్నారు. 'సంబరాల ఏటిగట్టు', 'జార్జ్ క్రిష్' సినిమాలతో ఐశ్వర్య లక్ష్మి, మానస కూడా హిట్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఫెయిలైన హీరోలు సైతం కంబ్యాక్ కోసం ఎదురు చూస్తుంటారు. అయితే వచ్చే సంక్రాంతి అలాంటి వాళ్లకే పరిమితం కాలేదు. భారీ విజయాల కోసం ఎదురు చూస్తోన్న భామలు కొంత మంది ఉన్నారు. కీర్తి సురేష్, కృతి శెట్టి, అనస్వర, కాజల్ అగర్వాల్, ఐశ్వర్య లక్ష్మి మానసా వారణాసి లాంటి యువ భామలు హిట్ రేసుతో గెలుపు జెండా ఎగరేయాలని ఎదురు చూస్తున్నారు. విక్టరీ వెంకటేష్-కళ్యాణ్ రామ్ కథానాయకులుగా హిట్ మెషిన్ అనీల్ రావిపూడి ఓ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కీర్తి సురేష్, కృతిశెట్టి హీరోయిన్లగా నటిస్తున్నారు. ఇద్దరు భామలు కొంత కాలంగా ఫామ్ లో లేని వాళ్లే. విజయం కోసం ఎదురు చూస్తు న్నారు. ఈ క్రమంలో తలుపు తట్టిన అవకాశం ఇది. దీంతో ఈ సినిమాతో హిట్ అందుకుని హీరోయిన్ల రేసులో ఉండాలని ఉవ్విళ్లూరుతున్నారు. పరిశ్రమ కుర్రలు.. అన్నిటినీ ఎదురొడ్డి నిలిచిన హీరో! అలాగే మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా బాబి దర్శకత్వంలో 'కాకా' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో అనసర్వ కీలక పాత్ర పోషిస్తున్నారు. నటించింది కొన్ని సినిమాలే అయినా? అమ్మడికి టాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కింది. 'కాకా' విజయం సాధిస్తే ఆ గుర్తింపు రెట్టింపు అవుతుంది. ఇక చందమామ కాజల్ అగర్వాల్ మామ్ అయినా? తగ్గేదేలే అంటూ ఛాన్సులందుకుంటుంది. రిటైర్మెంట్ తీసుకుంటుంది అనుకున్న కాజల్ ఒక్కసారిగా 'దాదా' సినిమాలో హీరోయిన్ గా ఎంపికై షాక్ ఇచ్చింది. ఈ సినిమా గనుక హిట్ అయితే? కాజల్ బౌన్స్ బ్యాక్ అవ్వడం ఖాయం. అదే జరిగితే అమ్మడు టాలీవుడ్ లో వరుసగా కొత్త అవకాశాలతో మళ్లీ బిజీ అవుతుంది. వయసు...మామ్ అవ్వడం అన్నది చెప్పుకోవడానికే తప్ప అవకాశాలకు ఆ రెండు అడ్డంకి కాదని నిరూపించే నాయికల్లో తొలి స్థానం కాజల్ దే అవుతుంది. అలాగే మెగా మేనల్లుడు సాయితేజ్ హీరోగా రోహిత్ కేపీ దర్శకత్వంలో 'సంబరాల ఏటిగట్టు' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా ఐశ్వర్య లక్ష్మి నటిస్తున్నారు. ఇంకా శర్వానంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో జార్జ్ క్రిష్ తెరకెక్కుతోంది. ఇందులో శర్వా సరసన మానాసా వారణాసి నటిస్తోంది. ఈ రెండు సినిమాల విజయం టీమ్ అందరికీ అత్యంత కీలకం. ప్రత్యేకించి హీరోయిన్లు ఈ రెండు సినిమాలో టాలీవుడ్ లో బిజీ భామలగా మారలని ప్రయత్నిస్తున్నారు. మరి 2027 సంక్రాంతి రిలీజ్ లతో నయా భామలు ఎలాంటి విక్టరీలు అందుకుంటారు? అన్నది చూడాలి.


జగన్, కేటీఆర్, విజయ్... ఆదానీ రాయబారమా...బేరమా...



చెన్నై, నవంబర్ 9, : సౌత్ రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారిన కీలక అంశం వైసిపి అధినేత జగన్ అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త కేంద్ర ప్రభుత్వంతో అత్యంత దగ్గర సంబంధాలు నడుపుతున్న గౌతం అదాని.. వీరిద్దరూ చెన్నైలో భేటీ కావడం. సుమారు గంటన్నర పాటు పరస్పరం ఒక హోటల్లో ఏకాంతంగా కలుసుకుని చర్చించారు అన్నది ఇప్పుడు రాజకీయంగా కీలక అంశంగా మారింది. వచ్చే ఎన్నికల నాటికి అధికారంలోకి వస్తామని, రావాలని భావిస్తున్న వైసిపి ప్రస్తుతం రాష్ట్రంలో ఒంటరి ప్రయాణం సాగిస్తోంది. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్ర పార్టీలతో పొత్తు పెట్టుకుని వడి వడిగా ముందుకు సాగుతోంది. ఇటువంటి సమయంలో బిజెపికి అత్యంత సన్నిహితుడిగా ముఖ్యంగా బీజేపీ అగ్ర నేతలకు అత్యంత మిత్రుడుగా ఉన్న ఆదానితో జగన్ రెడ్డి భేటీ కావడం అనేది సహజంగానే రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. అయితే, నిజంగానే వీరు మధ్య రాజకీయంగా చర్చ నడిచిందా లేదా అనేది ప్రస్తుతం ఇది ఊహలకి మాత్రమే పరిమితమైంది. దీనిపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అయితే ఒకటి మాత్రం వాస్తవం జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆదాని పోర్టులు కావచ్చు, ఇతర రూపాల్లో కావచ్చు విద్యుత్తు ఒప్పందాల్లో కావచ్చు ఆయనకు జగన్ సహకరించారు అన్నది వాస్తవం. అలాగే అదానికి ..ముకేశ్ అంబానీ కి మిత్రుడైన పరిమళనత్వానికి రాజ్యసభ సీటు కూడా ఇచ్చారు. సో ఇవన్నీ జాతీయ స్థాయిలో వ్యాపార వర్గాలకు జగన్‌కు మధ్య బంధాన్ని బలోపేతం అయితే చేసింది. అలాగే విశాఖపట్నంలో డేటా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కూడా ఆదానికి అప్పట్లోనే.. జగన్ పచ్చ జెండా ఊపడం ఇటీవల వార్తల్లోనూ కనిపించింది. ఇక సోలార్ విద్యుత్ ఒప్పందాలు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలు వంటివి కూడా జగన్ హయాంలోనే జరిగాయి. అంటే ఒక రకంగా ఆదానికి జగన్కు మధ్య వ్యాపార పరమైన సంబంధాలు బాగానే ఉన్నాయి. ఇప్పుడు అవి పొలిటికల్ గా మారుతున్నాయా నిజంగానే పొలిటికల్గా అలానే జగన్‌కు ఏమన్నా హెల్ప్ చేయాలని భావిస్తున్నారా అంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాకపోవచ్చు అనేది విశ్వేషకుల అంచనా. ఎందుకంటే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంతో కూడా ఆదాని రాజకీయంగా కంటే వ్యాపార పరంగానే ఒప్పందాలు చేసుకున్నారు.. అలాగే సౌర విద్యుత్ ఒప్పందాలు కొనసాగుతున్నా యి. స్మార్ట్ మీటర్ల మార్పిడి జరుగుతుంది. సో ఇవన్నీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆయనకు అనుకూలంగా ఉండబట్టే జరుగుతున్నాయి అన్నది వాస్తవం. కాబట్టి ఈ సమయంలో జగన్‌తో ఏకపక్షంగా రాజకీయాలపై చర్చిస్తారని, రాజకీయంగా ఆయనకు దోహదపడతారని అనడంలో ఎలాంటి నమ్మదగిన సమాచారం లేదనే చెప్పాలి. వ్యాపారవేత్తగా ఆదానీ బలమైన రోల్ పోషిస్తున్నారు. అందులో సందేహం లేదు. ఇదే సమయంలో జగన్ ఆయనకు సహకరించారు దానికీ సందేహం లేదు. ఈ అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని భవిష్యత్తులో జగన్‌కు ఆదాని దోహద పడతారు లేదా బీజేపీతో రాయబారం చేస్తారు అనడంలో మాత్రం అనే అనుమానాలు ఉన్నాయి. ఖచ్చితంగా ఇవి జరిగే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు గట్టిగా చెబుతున్నారు. ఒక వ్యాపారవేత్త రాజకీయంగా ఏదైనా డబ్బులు సంకూర్చవచ్చే తప్ప మధ్యవర్తిగా పనిచేసే అవకాశాలు తక్కువని పైగా కూటమి బలంగా ఉన్న ఈ నేపథ్యంలో జగన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తే ఆయన వ్యాపారాలకు దెబ్బ పడే అవకాశం ఉంటుందని కూడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

పేదల భూమి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

- ఎమ్మెల్యే హరీష్ బాబు,
- ఎమ్మెల్సీ దండె విఠల్ రాజీనామా చేయాలి
- సర్ సిల్క్ భూ బాధితులకు న్యాయం చేయాలి
- కంపెనీ కార్మికులకు కోటి రూపాయల గ్రాట్యుటీ చెల్లించాలి
- డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



కాగజ్‌నగర్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): సర్ సిల్క్ కంపెనీ భూముల విషయంలో పేదల ఇళ్లను తొలగించేందుకు నోటీసులు జారీ చేయడం వెనుక భూ కబ్జా కుట్ర దాగి ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పేదల ఇళ్లను కాపాడాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్‌పై ఉందని, బాధితులకు న్యాయం చేయలేని వారు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే పేదల భూముల పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమని, ఎట్టి పరిస్థితుల్లోనూ పేదల ఇళ్లను కూల్చనివ్వబోమని హెచ్చరించారు.

కాగజ్‌నగర్‌లోని ప్రాణహిత నిలయం వద్ద సర్ సిల్క్ భూ బాధితులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్ సిల్క్ కంపెనీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతోనే బీజేపీ ఎమ్మెల్యే హరీష్ బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండె విఠల్ కలిసి పేదల ఇళ్లను తొలగించేందుకు నోటీసులు ఇప్పించారని ఆరోపించారు. హైకోర్టు నుంచి తాజాగా ఎలాంటి ఆదేశాలు లేకపోయినా ఉద్దేశపూర్వకంగా నోటీసులు జారీ చేశారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి తెలియకుండా తహసీల్దార్ నోటీసులు ఎలా జారీ చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

గత 50 ఏళ్లుగా సర్ సిల్క్ కంపెనీ భూముల్లో పేద కుటుంబాలు నివసిస్తున్నాయని, వారందరికీ తెల్ల రేషన్ కార్డులు, ఇంటి నంబర్లు, విద్యుత్ బిల్లులు, ఆధార్ కార్డులు, ఓటు హక్కు ఉన్నాయని తెలిపారు. సుమారు 4,800 పేద కుటుంబాలు నివసిస్తుండగా, ఇప్పటికే 3 వేల మందికి నోటీసులు అందాయని పేర్కొన్నారు. ఈ నోటీసులు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆదేశాల మేరకే జారీ అయ్యాయని ఆరోపించారు. పేదల ఇళ్లను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు బాధితుల పక్షాన నిలబడకుండా మౌనంగా ఉండటం దారుణమన్నారు.

సర్ సిల్క్ కంపెనీలో పనిచేసిన కార్మికులకు రావాల్సిన గ్రాట్యుటీ విషయంలోనూ అన్యాయం జరిగిందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కంపెనీ మూసివేత సమయంలో ఒక్కో కార్మికుడికి రావాల్సిన రూ.5 లక్షల గ్రాట్యుటీకి బదులుగా కేవలం రూ.40 వేలు మాత్రమే చెల్లించారని, మిగిలిన రూ.4 లక్షలు చెల్లించకుండా ఎగ్గొట్టారని మండిపడ్డారు. ఆనాడు రావాల్సిన రూ.4 లక్షల విలువ ప్రస్తుతం కోటి రూపాయలకు సమానమని పేర్కొంటూ, కార్మికులకు న్యాయం జరిగేలా కోటి రూపాయల గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు బాధితులను వెంటబెట్టుకుని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రిని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సి ఉండగా, అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తన ఇంటినే కాపాడుకోలేని ఎమ్మెల్యే పేదల ఇళ్లను ఎలా కాపాడగలరని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల భూములపై కన్నేసిందని, లగచర్లలో గిరిజనుల భూములు, వెలుగుమట్లలో పేదల భూముల విషయంలోనూ వివాదాలు సృష్టించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల భూములు, ఇళ్లపై చర్యలు తీసుకున్నారని విమర్శించారు. ఈ వ్యవహారాల వెనుక రాజకీయ నాయకుల ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపిస్తూ, రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.50 వేల కోట్లు సంపాదించారని విమర్శించారు.

రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీ మద్దతుగా ఉన్నట్లే, దండె విఠల్‌కు బీజేపీ ఎమ్మెల్యే హరీష్ బాబు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. పేదల ఇళ్లను తొలగించి భూములను కబ్జా చేసేందుకు ఇద్దరూ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అవసరమైతే రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కబ్జా చేసి సంపాదించిన భూములను సర్ సిల్క్ కంపెనీ లిక్విడేటర్‌కు ఇచ్చి, పేదల నివాస భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.

గతంలో సిర్పూర్ పేపర్ మిల్ కంపెనీ విషయంలో హైదరాబాద్‌లో భూమి కేటాయించి నౌగం బస్తీ వాసులను కాపాడిన విధంగానే సర్ సిల్క్ భూ బాధితులకు కూడా న్యాయం చేయాలని కోరారు. సర్ సిల్క్ భూములకు సంబంధించి హైకోర్టు 2001లో ఆదేశాలు ఇచ్చిందని, 2006లో మరో తీర్పు వెలువరించిందని, ఆ తర్వాత ఇప్పటివరకు పేదల ఇళ్లను వారంలోగా కూల్చాలని లేదా నోటీసులు ఇవ్వాలని కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు జారీ చేసిన నోటీసుల్లో కూడా కోర్టు ఆదేశాల ప్రస్తావన లేదన్నారు. అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఈ వ్యవహారాన్ని ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.

పోలీసుల సహాయంతో బుల్డోజర్లు తీసుకొచ్చి అర్ధరాత్రి వేళ పేదల ఇళ్లను కూల్చేందుకు ప్రయత్నిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని, ప్రాణత్యాగానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ ఎవరొచ్చినా పూర్తి ఆధారాలతో సమాధానం చెబుతానని సవాల్ విసిరారు.

ఈ సందర్భంగా పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పలు అంశాలను ప్రభుత్వం ముందుంచారు. పేదలకు జారీ చేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వమే లిక్విడేటర్‌కు డబ్బులు చెల్లించి భూమిని పేదలకు పంచాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఉచితంగా నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్ సిల్క్ కంపెనీలో పనిచేసిన కార్మికులకు కోటి రూపాయల గ్రాట్యుటీ చెల్లించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి, ఐటీ మంత్రి వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సిర్పూర్ పేపర్ మిల్ తరహాలో మరో పరిశ్రమను స్థాపించి సిర్పూర్ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని సూచించారు.

అధికారులు నిజంగా చర్యలు తీసుకోవాలనుకుంటే కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయాలని, పేదల ఇళ్లపై కాదని అన్నారు. ఆసిఫాబాద్ ప్రాంతంలో ఆక్రమణకు గురైన భూములను ముందుగా కాపాడాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే సిర్పూర్ నియోజకవర్గం మొత్తం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు.

అనంతరం ప్రాణహిత నిలయం వద్ద జరిగిన సమావేశానికి హాజరైన వందలాది మంది భూ బాధితులతో కలిసి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాలినడకన ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇలాంటి నోటీసులు ఎప్పుడూ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పేదలపై ఇలాంటి చర్యలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.


కోసిని, మిత్ర కాలనీ, దాదా నగర్, చింతగూడ, కోయవాగు, సర్ సిల్క్ కాలనీలకు చెందిన బాధితులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ కౌన్సిలర్ మిన్హాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, గోలెం వెంకటేష్, కౌన్సిలర్ పోచయ్య, మండల అధ్యక్షుడు అంజన్న, నక్క మనోహర్, సలీం, షాకీర్, సారయ్య, లహెంచు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో వరుస ఎన్నికలు...



విజయవాడ, నవంబర్ 9, : ఏపీలో వరసగా ఎన్నికలు జరుగుతున్నాయి. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పటికే ముగిశాయి. దీంతో ప్రభుత్వం మిగతా పంచాయతీ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కసరత్తు ప్రారంభమైంది. ఈ మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికలు ఒకే విడతలో జరగనున్నాయి. ఈ ఎన్నికలపై రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ అధికారులు స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను కూడా ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందడి నెలకొంది. ముందు మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా.. తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. వీటికి సంబంధించిన ఫలితాలు కూడా వచ్చేశాయ్. దీంతో మిగిలిన ఎన్నికలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ని ఖరారు అయింది. ఇక ప్రాథమి వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఈ ఎలక్షన్‌ని ఒకే విడతలో నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఎ.బాబు శనివారం జిల్లా సహకార అధికారులకు స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను జారీ చేశారు.అలాగే ఈ ఎలక్షన్ పనుల్లో ఎలాంటి ఆలస్యం, నిర్లక్ష్యం సహించేది లేదని కమిషనర్ తెలిపారు. కిందిస్థాయి అధికారులకు, ఎంప్లాయీస్‌కి ఎన్నికల నిర్వహణతో పాటు చట్టపరంగా ఉన్న నిబంధనలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాదు ఆదేశాలు అందిన పది రోజుల్లోగా వెంటనే సంబంధిత కార్యాచరణపై రిపోర్ట్ అందించాలని తెలియజేశారు. దీంతోపాటు రైతు సేవా కేంద్రాల వారీగా ప్రాథమిక ఓటర్ల లిస్ట్‌లను రెడీ చేసి, 'ఈ-పీఏసీఎస్ ఈఆర్‌పీ' పోర్టల్లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఓటర్లకు అనుకూలంగా ఉండే పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ముందుగానే అంచనాకు రావాలని సూచించడం జరిగింది. ఈ కోపరేటివ్ సోసైటీ ఎన్నికలు ఒకే విడతలో జరగనున్నాయి. కాబట్టి దీనికి తగ్గట్టుగా బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి, ప్రింటింగ్ ప్రెస్‌ల లభ్యతపై ముందస్తు ప్లాన్ చేసుకోవాలని కమిషన్ సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించి, చట్టపరమైన విషయాలపై పట్టున్న అధికారులను నియమించాలని చెప్పారు. దీంతోపాటు పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలని, ఇతర శాఖల ఉద్యోగుల వివరాలను సేకరించాలని కూడా సూచించారు. ఎన్నికల నిర్వహణకయ్యే ఖర్చులను అంచనా వేయాలని అలాగే శాంతిభద్రతల ఏర్పాట్లను పర్యవేక్షించాలని సంబంధిత మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కాగా ఇప్పటికే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. ఆ ఎన్నికలు వచ్చే నెల మొదటి వారంలోనే పూర్తి కానున్నాయి.

పరిషత్ ఎన్నికల్లో అంచనాలు తారుమారు...



నెల్లూరు, నవంబర్ 9, : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి పార్టీలకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి. మున్సిపల్ ఎన్నికల్లో కనిపించిన ఆధిపత్యం పరిషత్ ఎన్నికల్లోనూ కొనసాగడంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఉత్తరాంధ్ర నుంచి కోస్తాంధ్ర వరకు, గోదావరి జిల్లాల నుంచి రాయలసీమ వరకు కూటమి అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించారు. అధికారికంగా పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటు టికెట్లు దక్కక స్వతంత్రులుగా పోటీ చేసిన కూటమి నాయకులు కూడా గెలవడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకంగా కనిపించింది.సాధారణంగా ఒకే పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉంటే ఓట్లు చీలిపోయి ప్రత్యర్థి పార్టీకి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ వర్గాలు భావిస్తుంటాయి. ఈ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి తమకు అనుకూలిస్తుందని వైసీపీ నాయకత్వం ఆశించి ఉండవచ్చు. అయితే ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా వచ్చాయి. అధికారిక అభ్యర్థితో పాటు రెబల్‌గా పోటీ చేసిన నాయకుల్లో ఒకరిని ఓటర్లు ఆదరించారు. కొన్ని ప్రాంతాల్లో ఇద్దరు కూటమి అభ్యర్థుల మధ్య పోటీ ఉన్నప్పటికీ వైసీపీకి ఆశించిన స్థాయిలో ప్రయోజనం దక్కలేదు.నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట, జలదంకి, ఆత్మకూరు, వెంకటాచలం మండలాల్లో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. వీరంతా తెలుగుదేశం పార్టీనుంచి టికెట్ ఆశించి, అవకాశం దక్కకపోవడంతో స్వతంత్రులుగా బరిలోకి దిగినవారే కావడం గమనార్హం. శ్రీకాకుళం జిల్లాలోనూ రెబల్ అభ్యర్థుల ప్రభావం స్పష్టంగా కనిపించింది. అక్కడ ఏకంగా 16 మంది స్వతంత్రులు గెలుపొందగా, వారిలో అత్యధికులు టీడీపీకి చెందినవారే కావడం పార్టీ స్థానిక బలాన్ని సూచిస్తోంది.తిరుపతి జిల్లాలో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. వీరిలో ఐదుగురు టీడీపీకి, మరొకరు జనసేన పార్టీకి చెందిన రెబల్ అభ్యర్థిగా ఉన్నారు. కాకినాడలో ఐదుగురు, పిఠాపురంలో ఒకరు, తూర్పుగోదావరి జిల్లాలో నలుగురు టీడీపీ, జనసేన తిరుగుబాటు అభ్యర్థులు గెలిచారు. విజయనగరం జిల్లాలో పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. అక్కడ ఏకంగా 28 మంది స్వతంత్ర అభ్యర్థులు విజయాన్ని అందుకున్నారు. కృష్ణా జిల్లాలో కూడా ఎనిమిది మంది స్వతంత్రులు తమ సత్తా చాటారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు అందిన ఫలితాల ప్రకారం 66 స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. తుది లెక్కల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. వీరిలో అధిక శాతం మంది కూటమి పార్టీలకు చెందిన అసంతృప్త నాయకులు కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులకు మాత్రమే కాకుండా, స్వతంత్రులుగా బరిలోకి దిగిన నాయకులకు కూడా ప్రజల మద్దతు లభించడం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.ఈ ఫలితాలు వైసీపీకి మాత్రం ఆశించిన ఊరటనివ్వలేకపోయాయి. కూటమి అభ్యర్థుల మధ్య పోటీ కారణంగా ఓట్లు చీలి తమకు అవకాశాలు వస్తాయని భావించిన నాయకులకు ఫలితాలు నిరాశ కలిగించాయి. స్థానిక స్థాయిలో అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం, ప్రజలతో ఉన్న సంబంధాలు కూడా విజయాల్లో కీలక పాత్ర పోషించాయి. మొత్తంగా పరిషత్ ఎన్నికలు కూటమి పార్టీలకు బలమైన రాజకీయ సంకేతాన్ని ఇచ్చాయి. అధికారిక అభ్యర్థులైనా, రెబల్స్ అయినా కూటమి శిబిరం నుంచే ఎక్కువ విజయాలు రావడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



ధరల మంటలో
చిద్రమవుతున్న పేదోడి బతుకులు..!

కాప్రా / నవంబర్ -09(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

1. పెరుగుతువున్నెు పెరుగుతువున్నెు
2. అన్ని రకాల వస్తు ధరలు పెరిగి ఆకాశాన్నీ మినంటినాయో
3. నిత్యవసర వస్తు ధరలు నిలువున పెంచేసినారో
4. పెరుగుతున్న ధరల మాసి బెంబేలెత్తిపోతున్నరో
5. చమురు కంపెనీల యజమానులు నష్టాల సాకుచూపి
6. పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు అమాంతం పెంచినారు
7. గ్యాస్ కొందామంటే - గుదిబండ ఐనదో
8. ధరల మంటలో పేదోడి కష్టాలు, కన్నీళ్ళు
9. కూరగాయల ధరలకు కొమ్ములొచ్చినాయి
10. అల్లామెల్లి గడ్డా - వొల్లంతా మంటను పుట్టించే
11. ఉల్లి గడ్డ ధర చూస్తే- ఉడికిపోతున్నది
12. తిన్నా కొన్నా - ఎక్కడ కొందామన్నా కొరివి ఐనదో
13. ఎల్సీనో పేరుజెప్పి - కృత్రిమ కొరతను తెచ్చినారోగాళ్ళ
14. మధ్యతరగతి పేద ప్రజల రక్తం తాగుతున్న మాఫియా
15. చాలి చాలని వేతనాలు సతమతమవుతున్నరో
16. నెల జీతం రాకముందే అప్పులోళ్లు ఇంటికొచ్చిరి
17. వచ్చే ఇన్కం తక్కువయ్యి - ఔట్ గోయింగు ఎక్కువై
18. పల్లెములోని అన్నము ముద్ద- అతి భారమైనది.
19. కార్పోరేట్లకు వరాలు ఇచ్చి ప్రజలపైన భారం మోపిరి
20. ధర మీద ధరలు దూకుతు ఉన్నె జీత భత్యాలు వెక్కిరించే
21. మానవ జీవితం నేడు అత్యంత ఖరీదయ్యిందో
22. ఇంటి అద్దెలు స్కూలు ఫీజులు పెంచేసినారు
23. విద్యా, వైద్యం నేడు కాసుల కక్కుర్తిలో నడిచే
24. పథకాల పేరిట ప్రజల్ని మభ్యపెట్టినారో
25. ఓట్ల కోసం సీట్ల కోసం దిగజారే రాజకీయ పార్టీలు
" 26. ఓటు బ్యాంకు రాజకీయం ఉన్నంత వరకు
27. ప్రజల భతుకులు మారవాయేనో
28. ధరల మంటలో కాలుతవున్న పేదోడి బతుకులు
29. ఆగ్రరాజ్యమైన అమెరికా కయ్యానికి కాలు దువ్వినాదో
30. అధర్మ యుద్ధాలకు ఆజ్యం పోస్తు సామ్రాజ్యవాదం
31. యుద్ధంలో మరణించింది చిన్న పిల్లలు సామాన్యులే
32. యుద్ధం పేరిట అమెరికా ఆయుధ వ్యాపారానికి తెగబడిందో

భారతదేశంలో పెరుగుతున్న ధరలను నిరసిస్తు పాట

- రచన: దామరపల్లి నర్సింహ్మా రెడ్డి.
ఫోన్: 9581358696

నల్లబెల్లిలో అంబేద్కర్, వివేకానంద విగ్రహాలను తొలగిస్తే ఊరుకోం!

- నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ తీరుపై దళిత మేధాశక్తి ఆగ్రహం



నల్లబెల్లి, నవంబర్ 09,విజన్ ఆంధ్ర : నల్లబెల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, యువతకు స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద విగ్రహాలను తొలగించాలనే ప్రయత్నాలను సహించేది లేదని దళిత మేధాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది బోట్ల పవన్ హెచ్చరించారు. నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ విగ్రహాలను తొలగించే ఆలోచన చేస్తున్నట్లు తమకు తెలిసిందని, ఈ విషయాన్ని దళిత మేధాశక్తి తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. మహనీయుల విగ్రహాలు ప్రజల ఆత్మగౌరవానికి, యువతకు ఆదర్శప్రాయమైన ప్రతీకలని పేర్కొన్నారు. విగ్రహాలను తొలగించాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత మేధాశక్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత మేధాశక్తి వ్యవస్థాపక సభ్యులు పెంబర్తి శ్రీనివాస్, అడ్డ రాజుతో పాటు జన్ను రవి, కొలుగూరి కుమార్, బరిగెల చుక్క, గాజర్ల సుభాష్ తదితరులు పాల్గొని పత్రికా విలేకరులకు వినతిపత్రం అందజేశారు. రేలకుంట గ్రామంలో దళిత మేధాశక్తి గ్రామ కమిటీ ఏర్పాటు నల్లబెల్లి మండలంలోని రేలకుంట గ్రామంలో దళిత మేధాశక్తి గ్రామ కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. గ్రామ కమిటీ నూతన బాధ్యులు: అధ్యక్షులు: కొలుగూరి కుమార్ ఉపాధ్యక్షులు: అక్కపాక కింగ్ వెస్లీ ప్రధాన కార్యదర్శి: గాజర్ల సుభాష్ ఈ సందర్భంగా మండల నాయకులు జన్ను రవి, బరిగెల చుక్క మాట్లాడుతూ గ్రామంలో దళితుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

ఈజిప్టులో ఘోర రైలు ప్రమాదం..

ఏడుగురుమృతి ....100 మందికి గాయాలు..

ఢిల్లీ : ఈజిప్టలోని గిజా నగరం సమీపంలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. గిజా ప్రావిన్స్‌లో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్నాయి. అల్ అయ్యత్ జిల్లా నుంచి ఫయూమ్ వెళ్తున్న ఓ ప్యాసింజర్ రైలు.. కైరో నుంచి అస్వాన్ వెళ్తున్న మరో రైలును వెనక వైపు నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మరో 100 మందికిపైగా గాయాలయ్యాయి. ప్రమాద ధాటికి అనేక బోగీలు పట్టాలు తప్పి కాలువలోకి జారిపడ్డాయని దేశ రైల్వే అథారిటీ తెలిపింది. అత్యవసర బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. ప్రమాద ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరపాలని ఆ దేశ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ అధికారులను ఆదేశించారు. కాగా, ఇదే జిల్లాలో గతేడాది రెండు గూడ్స్ రైళ్లు ఢీకొన్న ఘటనలో లోకోపైలట్, ఆయన అసిస్టెంట్‌కు గాయాలయ్యాయి. మరోవైపు ఈ ఘోర రైలు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆదివారం ఈజిప్ట్‌లో డిమాండ్లు వెల్లువెత్తాయి.

రైతులతో కలిసి మెగా రైతు మేళాను వీక్షించిన కలెక్టర్



నిజామాబాద్, నవంబర్ 9 :(విజన్ ఆంధ్ర) రైతాంగ శ్రేయస్సును కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం వికారాబాద్ జిల్లా హకీంపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శన కార్యక్రమాన్ని, కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నలతో నిర్వహించిన ఆత్మీయ సభను నిజామాబాద్ జిల్లాలోని రైతులు వర్చువల్ విధానంలో వీక్షించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో 80 రైతు వేదికలలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.(ఈ సందర్భంగా నవీపేట మండలం జన్నేపల్లి గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక రైతులతో కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగంతో పాటు రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు తదితర అంశాలను రైతులు ఆసక్తితో ఆలకించారు. రైతు మేళాలో వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం, నూతన సాగు విధానాలు, అధిక దిగుబడులు సాధించే పద్ధతులు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహం తదితర అంశాల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, మార్కెటింగ్ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై రైతులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల నెలకొని ఉన్న ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా రబీలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం కలిగిన ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. జన్నేపల్లి రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు గ్లోబల్ టెక్ క్రౌన్..!!

- స్ప్లాష్‌బీఐ జీసీసీ ప్రారంభం
- 275 ఉద్యోగాలు.. 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి
- ప్రపంచ టెక్నాలజీకి తెలంగాణ కొత్త చిరునామా
- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు







హైదరాబాద్ (ఐటీ & బిజినెస్ డెస్క్), నవంబర్ 9 :
ఒకప్పుడు ప్రపంచం వైపు అవకాశాల కోసం ఎదురుచూసిన తెలంగాణ.. నేడు ప్రపంచ దేశాలే అవకాశాల కోసం తెలంగాణ వైపు చూసే స్థాయికి ఎదుగుతోంది. ఆవిష్కరణలకు చిరునామాగా, సాంకేతిక పరిజ్ఞానానికి వేదికగా, యువత భవిష్యత్తుకు భరోసాగా హైదరాబాద్ తన గ్లోబల్ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తోంది.
ఈ క్రమంలో అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ స్ప్లాష్‌బీఐ (SplashBI) హైదరాబాద్‌లో నూతన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

275 కుటుంబాలకు కొత్త ఆశలు.. రూ.100 మిలియన్ డాలర్ల పెట్టుబడితో భవిష్యత్తుకు బాటలు!

ఈ నూతన కేంద్రం కేవలం ఒక కార్యాలయ ప్రారంభం మాత్రమే కాదు.. తెలంగాణ యువత కలలకు కొత్త రెక్కలు తొడిగే మరో ఉపాధి వేదిక. ఈ కేంద్రం ద్వారా సుమారు 275 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అంతేకాకుండా, రాబోయే ఐదు నుంచి ఏడేళ్లలో 100 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు సంస్థ ప్రణాళిక రూపొందించింది. ప్రొడక్ట్ ఇంజినీరింగ్, కృత్రిమ మేధస్సు (ఏఐ) అభివృద్ధి, డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాలపై ఈ కేంద్రం ప్రధానంగా దృష్టి సారించనుంది. అంటే హైదరాబాద్ నుంచి ప్రపంచ స్థాయి సాంకేతిక పరిష్కారాలు రూపుదిద్దుకోనున్నాయి.

ఉద్యోగం మాత్రమే కాదు.. యువత కలలకు కొత్త చిరునామా!

ఒక ఉద్యోగం అంటే ఒక వ్యక్తికి ఉపాధి మాత్రమే కాదు.. ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా, తల్లిదండ్రుల ఆశలకు సమాధానం, యువత ఎన్నో ఏళ్ల కష్టానికి దక్కే గుర్తింపు. అలాంటి అవకాశాలను హైదరాబాద్‌లోనే అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గ్లోబల్ సంస్థలు తెలంగాణ యువతకు కొత్త దారులు తెరుస్తున్నాయి. విదేశాలకు వెళ్లకుండానే ప్రపంచ స్థాయి ప్రాజెక్టుల్లో పనిచేసే అవకాశం.. అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానంతో ఎదిగే వేదిక.. ఇదే హైదరాబాద్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల విస్తరణ వెనుక ఉన్న అసలైన ఆశయం.

గ్లోబల్ విలువ సృష్టించే కేంద్రాలుగా తెలంగాణ జీసీసీలు: మంత్రి శ్రీధర్‌బాబు

ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, తెలంగాణకు మరిన్ని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను తీసుకురావడంతో పాటు, వాటిని కేవలం సేవలందించే కార్యాలయాలుగా కాకుండా.. ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి, ఉత్పత్తుల రూపకల్పన ద్వారా ప్రపంచ స్థాయిలో విలువను సృష్టించే కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ, ఏఐ, డేటా అనలిటిక్స్ రంగాలకు కీలక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంలో స్ప్లాష్‌బీఐ కొత్త కేంద్రం మరో ముందడుగుగా నిలవనుంది.

హైదరాబాద్ నుంచి ప్రపంచానికి సాంకేతిక సంతకం!

పెట్టుబడులు వస్తే పరిశ్రమలు విస్తరిస్తాయి.. పరిశ్రమలు విస్తరిస్తే ఉద్యోగాలు పెరుగుతాయి.. ఉద్యోగాలు పెరిగితే కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారుతాయి. ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రతి కొత్త సంస్థ ఒక కొత్త ఆశకు ప్రతీకగా నిలుస్తుంది. స్ప్లాష్‌బీఐ బృందానికి మంత్రి శ్రీధర్‌బాబు అభినందనలు తెలియజేస్తూ, హైదరాబాద్‌లో సంస్థ మరింత విజయవంతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇది ఒక గ్లోబల్ సెంటర్ ప్రారంభం మాత్రమే కాదు.. తెలంగాణ యువత ప్రతిభకు ప్రపంచ వేదికపై మరో గుర్తింపు. హైదరాబాద్ గడ్డ నుంచి ప్రపంచ సాంకేతిక రంగానికి కొత్త ఆలోచనలు, కొత్త ఆవిష్కరణలు అందించే దిశగా మరో అడుగు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.
- ప్రజావాణిలో 58 వినతుల స్వీకరణ



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూధన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణి దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, వాటిలోని అంశాలను పూర్తిగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వేరికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, గనులు, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 58 వినతులను అధికారులు స్వీకరించారు.

మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మండల ప్రత్యేక అధికారుల ప్రతి వారం నిర్వహించే క్షేత్రస్థాయి పర్యటన పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండల ప్రత్యేక అధికారి వారంలో ఒక రోజు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయతీలను తనిఖీ చేయాలని సూచించారు. పర్యటించిన ప్రాంతాల పేర్లు, అక్కడ గుర్తించిన సమస్యలు సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారం కు బాధ్యత తో కృషి చేయాలని సూచించారు.వారు పర్యటించిన వివరాలు టూర్ డైరీ కలెక్టరేట్ ఏ.ఓ .కు సమర్పించాలని అన్నారు, ప్రతి వారం పర్యటనల ఫొటోలు, వివరాలను మండల ప్రత్యేక అధికారుల వాట్సాప్ గ్రూపులో షేర్ ఆదేశించారు. పర్యటనల సందర్భంగా ముఖ్యంగా పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణను, ప్రహరీ గోడలు, ఆటస్థలాలు, తదితర అంశాలను పరిశీలించాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన సమస్యలను ఏమైనా గుర్తిస్తే వాటిని కూడా పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనల్లో గుర్తించిన ప్రతి సమస్యలను సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత ప్రత్యేక అధికారులదేనని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీరు, విద్యుత్ పొదుపుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నీటి లీకేజీలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, విద్యుత్ వృథాను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయన్న ఫిర్యాదులపై స్పందిస్తూ, ఆటోమేటిక్ స్విచ్‌లు పనిచేయకపోతే మాన్యువల్ విధానంలోనైనా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో చేపట్టే పనులను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేయాలని తెలిపారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులకు బదులుగా మొక్కల పెంపకం, రహదారుల మరమ్మతులు వంటి అవసరమైన పనులను చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో పనుల జాబితాను పరిశీలించి, షెల్ఫ్‌లో ఉన్న పనుల వివరాలను తనకు అందజేయాలని ఆదేశించారు. కె జి. బి.వి పాఠశాలలో ఎక్కడైనా సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా కారణంగా మోటార్లు దెబ్బతింటున్నట్లు గుర్తిస్తే ఆ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చోట త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా కల్పించాలని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పై అందిస్తున్న విత్తనాల పంపిణీ పై రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించి, పంపిణీని పారదర్శకంగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, జెడ్.పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి.పి.ఓ వెంకట్‌రెడ్డి, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జవహర్ నగర్, నవంబర్ 9,విజన్ ఆంధ్ర : ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాలాజీ నగర్ ఆదర్శ్ వృద్ధాశ్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వానం



జవహర్ నగర్, నవంబర్ 9, విజన్ ఆంధ్ర : దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాషామోని కొండల్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా, ఈ నెల 11వ తేదీన కల్కి గ్రాండ్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి రావాలని మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.

నూతన గృహప్రవేశంలో పాల్గొన్న రాహుల్ రెడ్డి



కీసర, నవంబర్ 9, విజన్ ఆంధ్ర: నాగారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకుడు వేంపల్ల నరేందర్ రెడ్డి శివ శంకర్ నగర్ లో నిర్మించిన నూతన గృహప్రవేశం చేశారు. నూతన గృహప్రవేశంలో నాగారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకుడు కౌకుంట్ల భూమిక - రాహుల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్న జగ్గారెడ్డి



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 09(విజన్ ఆంధ్ర) : సంగారెడ్డి ప్రజలకు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు సంగారెడ్డి: దీపావళి పండుగ సందర్భంగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో ఉన్న తన స్వగృహంలో సతీమణి నిర్మల జగ్గారెడ్డి, కుమార్తె జయా చైతన్య రెడ్డితో కలిసి దీపాలు వెలిగించి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ప్రజావాణికి 7 దరఖాస్తులు

కరీంనగర్ : నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి మొత్తం 7 దరఖాస్తులు వచ్చాయి. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను నేరుగా స్వీకరించి... వాటి పరిష్కారం కోసం సంబంధిత సెక్షన్ల అధికారులకు సిఫార్స్ చేశారు. ఇందులో టౌన్ ప్లానింగ్ 3, ఇంజనీరింగ్ 1, ఎస్టాబ్లిష్ మెంట్ 1, సానిటేషన్ 1, ఇందిరమ్మ 1 చొప్పున ధరఖాస్తులు రావడం జరిగింది. అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ సమస్యలు, అభివృద్ధి పనుల సమస్యలతో పాటు, ఇందిరమ్మ ఆర్జీలు రావడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సంబంధించిన దరఖాస్తులను సెక్షన్ల వారిగా పెండింగ్ లేకుండ పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణీ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, ఈఈ లచ్చిరెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మంటగలిసిందా..?

- గద్వాల బస్టాండ్‌లో ఫిట్స్‌తో కొట్టుమిట్టాడిన వ్యక్తి..

- చోద్యం చూస్తూ ఉండిపోయిన జనం..!

- ఆపదలో ఉన్న వ్యక్తికి చేయూతనివ్వని వైనం.. కలచివేస్తున్న ఘటన..



గద్వాల నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో) : మనిషికి మనిషి సాయం చేయాలనే కనీస మానవత్వం కూడా కరువవుతోందా..? అనే ప్రశ్నకు గద్వాల బస్టాండ్‌లో చోటుచేసుకున్న ఘటన అద్దం పడుతోంది. ఫిట్స్‌తో తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఓ వ్యక్తిని చూసి చుట్టుపక్కల ఉన్నవారు కనీసం స్పందించకుండా ప్రేక్షకుల్లా చూస్తూ ఉండిపోయిన దృశ్యాలు హృదయాలను కలచివేస్తున్నాయి. ఆపదలో ఉన్న వ్యక్తికి తక్షణ సహాయం అందించాల్సిన సమయంలో కొందరు చోద్యం చూస్తూ ఉండిపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. కనీసం అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం, ఆసుపత్రికి తరలించేందుకు సహకరించడం వంటి చిన్నపాటి మానవీయ స్పందన కూడా కనిపించకపోవడం బాధాకరం.ఒక వ్యక్తి మన కళ్ల ముందే ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే చూస్తూ ఉండిపోవడమేనా మన సమాజ బాధ్యత, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తికి మన గద్వాల బస్టాండ్‌లో ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం మన గద్వాల ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేలా ఉంది.మానవత్వం అంటే కేవలం మాటల్లో చూపించేది కాదు.. ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించడంలోనే దాని అసలైన అర్థం ఉంది.. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు ప్రేక్షకుల్లా చూస్తూ ఉండకుండా బాధితులకు తక్షణ సహాయం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎస్ఐఆర్2026లో భాగంగా ఏఎస్డీ ఓటర్లకు మరో అవకాశం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సమావేశం



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9(విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) , 75జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ERO) శ్రీమతి జె.ఎల్.బి. హరిప్రియ జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్2026 పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశానికి జడ్చర్ల, బాలానగర్, రాజాపూర్, నవాబ్‌పేట్, మిడ్జిల్ మండలాల తహసీల్దార్లు, జడ్చర్ల అదనపు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు ఉర్కొండ, రాజాపూర్, మిడ్జిల్, నవాబ్‌పేట్ మండలాల ఎంపీడీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం (ECI) ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏఎస్డీ (ASDD Absent, Shifted, Dead and Duplicate) కేటగిరీల కింద గుర్తించబడిన కారణంగా పేర్లు చోటు చేసుకోని ఓటర్లకు, తగిన పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ మేరకు ఏఎస్డీ జాబితాను మరోసారి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, అర్హులైన ఓటర్లను గుర్తించి వారి వివరాలను పరిశీలించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్ల (BLAs) ద్వారా సంబంధిత బూత్ స్థాయి అధికారులతో (BLOs) సమన్వయం చేసుకుంటూ, అర్హులైన ఓటర్లు అవసరమైన పత్రాలతో క్లెయిమ్‌లు సమర్పించేలా సహకరించాలని కోరారు. అదేవిధంగా, ఈ అవకాశంపై ఎన్నికల అధికారులు మరియు రాజకీయ పార్టీలు తమ తమ స్థాయిల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్ఐఆర్2026లో భాగంగా అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార పురోగతిని, ఏఎస్డీ ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియను సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి, క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తుది ఓటర్ల జాబితాలో చోటు కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేరేడ్మెట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు




మల్కాజిగిరి, నవంబర్ 9, విజన్ ఆంధ్ర:కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు, అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా పార్టీలో చేరుతుండటం అభినంద నీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నేరేడ్మెట్ డివిజన్‌కు చెందిన అగ్నికుల క్షత్రియ మాజీ సైనికుల సంక్షేమ సంఘానికి చెందిన దాదాపు 50 మంది సభ్యులు మైనంపల్లి హనుమంత రావు సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. నేరేడ్మెట్ మాజీ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్.ఆర్. ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం విశేషం. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బెలాల రామారావుతో పాటు ఏ. తాతారావు, టి. మోహన్ వర్మ, ఏ. ఈశ్వర్ రావు, పి. గోపాల్ పట్రావు, జి. రామమూర్తి, బి. పద్మనాభం, ఎం.హేమ చందర్ రావు, కె. జోగా రావు, ఏ.కాంతారావు, జి. నరసింహులు, డివిజన్ అధ్యక్షులు రాఘవన్, మధుసూదన్ రెడ్డి, తరుణ్, మల్లేష్, శ్యామ్, సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లా డుతూ...కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, పార్టీ బలో పేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు.

హాకీ లో గోల్డ్ మెడల్ విజేతకు అభినందనలు



మల్కాజిగిరి, నవంబర్ 9, విజన్ ఆంధ్ర: హాకీ లో గోల్డ్ మెడల్ విజేతను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అభినందించారు.కుమారి సాన్వి రాజ్ నేషనల్ బాండి హాకీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించింది. ఆదివారం ఆమె, మర్యాద పూర్వకంగా మైనంపల్లి హనుమంత రావును కలవగా, అత్యద్భుత ప్రతిభ కనబరిచిన ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాన్వి రాజ్ , వారి తాతగారు (ఆలయ మాజీ చైర్మన్) యాదయ్యకి వారి కుటుంబ సభ్యులందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి 186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ప్రేమ్, మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, మల్లేషన్న, ఆంజనేయ స్వామి టెంపుల్ మెంబర్స్ అంజన్న, నితీష్, కాలనీవాసులు పాల్గొన్నారు

పొగాకు రహిత యువతే మనందరి లక్ష్యం



నిజామాబాద్ నవంబర్09:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని జీవనశైలి వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం లో భాగంగా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు భుజంగరావు అధ్యక్షతన వారి చాంబర్లో నిర్వహించినట్లు వైద్యాధికారినీ డాక్టర్ అంజన మేడం గారు తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ భుజంగారావు గారు మాట్లాడుతూ గతంలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై, చేపట్టిన చర్యలపై సమీక్షించారు. అక్టోబర్ 28న ప్రారంభమైన టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ లో భాగంగా రెండు నెలల లేదా 8 వారాల కార్యక్రమాన్ని నాలుగు విభాగాలుగా విభజించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఒకటి,రెండు వారాలు ఇన్సర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్, ద్వారా కరపత్రాలు పోస్టర్లు వివిధ పద్ధతుల ద్వారా విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. తర్వాతి మూడు నాలుగు వారాలు పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలు మొదలగు ప్రాంతాల్లో యువతకు విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. 5 6 వారాల్లో టొబాకో ఫ్రీ గ్రామాలుగా మార్చే ప్రయత్నాలు చేయాలన్నారు. చివరి ఏడు ,ఎనిమిది వారాల్లో విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో టొబాకో ఉత్పత్తులను మైనర్లకు అమ్మ రాదని, చట్టం నియమ నిబంధనలు ఉల్లంఘించి విద్యాసంస్థల వద్ద పొగకు ఉత్పత్తులు అమ్మే వాటిపై జరిమానా విధించాలని ఎన్ఫోర్స్మెంట్ స్క్వాడ్ను సూచించారు. ప్రతి విద్యా సంస్థలో టొబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ గైడ్లైన్స్ ప్రకారం ప్రహరీ క్లబ్బుల నిర్మాణం జరగాలన్నారు, గత సమావేశంలో కంటే 20% స్క్వాడ్ రైడింగ్ లను పెంచాలని సూచించారు. కాలేజీలు విద్యాసంస్థల్లో పొగాకు వల్ల కలిగే అనర్థాలు, ప్రహరీ క్లబ్బుల వివరాలు ప్రదర్శించాలన్నారు. టొబాకో ఫ్రీ జోన్లుగా ప్రకటించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు, సిగరెట్ స్మోకింగ్ వంటి వాటికి అలవాటు పడకుండా అవగాహన కలిగించాలని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయరాదన్నారు. జిల్లాస్థాయిలో టొబాకో సెల్ ఏర్పాటు చేయాలని, ఇంజనీరింగ్ కాలేజీలు ప్రొఫెషనల్ కాలేజీలో యూనివర్సిటీలో తప్పకుండా అవగాహన కలిగించాలీ అన్నారు. జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వాడకం కు ప్రభావితం అవుతున్న ప్రదేశాలను గుర్తించాలని , అక్కడ ఇంకా ఎక్కువ స్థాయిలో అవగాహన కలిగించాలి అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సర్క్యులర్ ద్వారా సమాచారాన్ని అందించాలన్నారు. పాఠశాలలో కళాశాలలే ప్రధానశీ కాబట్టి తదుపరి సమావేశానికి డిఇఓ ను మరియు డిఐఓను హాజరయ్యేలా చూడాలన్నారు. పొగాకు పంటలను వేరే ఇతర పంటలను పండించడం ద్వారా మానుకోవాలన్నారు. జిల్లాస్థాయి సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ నికోటిన్ కు ప్రత్యామ్నాయంగా ఉన్న టాబ్లెట్లు, చప్పరించే మాత్రలు, నికోటిన్ ప్లాస్టిక్ స్టిక్కర్స్, మొదలగు వాటిని ఉపయోగించి సిగరెట్ అలవాట్లను మాన్పించవచ్చని, అవసరమైన వారికి జిల్లాస్థాయిలో డి అడిక్షన్ సెంటర్లో చికిత్స అందిస్తున్నామన్నారు. గత జూన్ మాసం నుండి ఇప్పటివరకు అనేక అవగాహన కార్యక్రమాలను పాఠశాలలో, కళాశాలలో, అనాధ ఆశ్రమాల్లో నిర్వహించామని, అవగాహన ర్యాలీలను కూడా తీసామని అన్నారు. చాలా గ్రామాల్లో 50 నుండి 60% పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడిన యువత ఉన్నారని, స్మోకింగ్, డ్రింకింగ్ చట్టపరంగా అనుమతులు ఉండడం వల్ల అవగాహన కలిగించడమే అసలైన ఆయుధంగా ఉందన్నారు. మా తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉన్న ఉద్యోగులు, ఇతర వ్యక్తులు నికోటిన్ కు అలవాటు పడుతున్నారని వీరు టాబ్లెట్స్ వాడడం ద్వారా స్మోకింగ్ మానవచ్చు అన్నారు. జిల్లా స్థాయిలోని డి అడిక్షన్ కేంద్రానికి ఎక్కువగా బాల్కొండ, ఆర్మూర్ ,సిరికొండ ప్రాంతాలలో యువత స్మోకింగ్, గంజాయి, మత్తుపదార్థాలకు బానిసై రిఫర్ చేయబడుతున్నారన్నారు. కార్యక్రమ వివరాలను ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న వివరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న, జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ, ఎంపీడీవో రామనారాయణ, ఏ ఈ ఓ చక్రపాణి, ఫుడ్ ఇన్స్పెక్టర్ సవిత, రెడ్ క్రాస్ నెంబర్ బస్సు ఆంజనేయులు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నవీన్, పోలీస్ అధికారి ఎస్ఎం అలీ, వైద్యాధికారి సుధాకర్, సి ఎం ఓ శ్రీనివాసరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కమర్ అహ్మద్, డిహెచ్ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు, ఎన్సిడి కోఆర్డినేటర్ పి వెంకటేశం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.

- ప్రజావాణిలో 58 వినతుల స్వీకరణ



మహబూబ్‌నగర్ : ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూధన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణి దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, వాటిలోని అంశాలను పూర్తిగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వేరికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, గనులు, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 58 వినతులను అధికారులు స్వీకరించారు.

మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మండల ప్రత్యేక అధికారుల ప్రతి వారం నిర్వహించే క్షేత్రస్థాయి పర్యటన పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండల ప్రత్యేక అధికారి వారంలో ఒక రోజు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయతీలను తనిఖీ చేయాలని సూచించారు. పర్యటించిన ప్రాంతాల పేర్లు, అక్కడ గుర్తించిన సమస్యలు సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారం కు బాధ్యత తో కృషి చేయాలని సూచించారు.వారు పర్యటించిన వివరాలు టూర్ డైరీ కలెక్టరేట్ ఏ.ఓ .కు సమర్పించాలని అన్నారు, ప్రతి వారం పర్యటనల ఫొటోలు, వివరాలను మండల ప్రత్యేక అధికారుల వాట్సాప్ గ్రూపులో షేర్ ఆదేశించారు. పర్యటనల సందర్భంగా ముఖ్యంగా పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణను, ప్రహరీ గోడలు, ఆటస్థలాలు, తదితర అంశాలను పరిశీలించాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన సమస్యలను ఏమైనా గుర్తిస్తే వాటిని కూడా పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనల్లో గుర్తించిన ప్రతి సమస్యలను సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత ప్రత్యేక అధికారులదేనని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీరు, విద్యుత్ పొదుపుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నీటి లీకేజీలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, విద్యుత్ వృథాను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయన్న ఫిర్యాదులపై స్పందిస్తూ, ఆటోమేటిక్ స్విచ్‌లు పనిచేయకపోతే మాన్యువల్ విధానంలోనైనా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో చేపట్టే పనులను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేయాలని తెలిపారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులకు బదులుగా మొక్కల పెంపకం, రహదారుల మరమ్మతులు వంటి అవసరమైన పనులను చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో పనుల జాబితాను పరిశీలించి, షెల్ఫ్‌లో ఉన్న పనుల వివరాలను తనకు అందజేయాలని ఆదేశించారు. కె జి. బి.వి పాఠశాలలో ఎక్కడైనా సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా కారణంగా మోటార్లు దెబ్బతింటున్నట్టు గుర్తిస్తే ఆ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చోట త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా కల్పించాలని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పై అందిస్తున్న విత్తనాల పంపిణీ పై రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించి, పంపిణీని పారదర్శకంగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, జెడ్.పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి.పి.ఓ వెంకట్‌రెడ్డి, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి లో భారీ అగ్నిప్రమాదం

- అశోక గార్డెన్ వెనకాల ఉన్న పలు గోదాములు అగ్నికి ఆహుతి ..

- క్రాకర్స్ కాల్చడంతోనే ప్రమాదం..

- డిసిఎం, మూడు ఆటో ట్రాలీలు, లక్షల రూపాయల సామాగ్రి దగ్ధం..

- మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది.

- దర్యాప్తు చేస్తున్న కూకట్ పల్లి పోలీసులు..

- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ





కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 10: కూకట్ పల్లి లో సోమవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరాధిలోని పాపరాయుడు నగర్ (రామారావు నగర్) లో గల అశోక గార్డెన్ వెనకాల అక్రమ షెడ్లలో ఉన్న గోదాములు అగ్నికి ఆహుతయ్యాయి. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం వారి వారి గోదాముల్లో లక్ష్మీ పూజలు నిర్వహించిన అనంతరం బాణాసంచా పేల్చారు. అయితే టపాసులు పేల్చిన నిప్పురవ్వలు అరక పోవడంతో అవి తిరిగి మంటలుగా ఏర్పడి పక్కనే ఉన్న గోదాములకు వ్యాపించాయి. అందులో జి ఆర్.పి నెయ్యి నిల్వచేసే గోదామ్, హల్దీరాం, స్వీట్స్ గోదాం, ప్లాస్టిక్, పేపర్ కప్పుల తయారీ నిల్వ గోదాముల ఉన్నాయి. మంటలు నెయ్యి గోదాం కు వ్యాపించడం తో భారీగా చిలరేగి పక్కనే ఉన్న మరో రెండు గోదాములు అంటుకొని అందులో ఉన్న సామగ్రి తో పాటుగా ఆటో ట్రాలీలు, డీసీఎం పూర్తిగా దగ్ధమైన . మంటలు చెలరేగుతున్న విషయం స్థానికులు కూకట్ పల్లి అగ్నిమాపక అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ల ద్వారా సుమారు నాలుగు గంటల వ్యవధిలో మంటలను అదుపు చేశారు. అప్పటికే మూడు గోదాం షెడ్లు అందులో పార్క్ చేసిన డీసీఎం ఆటో ట్రాలీలు దగ్ధమై సుమారు కోటి మేర ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చునని అంచనా వేశారు. దాంతోపాటు అందులో ఉన్న ఓ సిబ్బందికి తీవ్ర గాయాలైనట్లు పోలీసులు గుర్తించారు . మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్ ద్వారా నాలుగు గంటల సమయం పట్టిందని అగ్నిమాపక అధికారులు తెలిపారు. సంఘటనకు గల కారణాలను కూకట్ పల్లి పోలీసులు అరా తీస్తూ దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలను వెల్లసూస్తామన్నారు.

పండగ రోజు ప్రమాదం దురదృష్టకరం : ఎమ్మెల్యే గాంధీ

ఆనందోత్సవాలతో దీపావళి పండుగ జరుపుకుంటున్న సందర్భంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి వ్యాపారుల గోదాములకు మంటలు అంటుకొని కోట్ల రూపాయల నష్టం వాటిల్లడం దురదృష్టకరమని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరేకెపూడి గాంధీ తెలిపారు . పాపారాయుడు నగర్ లో గోదాముల అంటుకుని మంటలు చెలరేగుతున్నాయన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గాంధీ హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్నారు. గోదాముల నిర్వాహకులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీశారు. గోదాముల తొలగించేందుకు నిర్వాహకులు సిద్ధంగా ఉన్న సమయంలో ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక అధికారులు, సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేసారని, అదే విధంగా కూకట్ పల్లి పోలీసులు , వివిధ విభాగాల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని జేసిబిల ద్వారా షెడ్ల లో బుడిదిన సామగ్రిని తొలగించారన్నారు. మరో మారు ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా వివిధ విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఐఎంఎస్ (ఈఎస్ఐ) నియామకాలపై ఆరోపణలు అవాస్తవం

- కమిటీ ద్వారానే ఏజెన్సీల ఎంపిక

- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనల మేరకు నియామకాలు



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :09(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఈఎస్ఐ) శాఖ పరిధిలో ఔట్‌సోర్సింగ్, యాక్టివిటీ ఏజెన్సీల నియామకాలు, రేట్ల నిర్ణయంపై ఇటీవల ప్రచురితమైన ఆరోపణలు అవాస్తవమని ఐఎంఎస్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. గౌతమ్ స్పష్టం చేశారు. ఈ మేరకు నవంబర్ 6న వివరణాత్మక ఖండన ప్రకటన విడుదల చేశారు.ఏజెన్సీల ఎంపిక, కేటాయింపు ప్రక్రియ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే జరిగిందని ఆయన తెలిపారు. జీఓఎంఎస్ నంబర్ 4271తో పాటు వర్తించే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సంబంధిత జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ఔట్‌సోర్సింగ్ కమిటీ ద్వారానే ఏజెన్సీలను ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ నియామకాల ప్రక్రియలో ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలకు, వ్యక్తిగత విచక్షణకు తావులేదని, జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారమే ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. ఆధారాలు లేని, వాస్తవాలను వక్రీకరించే ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని ఖండించారు. ఈ విషయాలను సంగారెడ్డిలో బీసీ నాయకులు కిషోర్ పెరుమాండ్ల వెల్లడించారు.

ఓల్డ్ ఎం.ఐ.జి. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా కృషి చేస్తాం

- పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ



శేరిలింగంపల్లి .నవంబర్ 9: (విజన్ ఆంధ్ర) : భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి.కాలనీ లో సుమారు 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేద కుటుంబాలు రైల్వే విస్తరణ పనుల నేపథ్యంలో గుడిసెలు కోల్పోతున్న సమస్యపై గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బాధిత కుటుంబాలతో కలిసి ఈ రోజు పిఏసి చైర్మన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల పరిస్థితిని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నో సంవత్సరాలుగా అక్కడే నివాసం ఉంటున్న పేద కుటుంబాలు రైల్వే విస్తరణ కారణంగా గుడిసెలు కోల్పోయి నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పిఏసి చైర్మన్ మాట్లాడుతూ రైల్వే విస్తరణలో గుడిసెలు కోల్పోతున్న అర్హులైన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ఇచ్చారు. పేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, అధైర్య పడవద్దు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ ముదిరాజ్ ,బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ధరల పెరుగుదల మతలబు

- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పేద మధ్య తరగతి ప్రజలు,

బియ్యం పెరుగుదల ను అరికట్టాల్సిన

ప్రభుత్వం చోద్యం చూస్తుంది,

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతుకూలీ సంగం,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో); నేటి ప్రభుత్వాల పాలనలో రైతాంగం పండించే ఏ పంటకూ న్యాయమైన ధర లభించక రైతులు అప్పుల పాలై బలవన్మ రణాలకు పాల్పడుతున్నారు. ఇదే సమయంలో బడా వ్యాపారులు, పెద్ద పెద్ద రైస్ మిల్లర్లు లాభాలతో జేబులు నింపుకొంటున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు మాత్రం నిత్యావసర ధరల పెరుగుదలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా బియ్యం ధరల పెరుగుదల సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశం వైపు పరిగెడుతున్నాయి. జూలై 2026 వరకు రిటైల్ మార్కెట్‌లో సోనా మసూరి కిలో 65 రూపాయలు ఉంటే, అక్టోబర్ నాటికి 85 నుండి 105 రూపాయలకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడంతో సన్నబియ్యం ధరలు దిగివస్తాయని ప్రజలంతా ఊహించారు. కానీ సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు విలవిలలాడిపోతున్నారు. బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి ప్రభుత్వ విధానాలు, సిండికేట్ వ్యాపారులే కారణం. సిండికేట్ వ్యాపార వర్గం మార్కెట్ యంత్రాంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని, కృత్రిమ కొరత సృష్టించి, వినియోగదారులపై అదనపు భారాన్ని మోపుతోంది. ధాన్యం కొనుగోళ్ల నుండి బియ్యం అమ్మకం వరకు ప్రతి దశలోనూ ధరలను వీళ్లే నిర్ణయిస్తారు. రైతుల నుండి వినియోగదారులకు చేరేలోపు కనీసం 3 నుండి 4 దశల్లో సిండికేట్ సభ్యులు లాభాల శాతాన్ని పెంచుకుంటూ పోతున్నారు. దీనివల్ల రైతులకు దక్కేది తక్కువ, వినియోగదారులు పెట్టే ధర ఎక్కువ అవుతున్నది. సిండికేట్ల లాభాలు బియ్యం మార్కెట్లో సిండికేట్ వ్యాపారుల లాభాలు సాధారణ వ్యాపార లాభాల కంటే 3 నుండి 4 రెట్లు అధికంగా ఉన్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో రైతుల నుంచి ప్రభుత్వ మద్దతు ధరకంటే 15 నుండి 20% తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. అదే సరుకును వినియోగదారులకు అమ్మేటప్పుడు మార్కెట్ ధర కంటే 30 నుండి 40% అదనపు ధరకు విక్రయించి రెండు విధాల భారీగా లాభాలు గడిస్తున్నారు. సాధారణ లేదా నాణ్యత లేని బియ్యాన్ని అత్యాధునిక మిల్లుల్లో పాలిష్ చేసి బ్రాండెడ్ సంచుల్లో ప్యాక్ చేసి, సూపర్ ఫైన్ రకం పేరుతో మార్కెట్లో అమ్మి 50% పైగా లాభాలు గడిస్తున్నారు. పేదలకు అందాల్సిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని కిలో 10 నుండి 15 రూపాయలకు కొనుగోలు చేసి, వాటిని పాలిష్ పట్టి బహిరంగ మార్కెట్లో 40 నుండి 50 రూపాయలకు అమ్ముతున్నారు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలోని కొందరు మంత్రులు, అధికార పార్టీ నేతలు రైస్ మిల్లర్లతో కుమ్మక్కయి మార్కెట్‌లో ధరల పెరుగుదలకు కారణం అవుతున్నారని ఆరోపణలున్నాయి. రైస్ మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపార సామ్రాజ్యాలు రాజకీయ పార్టీలకు భారీగా ఎన్నికల నిధులు సమకూరుస్తుంటాయి. అందుకు ప్రతి ఫలంగా తమ వ్యాపారాలపై ప్రభుత్వ నిఘా, తనిఖీలు పెద్దగా లేకుండా చేసుకుంటున్నారనే ఆరోపణలూ వచ్చాయి. రైతుల పరిస్థితులను, కరువు ప్రభావాన్ని, ఏర్పడనున్న ఆహార ధాన్యాల కొరతను దృష్టిలో పెట్టుకుని కుంటిసాకులు మాని వరి సేద్యానికి అనుమతించాలనీ, బియ్యం తదితర ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను, సిండికేట్ వ్యాపారుల మోసాలను అరికట్టాలనీ, దొంగ నిల్వలను బయటకు తీయాలనీ, బహిరంగ మార్కెట్లో మేలు రకం బియ్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే చౌక ధరకు విక్రయించాలనీ... రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతాంగం, పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉద్యమించాలి.

ప్రజల బాధలు విన్న అధికారులు.. వెంటనే పరిష్కరించాలని ఆదేశం.



ములుగు నవంబర్ 09; విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజలు తమ బాధలు చెప్పుకునేందుకు వస్తే, వాటిని అలసత్వం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు అధికారులను ఆదేశించారు. ప్రతి వినతికి పరిష్కారం చూపాలని, చేసిన పనిని వినతిదారుడికి తెలియజేయాలని స్పష్టం చేశారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత పాలనా భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఒక్కో వినతిదారుడి సమస్యను స్వయంగా విని, దరఖాస్తులను పరిశీలించారు.

క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలి

ఈ సందర్భంగా అదనపు పాలనాధికారులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వినతులను శాఖల వారీగా విభజించి, క్షేత్రస్థాయిలో విచారణ అవసరమైన వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వినతులను నిలిపి ఉంచకుండా, తీసుకున్న చర్యల వివరాలను వినతిదారులకు తప్పక తెలియజేయాలని ఆదేశించారు.

అత్యధికంగా భూ సమస్యలే

ఈ ప్రజావాణిలో మొత్తం 19 వినతులు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 10 వినతులు ఉండగా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగానికి సంబంధించి 1, ఇతర సమస్యలపై 4 వినతులు వచ్చాయి. భూ సమస్యలే ఎక్కువగా రావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనోహరంగా సాగిన 'నాట్య గాన సమ్మోహనం'



హైదరాబాద్ నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నృత్య సంగీత గాన నీరాజనం ఉత్సవం "నాట్య గాన సమ్మోహనం -2026", లో నృత్య రూపకం 'మహిషాసుర మర్దిని', సంగీత త్రిమూర్తులు, అన్నమాచార్య, డాక్టర్. బాల మురళికృష్ణలకు 'స్వర నీరాజనం' కార్యక్రమం శ్రవణానందకరంగా, నేత్రపర్వంగా, మనోహరంగా సాగింది. శనివారం సాయంత్రం రవీంద్రభారతి మెయిన్ హాల్, సైఫాబాద్ హైదరాబాద్ లో కన్నుల పండుగ ఏర్పాటు చేసిన ఈ నాట్య గాన సమ్మోహనం కార్యక్రమంలో నాట్య గురువులు డాక్టర్. రాధామోహన్, డాక్టర్ మోహన్ మేకల సమర్పణలో శిష్య బృందం మహిషాసుర మర్దిని నృత్య రూపకం, స్వర నీరాజనం లో శ్రీ త్యాగరాజ, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి, అన్నమాచార్య, డాక్టర్. బాలమురళి కీర్తనల గానామృతం ప్రముఖ సంగీత విద్వాన్సుడు, హైదరాబాద్ బ్రదర్స్ లో ఒకరు, డి. రాఘవాచారి శిష్యులు, డాక్టర్. మాడభూషి వేదాంత్ నరసింహాచారి, గుంటూరు చందర్ రావు, ఎస్.పి రాగ మయూరి వార్ల శిష్యులు ఎంతో సృతిపక్షంగా, లయబద్ధంగా, రాగ రంజితంగా, సుమధురంగా ఆలపించి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. చైర్మన్ ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్, మన్నెగూడ, మేనేజింగ్ ట్రస్టీ, శ్రీపతి శివ సమితి ట్రస్ట్, ఎస్. పి. రవి శంకర్ నేతృత్వ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ 'నాట్య గాన సమ్మోహనం' ఉత్సవం కార్యక్రమానికి సభాధ్యక్షుడుగా వ్యాఖ్యాన చక్రవర్తి మడిపల్లి దక్షిణామూర్తి వ్యవహరించగా ముఖ్య అతిథిగా డైరెక్టర్, భాషా సాంస్కృతిక శాఖ, ఏనుగు నరసింహా రెడ్డి, ప్రధాన వక్తగా నడింపల్లి యమునా పాఠక్ హాజరై జ్యోతి ప్రకాశనం చేసి నృత్య కళాకారులను, సుమధురమైన స్వరాలతో గానం చేసి ప్రేక్షకులను సమ్మోహితులను చేసిన శాస్త్రీయ సంగీత కళాకారులను ప్రశంసించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా శివలెంక కృష్ణ ప్రసాద్ సినీ నిర్మాత, నేమాని పార్థసారధి సినీ సంగీత దర్శకులు, నేపధ్య గాయకుడు, ముదిగొండ అమరనాథ శర్మ అవధాని, తాడికొండ విజయ్ కుమార్ చార్టర్డ్ అకౌంటెంట్ పాల్గొని కళాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.పి.రవి శంకర్ కుటుంబ సభ్యులు, ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ రాజమోహన్రావు సన్నీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు
శేరిలింగంపల్లి. నవంబర్ 9: (విజన్ ఆంధ్ర)

మల్కాజ్గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి:



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 9 (ఆంధ్ర బ్యూరో): మలేరియా, డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాల అమలును సమీక్షించేందుకు రాష్ట్ర స్థాయి అధికారులు మల్కాజ్గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ అధ్వర్యంలో మలేరియా నియంత్రణ కార్యక్రమాల పురోగతిని రాష్ట్ర స్థాయి అధికారులు సమీక్షించారు. తనిఖీలో భాగంగా మల్కాజ్గిరి ఆరోగ్య కేంద్రంలో నమోదైన మలేరియా, డెంగ్యూ కేసుల సంఖ్య, ల్యాబొరేటరీ రికార్డులు, కేసుల జాబితా, పరీక్షల వివరాలు తదితర రికార్డులను అధికారులు పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ కేసుల గుర్తింపు, నిర్ధారణ, నమోదు తదుపరి పర్యవేక్షణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న హౌస్ సర్వేను కూడా అధికారులు పరిశీలించారు. ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తూ జ్వర లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించడం, అవసరమైన పరీక్షలు నిర్వహించడం, అనుమానిత కేసులను వెంటనే నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సర్వే సిబ్బందికి సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో భాగంగా ఫీల్డ్ స్థాయిలో నిరంతర నిఘా, ఇంటింటి సర్వే, లార్వా నిర్మూలన చర్యలు, కేసుల పర్యవేక్షణతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత పటిష్టంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. చంద్రశేఖర్, జోనల్ మలేరియా అధికారి; డా. బి. నాగరాజు, జిల్లా మలేరియా అధికారి, సైదులు, ఎంటమాలజిస్ట్/కన్సల్టెంట్ మలేరియా అధికారి, విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్, వైద్యాధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అత్యాధునిక అంబులెన్సులు..

- ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్

- ప్రజారోగ్యానికి మరో ముందడుగు!



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన రెండు అత్యాధునిక అంబులెన్సులను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన, సత్వర వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అత్యవసర సమయాల్లో రోగులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించేందుకు ఈ అత్యాధునిక అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో వైద్య సదుపాయాలను దశలవారీగా మెరుగుపరుస్తూ, అత్యాధునిక వెంటిలేటర్లు, ఇతర వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు అత్యవసర వైద్య చికిత్సల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాబోయే ఏడాదిలోగా అన్ని రకాల సంపూర్ణ వైద్య సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య -మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల ,కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన దొమ్మటి సువర్ణ, దొమ్మటి అర్జున్ లు తాము 2015లో భూమి క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డి.డి. తీశామని, ఇట్టి మొత్తాన్ని 2022లో ప్రభుత్వం అమలు చేసిన జి.ఓ.59 కు బదలాయించి తమ భూమిని క్రమబద్ధీకరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం సంపత్ జాతీయ రహదారి 63 విస్తరణలో తన భూమి, గదులు పోతున్నాయని, పరిహారంతో పాటు భూమిని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తాటిపర్తి రమాదేవి గ్రామంలోని ఇంద్లను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి పన్ను నిబంధనల ప్రకారం విధించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జనసేన పార్టీ ప్రతినిధులు ఆవుల సాగర్ జిల్లాలోని మందమర్రి – లంబడితండా మార్గంలో గల పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి యశోద తమ తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూములకు ఉమ్మడి వారసులుగా ఉన్నామని, తమకు తెలియకుండా ఉమ్మడి భూముల క్రయవిక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి సురేఖ ప్రభుత్వం ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ కొరకు చేసుకున్న దరఖాస్తును పరిశీలించి క్రమబద్ధీకరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కార చర్యలు వేగవంతం చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అలీసాగర్‌లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ నవంబర్ఎ08:(విజన్ ఆంధ్ర) 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2026 ముగింపు కార్యక్రమంలో భాగంగా అలీసాగర్‌లో నిర్వహించనున్న వాటర్ స్పోర్ట్స్ పోటీలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అలీసాగర్‌లో వాటర్ స్పోర్ట్స్ పోటీల నిర్వహణకు అనువైన నీటి విస్తీర్ణం , నీటి లోతు , నీటి సామర్థ్యం , పోటీలు నిర్వహించే ప్రాంతం , క్రీడాకారులకు అందుబాటులో ఉండాల్సిన సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు.అదేవిధంగా పోటీల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న బోట్లు , వాటి పనితీరు , బోట్లను నీటిలోకి దించే ప్రదేశాలు , బోట్లు నిలిపి ఉంచే స్థలాలు , క్రీడాకారులు బోట్ల వద్దకు చేరుకునేందుకు ఏర్పాటు చేస్తున్న మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోటీల సమయంలో బోట్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , నీటి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని , అవసరమైన చోట్ల భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించేందుకు రెస్క్యూ బోట్లు , లైఫ్ జాకెట్లు , లైఫ్ గార్డులు , ఈతగాళ్లు , అత్యవసర వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే పోటీల నిర్వహణ ప్రదేశంలో క్రీడాకారులు , కోచ్‌లు , సాంకేతిక సిబ్బంది , అధికారుల రాకపోకలకు అనువైన ఏర్పాట్లు చేయడంతో పాటు , ప్రేక్షకుల భద్రత , వాహనాల పార్కింగ్ , తాగునీరు , ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ ఎసిపి శ్రీనివాస్ , బోధన్ రూరల్ సీఐ విజయబాబు , రుద్రూర్ సిఐ శ్రీకృష్ణ బోధన్ ఎస్సైలు ఓ. వెంకటనారాయణ , ఎడపల్లి ఎస్సై రమ మరియు స్పోర్ట్స్ విభాగానికి సంబంధించినటువంటి సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

శోకంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన నాగరమేష్.



ములుగు నవంబర్ 09;విజన్ ఆంధ్ర ప్రతినిధి : మంగపేట మండలం గశీపోని గూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన భారత రాష్ట్ర సమితి కార్యకర్త పోగు సమ్మయ్య కుటుంబాన్ని పార్టీ ములుగు జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ పరామర్శించారు. ఇంటి పెద్దను కోల్పోయి శోకంలో ఉన్న కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి, తన వంతు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కొమరం ధనలక్ష్మి, ఖుర్బన్ ఆలీ, మంగపేట గ్రామ అధ్యక్షుడు నూనె లింగయ్య, మండల నాయకులు అయూబ్, హైదర్ బుట్టో, తదితరసామాజిక మాధ్యమ కార్యకర్తలు, మునిగేల నరేష్ పాల్గొన్నారు.

హకీంపేటకు ఆరోగ్య కేంద్రం.. మల్లంపల్లికి ఎందుకు లేదు?

- కాకుల మరి లక్ష్మణరావు.



ములుగు నవంబర్ 09; విజన్ ఆంధ్ర ప్రతినిధి. హకీంపేటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇచ్చిన ప్రభుత్వం, మల్లంపల్లికి ఎందుకు ఇవ్వడం లేదని ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రశ్నించారు. మండలం ఏర్పాటై ఐదేళ్లైనా మల్లంపల్లిలో పూర్తిస్థాయి ఆరోగ్య కేంద్రం లేదని, జ్వరం నుంచి అత్యవసర వైద్యం వరకు ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉందని అన్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, అత్యవసర రోగులకు ఎలాంటి ఏర్పాట్లు చేశారని, మల్లంపల్లికి ఆరోగ్య కేంద్రం ఎప్పుడు మంజూరు చేస్తారని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. అభివృద్ధి ఒక ప్రాంతానికే పరిమితం కాకూడదని, మల్లంపల్లిలో శాశ్వత ఆసుపత్రి భవనం, వైద్యాధికారి, సిబ్బంది, రక్త పరీక్షల సదుపాయం, 24 గంటల వైద్య సేవలు, అత్యవసర వాహనం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు కోరుతున్నది రాజకీయ ప్రయోజనం కాదని, కనీస ఆరోగ్య హక్కు అని స్పష్టం చేశారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జఫర్ నగర్ 53వ డివిజన్‌లో డ్రైనేజీ కాలువపై రోడ్డు నిర్మించడంతో మురుగునీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయిందని ఎంఐఎం మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ ఇబ్నీ అఫాన్ ఆరోపించారు.ఈ సమస్యపై సోమవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీపై నిర్మించిన రోడ్డు కారణంగా మురుగునీరు ముందుకు వెళ్లకుండా నిలిచిపోతోందని, దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలువపై నిర్మించిన రోడ్డులోని అడ్డంకులను తొలగించి, డ్రైనేజీని పూర్తిస్థాయిలో శుభ్రం చేసి మురుగునీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పరిసరాల్లో అపరిశుభ్రత పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని సయ్యద్ ఇబ్నీ అఫాన్ విజ్ఞప్తి చేశారు.

కొత్మీర్ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల సంబరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి వేడుకలు



దహేగాం, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలంలోని కొత్మీర్ గ్రామంలో సర్పంచ్ నాయికిని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాయికిని సత్యనారాయణ, రామ్ టైంకి మల్లేష్, పిల్లల శంకరయ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దీపావళి పండుగను గ్రామ ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ టైంకి మల్లేష్, మాజీ సర్పంచ్ ఎస్.కె. హుస్సేన్ (సోనూ), నాయకులు పిల్లల శంకరయ్య, వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు మేళాతో ఆధునిక వ్యవసాయంపై అవగాహన..

- మేఘ రైతు మేళాకు కదిలిన జిల్లా రైతాంగం..

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో) : రైతు మేళాతో ఆధునిక వ్యవసాయ పరికరాలు, ఇతర సాంకేతికతపై, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కలుగుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో ఈనెల ఏడవ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కిసాన్ మేళాకు సోమవారం జిల్లా నుంచి 50 బస్సుల్లో రైతులు తరలి వెళ్లారు. కలెక్టరేట్ ఆవరణలో అదనపు కలెక్టర్ నర్సింగరావు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రైతులు వ్యవసాయంలో నూతన విధానాలను అవలంబిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యంగా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పండించడానికి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. నేల సారవంతతను కాపాడడానికి రసాయనిక ఎరువుల స్థానంలో నానో యూరియా వినియోగించడం అవసరమని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో భవిష్యత్తు తరాల మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. కాబట్టి రైతులు కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మూడు రోజులపాటు పెద్ద సంఖ్యలో వ్యవసాయానికి, అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచ రేడియోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో సీనియర్ రేడియోగ్రాఫర్ శంతన్ రామరాజుకు ఘన సన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్: ప్రపంచ రేడియోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్‌లోని కోమల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేడియోగ్రఫీ రంగానికి విశేష సేవలందిస్తున్న సీనియర్ రేడియోగ్రాఫర్ శ్రీ శంతన్ రామరాజు గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ISRT ఫైనాన్స్ సెక్రటరీ బండి లింగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బండి లింగరాజు మాట్లాడుతూ, రేడియోగ్రఫీ రంగం నిరంతరం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చెందుతోందని, అందుకు అనుగుణంగా ప్రతి రేడియోగ్రాఫర్ తన వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని అన్నారు. కొత్త విషయాలను తెలుసుకుంటూ నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా రేడియోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ముందుకు రావాలని, అందరూ ఐక్యంగా ఉంటూ తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీలో నిర్వహించనున్న ISRT జాతీయ స్థాయి సదస్సు NCISRT National Conference 2026 గురించి వివరించారు. ఈ సదస్సు రేడియోగ్రఫీ రంగంలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ అంశాలను తెలుసుకోవడానికి మంచి అవకాశమని పేర్కొంటూ, రాష్ట్రంలోని రేడియోగ్రాఫర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం సన్మాన గ్రహీత శ్రీ శంతన్ రామరాజు మాట్లాడుతూ, రేడియోగ్రాఫర్లందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని, తమ వృత్తి గౌరవాన్ని, సంఘటిత శక్తిని చాటాలని ఆకాంక్షించారు. రేడియోగ్రఫీ రంగ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు, బండి లింగరాజు, యాకయ్య, శ్రీను, భాస్కర్, పత్తి రాజు, ప్రవీణ్, సంతోష్, రాంప్రసాద్, కుమార్, గణేష్, అనీషా తదితరులు పాల్గొన్నారు. రేడియోగ్రఫీ రంగంలో సీనియర్ల సేవలను గౌరవిస్తూ, నూతన తరానికి స్ఫూర్తినిచ్చే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి




అల్వాల్ ,నవంబర్ 9, విజన్ ఆంధ్ర:దీపావళి పండుగ సర్వమానవాళి జీవితాలలో మరిన్ని వెలుగులు నింపాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో తరలి వెళ్లి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, మహేందర్, లింగారెడ్డి, రామకృష్ణ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

పిజెఆర్ స్టేడియం యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కలిపించండి...

- ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ లకు యోగాభ్యాసకుల వినతి...





శేరిలింగంపల్లి.నవంబర్ 9: (విజన్ ఆంధ్ర) : పిజెఆర్ స్టేడియంలోని యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ లకు యోగాభ్యాసకులు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. యోగ శిక్షకులు పుట్ట వినయ్ కుమార్ గౌడ్, జగన్నాథంలు అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే, జడ్సీ దృష్టికి తీసుకువచ్చారు. గత 12 సంవత్సరాలుగా పతాంజలి యోగ ప్రోటోకాల్ తో పిజెఆర్ స్టేడియంలో ప్రతిరోజు ఉచిత యోగా తరగతి కొనసాగుతుందని తెలిపారు. ప్రతి నెల జిహెచ్ఎంసి/సిఎంసీకి అభ్యాసకులందరూ విధిగా అద్దె చెల్లిస్తున్నామని అన్నారు. అయితే అందుకు తగిన సౌకర్యాలు లేవని ముఖ్యంగా వర్షాకాలం, చలికాలంలో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాను. కావున యోగా ప్రాంగణానికి పై కప్పు నిర్మించాలని, పాములు రాకుండా రక్షణగా చుట్టూ 3 ఫీట్ల ప్రహరీ నిర్మించాలని, అదేవిధంగా యోగా మ్యాట్లు, సౌండ్ సిస్టం, ఇతరత్రా విలువైన పరికరాలను భద్రపరుచుకోవడానికి రెండు గదులను సైతం నిర్మించి ఇవ్వాలని, షెడ్డు చుట్టూ ఎండ వెలుతురు గాలి ప్రసరించేలా జాలి(మెష్) ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారు. స్టేడియంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వెంటనే యోగా ప్రాంగణంలోనూ సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ 11వ తేదీన జోనల్ కమిషనర్ తో సహా సంబంధిత అధికారులతో కలిసి పీజేఆర్ స్టేడియం సందర్శిస్తానని, యోగ అభ్యాసకుల సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగాభ్యాసకులు వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చందానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, యోగాభ్యాసకులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, మహిపాల్ రెడ్డి, పద్మ, సింహాచలం, సురేష్, శంకర్ పటేల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, బాల నాగరాజు, వెంకట్, మంజుల, రేవతి, రమ్య, లీలావతి, చైత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్




వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక సూచనలు చేశారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, ఆ వివరాలను సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం వేరే శాఖ పరిధికి చెందినదైతే, తక్షణం ఆ శాఖకు బదిలీ చేయాలని సూచించారు. ఒకవేళ నిబంధనల ప్రకారం ఏదైనా సమస్యను పరిష్కరించడం సాధ్యపడకపోతే, ఏ కారణం చేత తిరస్కరించాల్సి వచ్చిందో ఫిర్యాదుదారునికి స్పష్టంగా తెలపాలని, అంతేకాని దరఖాస్తులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకూడదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కార్యాలయం, జిల్లా మంత్రుల నుంచి వచ్చిన పెండింగ్ అర్జీలను కూడా వెంటనే పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 18 దరఖాస్తులు రాగా, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 1 దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రామ్‌రెడ్డి, జెడ్పీ సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలకు చెక్... రూ.27 లక్షలు మంజూరు...

- ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో

11 ప్రాంతాల్లో అత్యవసర పనులకు కలెక్టర్ ఆమోదం

- గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా మెరుగునకు ప్రత్యేక చర్యలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 09 (విజన్ ఆంధ్ర):వనపర్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన కృషితో నియోజకవర్గ పరిధిలోని 11 గ్రామాలు, తండాల్లో అత్యవసర తాగునీటి సరఫరా పనుల నిమిత్తం రూ.27 లక్షల నిధులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటడం, మోటార్లు కాలిపోవడం, పైపులైన్లు దెబ్బతినడం వల్ల తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందిని గుర్తించిన ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఎస్ఎస్‌బీఎం(జీ) నిధుల ద్వారా అత్యవసర పనులు చేపట్టేందుకు అనుమతులు లభించాయి. దత్తాయపల్లి పాత మోటార్, పైపులైన్ మరమ్మతులకు రూ.4.50 లక్షలు. నాచహళ్లి తండా మోటార్, పైపులైన్ మరమ్మతులు, బోర్‌వెల్ డీపెనింగ్ పనులకు రూ.2 లక్షలు. పెద్ద తండా మోటార్, పైపులైన్ మరమ్మతులు, బోర్‌వెల్ ఫ్లషింగ్, డీపెనింగ్ పనులకు రూ.2 లక్షలు.తూర్పు తండా (మార్కెట్ యార్డు) దెబ్బతిన్న పైపులైన్ మార్పిడికి రూ.5 లక్షలు.పామిరెడ్డిపల్లి దెబ్బతిన్న పైపులైన్ మరమ్మతులకు రూ.2 లక్షలు.కిష్ట్య తండా పాత మోటార్ మార్పిడికి రూ.76 వేలు.నాగులకుంట తండా పాత మోటార్ మార్పిడికి రూ.79 వేలు. అల్లమాయిపల్లి దెబ్బతిన్న పైపులైన్ మార్పిడికి రూ.4 లక్షలు.షాకాపూర్ పైపులైన్, మోటార్ మార్పిడికి రూ.3.50 లక్షలు.గొల్లపల్లి పాత మోటార్ మార్పిడికి రూ.1.50 లక్షలు.(మొత్తం 11 ప్రాంతాల్లో రూ.27 లక్షలతో అత్యవసర పనులు చేపట్టనున్నారు) తాగునీటి కొరత నివారణ చర్యల కోసం ఎస్ఎస్‌బీఎం(జీ) నిధుల నుంచి రూ.1 కోటి కేటాయింపులు జరగగా, అందులో భాగంగా తొలి విడతగా వనపర్తి జిల్లాలో రూ.27 లక్షల పనులకు పరిపాలనా అనుమతులు దక్కాయి. ఈ పనులు పూర్తయితే ఆయా గ్రామాలు, తండాల్లో తాగునీటి సరఫరా మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి.వేసవి కాలంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించి సహకరిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

కేటాయింపు భూముల ఆక్రమణ.. నకిలీ పట్టాలతో లబ్ధి..!



మిగిలిన 45 ఎకరాల్లోనూ నకిలీ పట్టాలు

ములుగు వెంకటాపూర్ నవంబర్ 09;విజన్ ఆంధ్ర ప్రతినిధి. : జవహర్ నగర్ శివారులోని కేటాయింపు భూములను ఆక్రమించి, కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లతో నకిలీ పట్టాలు పొంది లబ్ధి పొందుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేతి సతీష్ యాదవ్ సోమవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.

50 ఎకరాల్లో ఆక్రమణ


జవహర్ నగర్ శివారులో 368, 341, 441 సర్వే సంఖ్యలలోని సుమారు 50 ఎకరాల కేటాయింపు భూమిని ములుగు మండలం జంగాలపల్లికి చెందిన ఓ వ్యక్తి గత కొన్నేళ్ల క్రితం ఆక్రమించాడని సతీష్ ఆరోపించారు. ఆక్రమించిన భూమికి నకిలీ పట్టాలు పొంది, ఇతరుల పేర్లతో పట్టాలు మార్చి రైతుబంధు, బ్యాంకు రుణాలు పొందుతున్నారని తెలిపారు.

అప్పట్లో విచారణ - కొంత భూమి స్వాధీనం

ఈ కేటాయింపు భూముల ఆక్రమణ వ్యవహారంపై అప్పట్లో పలు వార్తా కథనాలు రావడంతో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా సంయుక్త పాలనాధికారి వాకాటి కరుణ స్పందించి, జవహర్ నగర్ భూములపై పరిశీలన చేపట్టారని సతీష్ గుర్తుచేశారు. ఆ విచారణలో అసలు విషయం వెలుగులోకి రావడంతో సదరు వ్యక్తి ఆక్రమించిన భూమిలో నుంచి అతని పేరు మీద ఉన్న కొంత భూమిని అప్పట్లోనే అధికారులు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు.

అయినప్పటికీ మిగిలిన 45 ఎకరాల భూమిని ఆ వ్యక్తి తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరు మీద నకిలీ పట్టాలు పొంది ఉంచాడని ఆరోపించారు. ఆ భూమిపై రైతుబంధు తీసుకోవడంతో పాటు, బ్యాంకుల్లో భూమి హక్కు పుస్తకాలు తాకట్టు పెట్టి రుణం సైతం పొందినట్లు తెలిపారు. అక్రమంగా పట్టాలు చేసుకుని కేటాయింపు భూమితో లబ్ధి పొందుతున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సదరు సర్వే సంఖ్యలలో విచారణ చేపట్టి, కేటాయింపు భూమిని ఆక్రమించుకుని లబ్ధి పొందుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవడంతో పాటు, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అధికారులను కోరారు. ఈ సారైనా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి, ఇతరుల పేర్లతో ఉన్న పట్టాలను రద్దు చేసి, కేటాయింపు భూమిని స్వాధీనం చేసుకుంటారా ? లేక కాలయాపన చేస్తారా ? అనేది వేచి చూడాల్సిందేనని పలువురు చర్చించుకుంటున్నారు.

ప్రజావాణికి 59 ఫిర్యాదులు



నిజామాబాద్, నవంబర్ 09 :(విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 59 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ



శేరిలింగంపల్లి.నవంబర్ 9: (విజన్ ఆంధ్ర) : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుండి వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.శేరిలింగంపల్లి సర్కిల్ లో 8 మియాపూర్ సర్కిల్ లో 5 అమీన్పూర్ సర్కిల్ లో 3 నర్సింగ్ సర్కిల్లో 5పటాన్చెరు సర్కిల్ లో 2 జోనల్ కార్యాలయంలో 6 వినతులను స్వీకరించారు ప్రజల సమస్యలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా పారదర్శక పాలన అందించడమే మా లక్ష్యమని ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టం చేస్తున్నామని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు

సహకార సంఘ అధ్యక్ష పదవి విద్యావంతులకే ఇవ్వాలి - కోడెల నరేష్



ములుగుమంగపేట నవంబర్ 09; విజన్ ఆంధ్ర ప్రతినిధి : సహకార సంఘాల ప్రక్షాళన కోసం జ్వాలా సేవా సంస్థ అధ్యక్షుడు కోడెల నరేష్ గళం విప్పారు. సహకార సంఘ అధ్యక్ష పదవిని కేవలం చదువుకున్న విద్యావంతులకే కేటాయించాలని ఆయన స్పష్టం చేశారు.

గతంలో జరిగిన అభివృద్ధే కావాలి

గతంలో సహకార సంఘ పాలకవర్గం ఆధ్వర్యంలో అభివృద్ధి బాగా జరిగిందని రైతులు, మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని నరేష్ గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అలాంటి అభివృద్ధే కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు

గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జరిగిన భారీ అవకతవకలను గుర్తుచేస్తూ, ఇప్పటికైనా వ్యక్తిగత వ్యక్తులకు కొనుగోలు కేంద్రాలు అప్పగించకుండా సహకార సంఘాలకు గానీ, లేదా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంఘాలకు గానీ కేంద్రాలు కేటాయించాలని నరేష్ కోరారు.

కనీసం పదో తరగతి చదివిన వారికే పదవి

కనీసం పదవ తరగతి చదువుకున్న వారికే అధ్యక్ష పదవిని ఇస్తేనే బాధ్యతాయుతంగా ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. కొనుగోలు కేంద్రాల పేరుతో బియ్యం మిల్లు యజమానులతో కుమ్మక్కై ఏటా కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకునే దిక్కే కరువయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హత గలవారికే పదవులు కట్టబెట్టాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

గోవా ఇనుప మనిషి పోటీలో విజేతగా నిలిచిన నిఖిల్ కుమార్ కు ఘన సన్మానం



ములుగు నవంబర్ 09, విజన్ ఆంధ్ర ప్రతినిధి : భారతదేశంలోనే అత్యంత కఠినమైన క్రీడా పోటీగా గుర్తింపు పొందిన గోవా ఐరన్ మ్యాన్ 70.3 పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పోటీని విజయవంతంగా పూర్తి చేసిన రాయినిగూడెం వాసి వజ్జ నిఖిల్ కుమార్ ను ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు.

30 దేశాల క్రీడాకారులతో పోటీ

గోవా వేదికగా నిర్వహించిన ఈ అంతర్జాతీయ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 30 దేశాల నుంచి ఎంతోమంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలో భాగంగా ఈత, సైకిల్ తొక్కడం, పరుగు వంటి కఠినమైన సవాళ్లను పూర్తి ఏకాగ్రత, పట్టుదలతో అధిగమించి నిఖిల్ కుమార్ పోటీని పూర్తి చేసి విజేతగా నిలవడం గర్వకారణమని సంఘం ప్రతినిధులు కొనియాడారు.


ఆదివాసీ సమాజానికి ప్రత్యేక గుర్తింపు

రాయినిగూడెం గ్రామానికి చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయి వేదికపై ప్రతిభ చూపి తమ ప్రాంతానికి, ఆదివాసీ సమాజానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని హర్షం వ్యక్తం చేశారు.

యూరప్ పోటీలకు శుభాకాంక్షలు

ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, నిఖిల్ కుమార్ సాధించిన ఈ విజయం ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. త్వరలో యూరప్ లో జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మక పూర్తి ఐరన్ మ్యాన్ పోటీలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న నిఖిల్ కుమార్ కు సంఘం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ కూడా మంచి ప్రతిభ కనబరిచి దేశానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు మంకిడి రవి, ప్రధాన కార్యదర్శి అన్నవరం రవికాంత్ తదితర క్రీడాభిమానులు పాల్గొని నిఖిల్ కుమార్ ను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

బనదేశ్వర దేవాలయంలో అమావాస్య పూజలు



నారాయణపేట ,నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా సమీపంలోని కర్ణాటక రాష్ట్రం లోని బనదేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం దీపావళి అమావాస్య పూజలు వైభవం గా నిర్వహించారు.ఈసందర్భంగా స్వామి వారికి సుప్రభాతం రుద్రాభిషేకం అష్టోత్తరపూజలు బిళ్వార్చన మహా అలంకరణ శాశ్విత రుద్రాభిషేకం నైవేద్యం మహా మంగళహారతి సర్వదర్శనం అనంతరం భక్తులకు అన్నప్రసదవితరణ చేశారు భక్తులు మహిళలు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా ప్రతి అమావాస్యకు తెలంగాణ రాష్ట్రంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని తమ తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు.

శ్రీశ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



కె.టి దొడ్డి నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కె.టి దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ పాగుంట వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (బ్రహ్మోత్సవాలు (జాతర) సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి స్వామి వారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించారు. దేవాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మోత్సవాలు సందర్భంగా కళ్యాణ మహోత్సవం వేడుకలో పాల్గొని స్వామివారిని, శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకున్నారు.ఎమ్మెల్యే ని ఆలయ ఈఓ, స్థానిక గ్రామ సర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గద్వాల నియోజకవర్గం ప్రజలందరికి దీపావళి, పాగుంట జాతర శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (పాగుంట జాతర) ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలి.జాతరకు వచ్చే వివిధ ప్రాంతాల లోని భక్తులకు, ప్రజలకు అన్ని వసతులను కల్పించాలి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి లాంటి అవాంఛిత సంఘటన జరగకుండా బ్రహ్మోత్సవాలు జాతరను విజయవంతంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు, ఈవో, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి..

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 28 ఫిర్యాదులు స్వీకరించామని అన్నారు. మండల, డివిజన్ స్థాయి ప్రజావాణి ఫిర్యాదులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ చేస్తుండడంతో సంబంధిత అధికారులు అలసత్వం వహించకుండా పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.

యుఏఈలో నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు..

- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి..


- జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి

గద్వాల నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో) : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టాంకమ్) ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ)లో నిర్మాణ రంగానికి సంబంధించి నిరుద్యోగ యువతకు పలు విదేశీ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలలో భాగంగా జనరల్ హెల్పర్స్‌కు నెలకు ఏఈడి 1,050 (సుమారు రూ.27,080), షట్టరింగ్ కార్పెంటర్స్,స్టీల్ ఫిక్సర్స్, మేసన్స్ ఉద్యోగాలకు నెలకు ఏఈడి 1,350 (సుమారు రూ.34,830) వేతనం అందించనున్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విమాన టికెట్,వసతి,రోజుకు మూడు పూటల భోజనం,రవాణా సౌకర్యంతో పాటు నిబంధనల ప్రకారం అదనపు బోనస్ కూడా కల్పించనున్నట్లు తెలిపారు.ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 22 నుంచి 42 సంవత్సరాల మధ్య ఉండాలని,జనరల్ హెల్పర్స్ ఉద్యోగాలకు ఎలాంటి స్కిల్ టెస్ట్ అవసరం లేదని,ఉద్యోగ ఒప్పంద కాలం రెండు సంవత్సరాలని వివరించారు.విదేశాల్లో ఉద్యోగం చేయాలనే ఆసక్తి,అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు.హ్ట్జుం://టశీఈఎం.స్త్రశ్రీవ/జుజుఖ1ఖ్టుూజూఎజుచీ7ూ7 లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలు, సహాయం కోసం 08035524946 నంబర్‌కు కాల్ చేయడం లేదా మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ప్రశాంతి కోరారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు.

- ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలి

- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 9, (విజన్ ఆంధ్ర): జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు తక్షణమే స్పందించాలని, పరిష్కారంలో జాప్యం చేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 26 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇతర శాఖలకు సంబంధించి 7 దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి అధికారుల ప్రత్యేక దృష్టి సారించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9 (విజన్ ఆంధ్ర)ప్రజావాణి లాగిన్లోని దరఖాస్తులన్నింటినీకి నిబంధనల ప్రకారం తగిన సమాధానాలు పంపేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు తో కలిసి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సంబంధ, ఇతర సమస్యలపై జిల్లా స్థాయిలో 11, మండల స్థాయిలో 9 దరఖాస్తులు రావడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, తక్షణమే వాటిని క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ఎక్కడా ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అలాగే నిర్దేశిత లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం యథావిధిగా, సకాలంలో పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలికల, బాలుర హాస్టళ్లలో మెనూ అమలు, రికార్డుల నిర్వహణ, మౌలిక వసతులపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా భోజన వసతులు, ఇతర అంశాలపై ఫిర్యాదులు వచ్చినందున ప్రత్యేక కాంప్లెక్సులు, హాస్టళ్లలో క్షుణ్ణంగా పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. హాస్టళ్ల తనిఖీలలో ఏవైనా లోపాలు లేదా ఇబ్బందులు గుర్తిస్తే, వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి తక్షణ విచారణ చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్ఓ స్రవంతి, డీఆర్డీఓ రవీందర్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు

బాధితుల ప్రతి సమస్య పట్ల జవాబుదారీతనంతో ఉండాలి

- సమస్యలు పరిష్కారమైనప్పుడే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది

- పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహణ

- జిల్లా వ్యాప్తంగా 18 ఫిర్యాదులను నేరుగా స్వీకరించిన జిల్లా ఎస్పీ

- సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి సూచనలులి..జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9 (విజన్ ఆంధ్ర)బాధితుల ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తూ ప్రతి సమస్య పట్ల జవాబుదారీతనంతో ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 18 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా విన్నవించారు. ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ బాధితుల సమస్యలను స్వయంగా విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం మరింత పెరుగుతాయని తెలిపారు. ప్రజలు పోలీసుల ద్వారా పరిష్కరించదగిన సమస్యలపై నిర్భయంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని లేదా నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 8712659973 వాట్సాప్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు లేని, గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను నిర్మించేందుకు యువత, ప్రజలు పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, సిబ్బంది వామన్, సునీల్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

వాయిపేట గ్రామంలో దండారి, గుస్సాడి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు

- మన ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాలి సోయం బాపూరావు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని వాయిపేట గ్రామంలో నిర్వహించిన ఆదివాసీల సంప్రదాయ పండుగ దండారి, గుస్సాడి ఉత్సవాల్లో మాజీ ఎంపీ సోయం బాపూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలను వీక్షించి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల దండారి, గుస్సాడి ఉత్సవాలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, కళలు, సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ పండుగలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆదివాసీ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందన్నారు. అలాగే గ్రామంలో రోడ్డు విద్యుత్ సమస్య ఉందని ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అందిస్తామన్నారు. కొన్ని రోజుల క్రితం గ్రామంలో నేల కొన్న సమస్య కేసు విషయం లో ఎవరు అధైర్య పడొద్దని తాను ఆదివాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎలినో ప్రభావం ఆదిలాబాద్ జిల్లా కు తీవ్రంగా ఉంటుందని ప్రతి ఒక్కరు నీటిని విద్యుత్ ను వృధా చెయ్యకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.కార్యక్రమం లో పెందూర్ శంభూ మహారాజ్, కినక శంభూ మహారాజ్, మండల కన్వీనర్ కంచం లక్ష్మణ్, డిసిసి ఉపాధ్యక్షులు మాధవ్ రావు పటేల్, మండల సర్పంచ్ ల సంగం అధ్యక్షులు బొడ్డు దత్తు, సుంకిడి సర్పంచ్ రాథోడ్ గణపత్,సాంపెల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, వాయిపేట ఉప సర్పంచ్ అవినాష్, లక్ష్మీపూర్ సర్పంచ్ కుంరం దీపక్, ఉప సర్పంచ్ లు తోకల రాజు, భీంరావ్,రాజ్ గోండ్ మండల అధ్యక్షులు యాదవ్ రావు, మాజీ అధ్యక్షులు ఇమామ్, డైరెక్టర్ లు పూర్కా జగన్, దుర్వ ఆనంద్, పోయాం భారీకరావు, కిషన్ పటేల్, వసంత్ రావు, మెస్రం నగేష్, జల్లు, గంగారాం, జల్పత్,దేవరీ, పటేల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కొత్త చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

- పెండింగ్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి


- ఎంపీడీఓలక అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు జారీ



కామారెడ్డి బ్యూరో నవంబర్ 9(విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కొత్త చేయూత పింఛన్ల మంజూరుకు సంబంధించి వివిధ అధికారుల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా కొత్త చేయూత పింఛన్లకు సంబంధించి డీపీఓ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నవంబర్ 9వ తేదీనే తప్పనిసరిగా పరిష్కరించాలని, ఎంపీడీఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నవంబర్ 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనర్హులైన ఒక్కరికి కూడా పింఛను మంజూరు చేయరాదని, అదే సమయంలో అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడు కూడా పింఛను పొందే అవకాశాన్ని కోల్పోకూడదని తెలిపారు. ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాలు, అర్హత నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. నిజంగా అర్హత కలిగి ఉండి, సదరం ధ్రువీకరణ పత్రం వంటి తప్పనిసరి పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో మాత్రమే సంబంధిత దరఖాస్తులను ఎంపీడీఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉంచాలని సూచించారు. మిగిలిన అన్ని దరఖాస్తులను అర్హత, అనర్హత ఆధారంగా వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్దేశించిన గడువులోగా పెండింగ్ దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేసే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఎంపీడీఓలకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విబి - జి రాంజీ పథకం పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు పనులు కల్పించాలి



కామారెడ్డి బ్యూరో నవంబర్ 9(విజన్ ఆంధ్ర) : నవంబర్ 10లోగా నిర్దేశిత పనుల అంచనాలు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విబి – జి రాంజీ పథకం అమలులో భాగంగా జిల్లాలో కూలీలకు పెద్దఎత్తున ఉపాధి పనులు కల్పించడంతో పాటు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాల రూపకల్పనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలను సమీకరించి ఉపాధి పనులు కల్పించేలా ఎంపీడీఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు నిరంతరంగా పనులు అందుబాటులో ఉండేలా గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో మేట్లు, క్షేత్ర సహాయకుల వివరాలను తప్పనిసరిగా గ్రామ పంచాయతీ స్థాయి సిబ్బంది జాబితాలో నమోదు చేయాలని, సంబంధిత మొబైల్ నంబర్ల నమోదును కార్యక్రమ అధికారి ప్రవేశంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మొబైల్ నంబర్లు నమోదై, సిబ్బంది వివరాలు నమోదు కాని సందర్భాల్లో ముందుగా పాత నమోదును తొలగించి, సిబ్బంది వివరాలను నమోదు చేసిన అనంతరం తిరిగి మొబైల్ నంబర్ల నమోదును పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాకు సంబంధించిన 1,800 చిన్న నీటిపారుదల చెరువులు, కాలువల పనుల జాబితా అందుబాటులో ఉందని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అంచనాలు రూపొందించాలని తెలిపారు. అవసరమైన పరిపాలనా అనుమతులు పొందిన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అన్ని ఇందిరమ్మ ఇళ్లు, మ్యాజిక్ సోక్ పిట్స్, మహిళా సంఘాల గ్రామ సమాఖ్య భవనాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన అంచనాలను నవంబర్ 10వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. పథకం లక్ష్యాల సాధనలో భాగంగా కూలీల సమీకరణ, సిబ్బంది వివరాల నమోదు, అభివృద్ధి పనుల అంచనాల రూపకల్పన, పనుల ప్రారంభంపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

హకీంపేటరైతుమేళాకు భారీగా తరలి వెళ్లిన రైతులు



ఊట్కూర్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) : హకీంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మేళాకు ఊట్కూర్ మండలం నుంచి రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు డి. యగ్నేశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరం మహేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొక్కు లింగం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు రైతులను మేళాకు తరలించారు. రైతులకు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే రైతు మేళా ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. రైతులను తరలించేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి, ఏపిఎం హరి నారాయణ ఆయా గ్రామాల ఏఈవోలు మహిళా సంఘం సభ్యులు రైతులను తరలించారు.

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి..

- విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ...




ఆసిఫాబాద్ జిల్లా, నవంబర్ 9:(విజన్ ఆంధ్ర) : కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని మోడీ బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పదో తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై, రానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతిరోజూ నిర్ణీత సమయం కేటాయించి చదవాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించడంతో పాటు పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు తరగతులు నిర్వహిస్తూ మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమదాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

11న విద్యావేత్తలకు 'మౌలానా ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డులు-26'



హైదరాబాద్, నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) : జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన ఇద్దరు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ షేక్ యాసర్ ఐమాన్, మిత్ర జాన్ బునియాన్‌లకు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డ్–2026 ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ మేధావుల పురం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. లెర్నర్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ షేక్ యాసర్ ఐమాన్, గాంధీనగర్‌లోని సెయింట్ పాల్స్ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మిత్ర జాన్ బునియాన్ గత 25 సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 11న ఉదయం 11 గంటలకు మాసాబ్ ట్యాంక్‌లోని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేయనున్నారు.

రూ.2 లక్షల లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన ఎస్సై:



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 9(విజన్ ఆంధ్ర బ్యూరో): కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన భూ మోసం, 498ఏ కేసుల్లో నిందితుడిగా ఉన్న ఒక వ్యక్తి వద్ద ఈ కేసుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేసేందుకు రూ.2 లక్షలు ఇవ్వాలని ఎస్ఐ శ్రీనివాస్ డిమాండ్ చేశారని ఆరోపించారు. ఎస్ఐ వేధింపులు తాళలేక.. ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు. పథకం ప్రకారం.. కీసరలోని శిల్పా లేఔట్‌లో రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా ఎస్ఐ శ్రీనివాస్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-09(విజన్ ఆంధ్ర) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన మేరుగు లచ్చయ్య సర్వే నెంబర్లు 316/ఈ లో 26 గుంటల భూమి, సర్వేనెంబర్ 430లో 6గుంటల భూమి, సర్వే నెంబర్ 434/A లో 6గుంటల భూమి పాసు పుస్తకంలో నమోదు చేయాలని కొరకు దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ పాలకుర్తి కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కర్రే భాగ్యలక్ష్మి తనకు గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ అమలు కావడంలేదని దరఖాస్తు చేసుకోగా ఓదెల ఎంపీడీవోకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలిగేడు మండలం లోకాపేట గ్రామానికి చెందిన పాపని అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హోసింగ్ కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన 81 ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతి 9 నవంబర్ (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను రికార్డు చేయాలని జిల్లా కలెక్టర్ కే హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలనుండి వివిధ సమస్యలపై 81 దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలు వివిధ శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి వస్తారని ఆయా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడమే కాకుండా ప్రతి దరఖాస్తులు కూడా ఖచ్చితంగా నమోదు చేసి భద్రపరచాలని అన్నారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించి మండల స్థాయి మరియు డివిజన్ స్థాయిలలో నిర్వహించే ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను కూడా హాయ్ శాఖల జిల్లా అధికారులు త్వరగా పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో,సూపరింటిండెడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 09 నవంబర్ (విజన్ ఆంధ్ర) : ఈనెల 19న తేదీన జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభా ప్రాంగణానికి సంబంధించిన అనువైన స్థలాలను సోమవారం జిల్లా కలెక్టర్ కే హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆయుష్ వైద్య ఆసుపత్రి బైపాస్ రోడ్ కి మధ్యభాగంలో గల స్థలాన్ని, పాత ఎల్లంకి ఇంజినీరింగ్ కళాశాల మైదానం, బూరుగుపల్లి నుండి చిన్న గుండవెల్లి వెళ్ళే మార్గం వెంబడి కుడివైపున, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, పాత పుల్లూరు రోడ్ బైపాస్ కి అనుకోని ఉన్న మైదానం, నాగదేవత గుడి చౌరస్తా కి ఎడమ పక్కన, ఆధునిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం పక్కన రోడ్ కి అనుకోని ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పర్యటన సందర్భంగా నిర్వహించు భారీ బహిరంగ సభకి, వాహనాల పార్కింగ్, విఐపి పార్కింగ్, పలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకుశంకుస్థాపనలు, హెలిపాడ్ ఇలా ఇతరత్రా కార్యక్రమాలకు సంబంధించి ఇందులో అనువైన స్థలాలను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు పెద్ద మొత్తంలో జనాలు అధికారులు ప్రజాప్రతినిధులు హాజరవుతారని పోలీస్ రెవెన్యూ అధికారుల సమక్షంలో ఒక మంచి స్థలాన్ని ఎంపిక చేసి అందులో సభకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సిద్దిపేట ఆర్డిఓ సదానందం, త్రీ టౌన్ సీఐ, తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

దీపావళి టపాసుల ప్రమాదాలు 32 మందికి కంటి గాయాలు.!



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో): దీపావళి వేడుకల్లో టపాసులు పేల్చే సమయంలో జరిగిన ప్రమాదాల కారణంగా 32 మంది కంటి గాయాలతో మెహదీపట్నంలోని ప్రభుత్వ సరోజినీదేవి కంటి ఆసుపత్రిని ఆశ్రయించారు. వీరిలో నలుగురు చిన్నారులు, ఇద్దరు పెద్దలు కలిపి మొత్తం ఆరుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో 26 మందికి వైద్యులు మందులు అందించి, తదుపరి పరీక్షల కోసం రావాలని సూచించారు. ఈ ప్రమాదాల్లో ఒక బాధితుడు కుడి కంటిలో పూర్తిగా చూపు కోల్పోయినట్లు ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ ఇబ్రహీం మాట్లాడుతూ, మరిన్ని కేసులు వచ్చినా చికిత్స అందించేందుకు ఆసుపత్రి సిద్ధంగా ఉందని తెలిపారు. టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్య సూచన: వెలిగించిన టపాసులను చేతుల్లో పట్టుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి. చిన్నారులతో టపాసులు కాల్చించేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. సరదా కోసం చేసే చిన్న నిర్లక్ష్యం.. జీవితాంతం చీకటిని మిగల్చకూడదు.

దీపావళి జరుపుకున్న ఎస్పి దంపతులు



నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) : దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సతీమణి ప్రీతి, కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో దీపావళి పండుగ ను ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా దీపాలు వెలిగించి, టపాసు లు కాల్చారు, సిబ్బందికి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ దీపావళి నీ చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరు పుకునే పండుగ ప్రతి ఒక్కరీ ఇంట్లోకి నూతన వెలుగులు తీసుకొచ్చే పండుగ, అంద రూ ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినం అన్నారు.ఈ రోజున ప్రజలంతా సుఖ సంతో షలతో ఉండాలని ఆకాంక్షించారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపిన 578 మందిపై కేసులు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో): నగరంలో రహదారి భద్రతను పటిష్టం చేసే లక్ష్యంతో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 578 మంది పట్టుబడ్డారు. నవంబర్ 6, 7,8, తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. పట్టుబడిన వారిలో 495 మంది ద్విచక్ర వాహనదారులు, 28 మంది త్రిచక్ర వాహనదారులు, 55 మంది నాలుగు చక్రాల వాహనాలు, ఇతర భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు.

బీఏసీ స్థాయిల వారీగా కేసుల వివరాలు:
- 3050 ఎంజీ: 115 కేసులు
- 51100 ఎంజీ: 257 కేసులు
- 101150 ఎంజీ: 111 కేసులు
- 151200 ఎంజీ: 52 కేసులు
- 201250 ఎంజీ: 27 కేసులు
- 251300 ఎంజీ: 11 కేసులు
- 300 ఎంజీకి పైగా: 5 కేసులు

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సంయుక్త పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల పిలుపు: మద్యం తాగి వాహనం నడపవద్దు.. మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలనూ కాపాడండి!

బేగంబజార్‌లో భారీ జూద శిబిరంపై గోషామహల్ పోలీసుల దాడి

- 16 మంది అరెస్ట్.. మరో 12 మంది పరారీ
- రూ.23,800 నగదు, పేకాట ముక్కలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో): నగరంలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న జూద స్థావరాలపై గోషామహల్ పోలీసులు మెరుపు దాడి చేసి భారీ జూద ముఠా గుట్టురట్టు చేశారు. కామన్ గేమింగ్ హౌస్ నిర్వహిస్తూ పేకాట ఆడుతున్న 16 మంది నిందితులను అరెస్ట్ చేయగా, మరో 12 మంది నిందితులు పరారీలో ఉన్నారు.

కేసు వివరాలు:
గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంబజార్, ఫిష్ మార్కెట్ వద్ద ఉన్న 'ధనలక్ష్మి ఫిష్ గోదాం'లో చట్టవిరుద్ధంగా "అందర్-బాహర్", "తీన్ పత్తి" పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీని ఆధారంగా 08.11.2026 నాడు అర్ధరాత్రి 00:20 గంటల సమయంలో గోషామహల్ పోలీసులు దాడి నిర్వహించారు. రెండు పక్క పక్క గదుల్లో డబ్బులతో పేకాట ఆడుతున్న 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్: 419/2026, సెక్షన్ 3 & 4 తెలంగాణ గేమింగ్ యాక్ట్ మరియు 112(2) బి.ఎన్.ఎస్ కింద కేసులు నమోదు చేశారు.

అరెస్టయిన నిందితుల వివరాలు (ఏ-1 నుండి ఏ-16): గుల్షన్ సింగ్ (ఏ-1), తండ్రి: దివంగత లక్ష్మణ్ సింగ్, నివాసం: జిన్సీ చౌరస్తా, మచిలీపురా, హైదరాబాద్. అంకిత్ సింగ్ (ఏ-2), తండ్రి: ప్రహ్లాద్ సింగ్, నివాసం: జిన్సీ చౌరస్తా, హైదరాబాద్. విజయ్ రాజ్ సింగ్ (ఏ-3), తండ్రి: గణేష్ సింగ్, నివాసం: సీతారాంబాగ్, అఫ్ఘాపురా, హైదరాబాద్. వికాస్ బిరాదార్ (ఏ-4), తండ్రి: వినోద్ బిరాదార్, నివాసం: బేగంబజార్ ఛత్రి, హైదరాబాద్. గాడేకర్ అనిల్ (ఏ-5), తండ్రి: గోపాల్, నివాసం: జిన్సీ చౌరస్తా, హైదరాబాద్. అక్షిత్ సింగ్ (ఏ-6), తండ్రి: రామ్ సింగ్, నివాసం: జిన్సీ చౌరస్తా, బేగంబజార్, హైదరాబాద్. అంకిత్ (ఏ-7), తండ్రి: భిషంబ, నివాసం: జిన్సీ చౌరస్తా, హైదరాబాద్. కరణ్ సోంకర్ (ఏ-8), తండ్రి: మతా దీప్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్. హరి ఓం (ఏ-9), తండ్రి: బాబు లాల్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్. ప్రీతమ్ (ఏ-10), తండ్రి: రామ్ నారాయణ్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్ (స్వస్థలం: ఫతేపూర్, ఉత్తర ప్రదేశ్). మనీష్ (ఏ-11), తండ్రి: పతాల్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్ (స్వస్థలం: హాజీపూర్‌గాం, ఉత్తర ప్రదేశ్). భాను (ఏ-12), తండ్రి: జియాలాల్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్ (స్వస్థలం: ఫతేపూర్, ఉత్తర ప్రదేశ్). ప్రకాష్ (ఏ-13), తండ్రి: రామ్ మిలన్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్ (స్వస్థలం: హాజీపూర్‌గాం, ఉత్తర ప్రదేశ్). అంకిత్ కుమార్ (ఏ-14), తండ్రి: కాంచన్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్ (స్వస్థలం: కాన్పూర్, ఉత్తర ప్రదేశ్). సందీప్ నిషాగ్ (ఏ-15), తండ్రి: బాబు నిషాగ్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్ (స్వస్థలం: కాన్పూర్, ఉత్తర ప్రదేశ్). ప్రేమ్ శంకర్ (ఏ-16), తండ్రి: గోవర్ధన్, నివాసం: ఫిష్ మార్కెట్, బేగంబజార్, హైదరాబాద్ (స్వస్థలం: కాన్పూర్, ఉత్తర ప్రదేశ్).

పరారీలో ఉన్న నిందితులు : ఏ-17 నుండి ఏ-28): అడప్ప (ఏ-17), అర్జున్ సింగ్ (ఏ-18), అభిషేక్ (ఏ-19), అజయ్ (ఏ-20), దినేష్ (ఏ-21), మిథున్ (ఏ-22), అశుతోష్ (ఏ-23), ధీరజ్ (ఏ-24), కార్తీక్ సింగ్ (ఏ-25), వికాస్ సింగ్ (ఏ-26), విశాల్ సింగ్ (ఏ-27), అర్జున్ సింగ్ (ఏ-28). స్వాధీనం చేసుకున్న సొత్తు: పంచుల సమక్షంలో దాడి జరిపి ఈ క్రింది సొత్తును పోలీసులు జప్తు చేశారు: పందెం రాయడానికి ఉపయోగిస్తున్న నగదు: రూ. 23,800/- పేకాట ముక్కల సెట్లు: 3 ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ మొబైల్ (ఏ-1 వద్ద నుండి) వివో మొబైల్ ఫోన్ (ఏ-3 వద్ద నుండి) వివో వి 29వ మొబైల్ ఫోన్ (ఏ-4 వద్ద నుండి) వివో వి 27 మొబైల్ ఫోన్ (ఏ-5 వద్ద నుండి) పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశామని, త్వరితగతిన విచారణ పూర్తి చేస్తామని గోషామహల్ పోలీసులు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు మరియు ప్రజా భద్రతకు హైదరాబాద్ నగర పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా విజ్ఞప్తి:
ఎవరూ కూడా చట్టవిరుద్ధమైన జూద కార్యకలాపాలను నిర్వహించడం, ప్రోత్సహించడం లేదా వాటిలో పాల్గొనడం వంటివి చేయకూడదని గోషామహల్ పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. అలాగే వ్యాపార సమూహాలు, వాణిజ్య సముదాయాల యజమానులు తమ ప్రాంతాలను ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు అనుమతించవద్దని స్పష్టం చేశారు. అక్రమ జూదానికి పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయి. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, అక్రమ జూదం లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా 100/112 నంబర్లకు గానీ సమాచారం అందించాలని కోరారు.

ఇందిరమ్మ ఇంటిలో దీపావళి సంబరాలు

- నిరుపేదల సొంతింటి కలలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.



నారాయణపేట, నవంబర్ 9(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు నారాయణపేట మండలం పరిధిలోని జాజాపూర్ లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు సంగీత రాజు నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేస్తోందని అన్నారు. నారాయణపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రత్యేక కృషితో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతూ, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని పేర్కొన్నారు.సొంతింటి కల నెరవేరిన ప్రతి పేద కుటుంబానికి ఈ దీపావళి మరింత ప్రత్యేకమైనదని, ఒకప్పుడు సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలు నేడు తమ సొంత గడపలో దీపాలు వెలిగించుకోవడం ఎంతో ఆనందదాయకమని అని అన్నారు. ఇది కేవలం దీపావళి వేడుక మాత్రమే కాదని, పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతీకని అభివర్ణించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద కుటుంబాల్లో ఆత్మవిశ్వాసాన్ని, భరోసాను నింపుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్ కుమార్,సీనియర్ నాయకులు కోల నర్సిములు ,బొంబాయి రాములు,నీలి రాములు, బలగారి నారాయణ,గుడిసె వెంకట ప్ప,అలిశెర్,రాజేందర్ గౌడ్,కుమ్మరి నారా యణ , చెనప్ప,నసిర్,శ్రీధర్, రవి ,చంద్రప్ప, రఫీ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ....



అసిఫాబాద్ నవంబర్ 9,(విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండలం డాబా గ్రామానికి చెందిన కొమురం కిశహద్రి తాను 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న పోడభూమిని తన పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలోని సింగారావుపేట గ్రామ ప్రజలు తమ గ్రామానికి శాశ్వత రహదారిని నిర్మించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం కొత్త సార్సాల గ్రామానికి చెందిన రైతులు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం బూరు గూడ గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలో పాఠశాల ఎదురుగా గల బెల్ట్ షాపును తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాని మండలం మంగి పంచాయతీ పరిధిలోని శ్రీరాంపూర్ గూడ కు చెందిన మడావి రోజా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన సాగాల చిన్నుబాయి గ్రామ శివారులో గతంలో తన కుమారుడి పేరిట గల పట్టా భూమిని తన పేరిట విరాట్ పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ప్రశాంతం



దోమకొండ నవంబర్ 9 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి ఎలాంటి ఫిర్యాదులు అందలేవని ఎంపీడీవో మధురిమ తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ స్వప్న, ఎంపీ ఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఐఎంఏ బృందం



కామారెడ్డి బ్యూరో నవంబర్ 9 (తర్వాత విజన్ ఆంధ్ర) కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఇండియన్ అసోసియేషన్ అసోసియేషన్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వికాస తరంగిణి ఆధ్వర్యంలో 355 వ అన్నప్రసాద వితరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహబూబాబాద్ మార్వాడి బజార్లో అన్నదాన వితరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. జై శ్రీమన్నారాయణ జై జై శ్రీమన్నారాయణ శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో వికాస తరంగిణి మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిత్యం రద్దీగా ఉండే మార్వాడి బజారులోగల ఓం నారాయణ లోయ, రాజకుమారి గారి గృహము ముందు ఏకధాటిగా నిరంతరాయంగా ప్రతి అమావాస్య రోజు ఈరోజు అమావాస్యతో 355వ అమావాస్య పూర్తి అవుతుందని సంతోషం వ్యక్తపరిచారు ఈరోజు అమావాస్య అన్న ప్రసాద వితరణకు ఒక ప్రత్యేకత ఉందని ఈరోజు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి గారి70 తిరు నక్షత్రము అనగా(70 వ జన్మదినముఅని సంతోషం వ్యక్తపరిచారు సుమారు450, నుండి500 మంది బాటసారులు , మహబూబాబాద్ పట్టణమునకు వారి వారి అవసరమును నిమిత్తము(పనుల నిమిత్తము) వచ్చే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తారని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అన్న ప్రసాదాన్ని స్వీకరించడం మాకు పూర్వజన్మ శు క్రుతమని ఎంతో ఆనందం కలుగుతుందని ఇట్టి అన్న ప్రసాదాన్ని వితరణ చేయడము మాకు అదృష్టంగా ఆ దేవుడు,స్వామివారుఇచ్చినవరముగా భావిస్తున్నామని అన్ని దానముల కన్నా అన్నదానమ గొప్పదని ఇట్టి అన్న ప్రసాద వితరణ నిరంతరాయంగా జరుగుతుందని కొనియాడారు ఈరోజు సుమారు450 మంది అన్నప్రసాదము స్వీకరించారని తెలియపరిచారు వికాసతరంగిణి మానుకోట జిల్లా శాఖ వారు సంతోషం వ్యక్తపరిచారు.

108 అమావాస్యల పాటు అన్నప్రసాద వితరణకు సాహితీ రాము సంకల్పం



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :09(విజన్ ఆంధ్ర) : సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో ఉన్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో 108 అమావాస్యల పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని సాహితీ హాస్పిటల్ అధినేత రాము సంకల్పించారు. ఈ సంకల్పంలో భాగంగా ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నారు. సోమవారం నాడు స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అన్నపూజ నిర్వహించారు. అంజనేయస్వామికి చందనోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.భక్తులకు అన్నదానం చేయాలనే సంకల్పంతో 108 అమావాస్యల పాటు ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు సాహితీ రాము తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని కేఆర్‌కే కాలనీ వృద్ధాశ్రమంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


- వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారితో కలిసి కేక్ కట్ చేసిన డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9)విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మధ్య నుంచి ఎదిగిన నాయకుడని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలోని పెద్దల మధ్య వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, వృద్ధుల ఆశీస్సులు, ఆప్యాయతలు సమాజానికి ఎంతో విలువైనవని తెలిపారు. వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, ప్రేమ, బాధ్యతతో వ్యవహరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ,మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గుస్సాడి, దండారీ వేడుకల్లో పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఏ ఎం సి చైర్మన్ బోరంచు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గుస్సాడి కళాకారులతో కేక్ కట్ చేసి సంబరాలు




ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గుస్సాడి, దండారీ వేడుకల్లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న డాక్టర్ నరేష్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో గుస్సాడి కళాకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులను శాలువాలతో సత్కరించారు. గుస్సాడి, దండారీ సంప్రదాయ నృత్యాలను తిలకించిన నాయకులు కళాకారులను, గ్రామస్తులను ఉత్సాహపరిచారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గుస్సాడి కళాకారులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపురావు, ఏ ఎం సి చైర్మన్ బోరంచులు మాట్లాడుతూ... గుస్సాడి, దండారీ నృత్యాలు ఆదివాసీల ప్రత్యేక సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆదివాసీ ఆచారాలు, సంప్రదాయాలు, కళలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఆదివాసీ యువత విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గుస్సాడి, దండారీ వేడుకలు నిర్వహించుకునేందుకు అవసరమైన షెడ్ల నిర్మాణంతో పాటు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఆదివాసీ కళలు, సంస్కృతికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆదివాసీ కళాకారులను ప్రోత్సహిస్తూ వారి సంప్రదాయాలకు తగిన గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్, మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మండల అధ్యక్షులు సుదర్శన్, హన్ను పటేల్, సర్పంచులు కామన్‌వార్ అశోక్ , దాసరి రమేష్, తానాజీ, మోహన్ రావు, కౌడల నారాయణ, రాజారెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ నివాసంలో బాలసదనం బాలికలతో దీపావళి సంబరాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 9 : దీపావళి పర్వదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం బాలసదనానికి చెందిన బాలికలతో దీపావళి పండుగ సంబరాలు ఘనంగా,ఆనందోత్సాహాలతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి దీపావళి సంబరాలు చేసుకున్నారు. ముందుగా పిల్లలందరితో కలిసి లక్ష్మీ పూజ నిర్వహించి హారతి అందజేశారు. తనే స్వయంగా చేసిన వంటలు, కుటుంబ సభ్యులతో తో కలిసి పులిహోర, అన్నం, కూరలు, సేమియా మరియు మిఠాయిలు పిల్లలకు దగ్గరుండి వడ్డించారు. ప్రార్థన చేసి, ప్రతి ఒక్కటి వదలకుండా తినాలని పిల్లలకు సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి టపాకాయలు కాల్చారు. కలెక్టర్ పిల్లల చేయి పట్టుకుని టపాకాయలు అంటిస్తుంటే పిల్లల ఆనందానికి అవధులు లేకుండా నవ్వులు విరజిల్లారు. టపాకాయల కాంతులు, కేరింతలు, నవ్వుల నడుమ బాలసదనం పిల్లలు ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా బాలికలకు పండుగ కానుకలు అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, జీవితంలో ఎంతటి ఒడుదుడుకులు ఎదురైనా కూడా ధైర్యంగా నిలబడి పట్టుదలతో చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. పిల్లలకు ప్రేమ, ఆప్యాయత, భద్రతతో కూడిన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పండుగలను కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్నట్లే, బాలసదనం పిల్లలతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దహనం బాధిత కుటుంబానికి అండగా నిలిచిన డీసీసీ అధ్యక్షులు . నరేష్ జాదవ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9 (విజన్ ఆంధ్ర/,)ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని తోషం తండా గ్రామంలో ఆడే శీల గోవింద్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి దగ్ధమైంది. ఈ ఘటన జరిగిన సమయంలో అదే ప్రాంతంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐజజ) అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ వెంటనే స్పందించి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వయంగా నీటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. సమయస్ఫూర్తితో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో మరింత పత్తి దగ్ధం కాకుండా కొంతమేర కాపాడగలిగారు. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న వెంటనే నరేష్ జాదవ్ బాధిత కుటుంబానికి అండగా నిలిచి, జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలకు కష్టం వస్తే ముందుండి స్పందించడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం అని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఒక జిల్లా స్థాయి నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆపద సమయంలో ప్రజల మధ్యకు వచ్చి స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్న నరేష్ జాదవ్ సేవా తత్పరత పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రజా నాయకుడు మన ఆదిలాబాద్ జిల్లాకు ఉండటం గర్వకారణమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నరేష్ జాదవ్‌లితో పాటు బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ లిమల్లెపూల సత్యనారాయణ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు లిఆసిఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం బుర్కపల్లి గ్రామంలో
ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల సంబరాలు దీపావళి వేడుకలు


ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు కుడుమేత వనిత ఇంట్లో దీపాలు వెలిగించి సంబరాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఏ ఎం సి చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం బుర్కపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సంబరాలు దీపావళి వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు కుడుమేత వనిత ఇంటికి వెళ్లి, ఆమె కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు వనిత గారిని శాలువాతో సన్మానించి, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ప్రజాపాలన కొనసాగిస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా, భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదు, పేద కుటుంబాల ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీక అని డాక్టర్ నరేష్ జాదవ్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి పేద కుటుంబం సొంతింటిలో సంతోషంగా పండుగలు జరుపుకోవాలన్నదే ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురావు , మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మండల అధ్యక్షులు సుదర్శన్, హన్ను పటేల్, సర్పంచులు కామన్‌వార్ అశోక్, దాసరి రమేష్, తానాజీ, మోహన్ రావు, కౌడల నారాయణ, రాజారెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహించిన కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య





రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 9, (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంట్లో ఘనంగా దీపావళి సంబరాలను ఆదివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యతో కలిసి మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన ఆండాలు, రాగిచెట్టు భాస్కర్ ఇళ్లలో దీపావళి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకుంటూ వారి సంతోషంలో భాగస్వాములయ్యారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తమ ఇళ్లకు వచ్చి పండుగ వేడుకల్లో పాల్గొనడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇంటి నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి సంబరాలలో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గతంలో సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతో భరోసానిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పేదల ఇళ్లలో దీపావళి సంబరాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వం వారి కుటుంబాల్లో పండుగ ఆనందాన్ని మరింత పెంచిందన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సంతోషాల్లో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొనడంతో పాటు ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసా కలిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ ఆర్డీఓ పార్థసింహారెడ్డి, పిడి హౌసింగ్ డి.చాంప్లా నాయక్, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, గ్రామ సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్టర్ మిషన్లు లీజుకు ఇస్తామని నమ్మించి వ్యక్తి కిడ్నాప్ రూ.10 లక్షలు డిమాండ్

- నలుగురు నిందితులను అరెస్టు చేసిన సీఐ నరేష్, దోమకొండ ఎస్సై ప్రభాకర్

- పాత్రికేయుల సమావేశంలో వివరాలు వివరాలు వెల్లడించిన ఎస్పీ యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి బ్యూరో నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం మహేష్ (32) వరి కోత హార్వెస్టర్ మిషన్లను లీజుకు తీసుకొని నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో కరుణాకర్ రెడ్డి అనే పేరుతో వ్యక్తి పరిచయం చేసుకొని అతని హార్వెస్టర్ మిషన్లు లీజుకు ఇస్తానని నమ్మించినాడని తేదీ 22- నవంబర్ -2026న రాత్రి మాట్లాడుదాం అని పిలిచి కారులో కిడ్నాప్ కు, మార్గమధ్యలో మరో ఇద్దరితో కలిసి బాధితుడి ముఖానికి ఉన్ని టోపీ ని మాస్క్ ల వేసి, దాడి చేసి, చంపేస్తామని బెదిరించి అతని వద్ద ఉన్న పి ఓ సి ఓ, ఎం5 జి సెల్‌ఫోన్, పర్సులోని రూ.2,500 నగదును బలవంతంగా లాక్కున్నారని నిందితుల చెర నుంచి తప్పించుకున్న బాధితుడు ఇందల్వాయి బస్‌స్టాండ్‌కు చేరుకొని తన గ్రామస్థులకు సమాచారం అందించి, అక్కడి నుండి దోమకొండకు వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు దోమకొండ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించి నట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సోమవారం ఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన వివరాలు వెల్లడించారు. ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో భిక్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, దోమకొండ ఎస్ ఐ ప్రభాకర్ సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో బాధితుడు ఇచ్చిన సమాచారం, సీసీటీవీ కెమెరాల పరిశీలన, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు చర్యలని వేగవంతం చేశారు.

– కేసు వివరాలు ఇలా ఉన్నాయి...

నిందితులు నిట్టూ నరసింగ రావు కు ఎరుగు నగేష్, చిందం శ్రీకాంత్ గతంలో జైలులో ఉన్న సమయంలో ఒకరికొకరు పరిచయమై, జైలు నుంచి విడుదలైన అనంతరం సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో డబ్బున్న వ్యక్తిని కిడ్నాప్ చేసి, దాడి చేసి, బెదిరించి డబ్బులు వసూలు చేయాలని పథకం రూపొందించుకున్నారు. ఈ క్రమంలో చిందం శ్రీకాంత్‌కు పరిచయమున్న కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం మహేష్ అనే వ్యక్తి దగ్గర డబ్బు, వ్యవసాయం అతనిని లక్ష్యంగా ఎంచుకున్నారు. మహేష్ హార్వెస్టర్ మిషన్లను లీజుకు తీసుకొని నడుపుతాడని తెలుసుకొని అదే అదనుతో అతనికి హార్వెస్టర్ మిషన్లు అద్దెకు ఇస్తామని నమ్మించి అతడిని కిడ్నాప్ చేసి అదిక మొత్తములో డబ్బు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. నిట్టూ నర్సింగరావు కరుణాకర్ రెడ్డి అనే నకిలీ పేరుతో, దొరికిన సిమ్ కార్డ్ ఉపయోగించి సుమారు నెల రోజుల పాటు మహేష్‌తో మాట్లాడి హార్వెస్టర్ మిషన్లు అద్దెకు ఇస్తామని నమ్మించాడు. మరోవైపు నిందితులు ముందుగానే బాధితుడి ఇంటి పరిసరాలు, రాకపోకల మార్గాలను పరిశీలించి పతకం ప్రకారం తెల్లరంగు మారుతి ఎర్టిగా కారును అద్దెకు తీసుకున్నారు. ఈ పథకంలో ఎరుగు నగేష్, నిట్టూ నర్సింగరావు, తెడ్డు సురేష్ ప్రత్యక్షంగా పాల్గొనగా, చిందం శ్రీకాంత్ గ్రామంలోనే ఉండి బాధితుడి కుటుంబ సభ్యుల కదలికలు, పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాలను గమనిస్తూ వారికి సమాచారం అందించే బాధ్యత తీసుకున్నాడు. తేదీ 22-10-2026న నిందితులు కారులో కోనాపూర్ గ్రామానికి చేరుకొని, హార్వెస్టర్ మిషన్లు చూపిస్తామని చెప్పి మహేష్‌ను వారి దగ్గరకు పిలిచి నమ్మించి కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేశారు. కొంతదూరం వెళ్లిన తర్వాత ఉన్ని టోపీని మాస్క్‌లా ఏమి కనపడకుండా తొడిగి కాళ్లతో తన్నుతూ, చేతులతో కొడుతూ రూ.10 లక్షలు ఇవ్వాలని లేదంటే చంపేస్తామని బెదిరించారు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న రాజూ వీ6 5+ సెల్‌ఫోన్, పర్సు, అందులోని రూ.2,500 నగదును బలవంతంగా లాక్కొని వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ, బయపెడ్తూ, దాడి చేస్తూ డబ్బులు తెప్పించాలని ఒత్తిడి చేశారు. అయితే నిందితులు మద్యం సేవించి, ఇందల్వాయి ఒక దభ హోటల్ వద్ద కారు నిలిపి నిద్రలోకి జారుకున్న సమయంలో బాధితుడు వారి చెర నుంచి తప్పించుకొని బస్‌స్టాండ్‌కు చేరుకున్నాడు. ఈ ఘటన అనంతరం నిందితులు తమ నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఫోన్ చేసి తాము బీహార్‌కు చెందిన వారమని, బాధితుడు తమ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినందున అతడిని తీసుకెళ్లి బెదిరించి వదిలిపెట్టామని తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులను, గ్రామస్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.అంతేకాకుండా, బాధితుడు మొదటిసారి కిడ్నాప్ సమయంలో తీవ్ర భయాందోళనకు గురై తనకు ఆడ పిల్లలు ఉన్నారని తనకు హాని చేయ వద్దు ఎంతైనా డబ్బులు ఇస్తానని చెప్పినందున, అతడిని మరోసారి కిడ్నాప్ చేసి డబ్బులు వసూలు చేయాలని నిందితులు మరో సారి పథకం వేశారు. తేదీ 09-నవంబర్-2026న కారును అద్దెకు తీసుకొని కోనాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద ఉండగా పోలీసులు కారును అనుమానించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగ వారు చేసిన కిడ్నాప్, దోపిడి బయటపడింది.

నిందితుల పూర్తి వివరాలు

ఎ-1: నిట్టూ నర్సింగరావు, తండ్రి :నాగేందహార్ రావ్, చిట్యాల గ్రామం, తాడ్వాయి (3 కేసులు, తాడ్వాయి పి యస్ పరిధిలో 1) భూ వివాదం, 2) హత్యాయత్నం ,పేలుడు పదార్థాల కేసు, 3) కిడ్నాప్ ,ఆయుధాల చట్టం కేసు

ఎ-2: ఎరుగు నగేష్ అలియస్ నాయేష్, తండ్రి : మహేందర్, గన్నారం గ్రామం, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా (ఇందల్వాయి పియస్ పరిధిలో తన 9 నెలల గర్భవతి భార్యను హత్య చేసిన కేసు ఉంది.)

ఎ-3: తెడ్డు సురేష్, తండ్రి : బాబయ్య, గన్నారం గ్రామం, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా(మెదటి నేరం)


ఎ-4: చిందం శ్రీకాంత్, తండ్రి : మల్లయ్య, కోనాపూర్ గ్రామం, బీబీపేట మండలం.)దోమకొండ స్రా పరిధిలో దొంగతనం కేసు కలదు.(

స్వాధీనం చేసుకున్న వస్తువులు

1. తెల్లరంగు ఇర్టిగా కార్ (టీఎస్16 ఈ ఎఫ్ 8889)
2. సెల్‌ఫోన్ బాధితుడి నుంచి అపహరించినది మరియు (4) నిందితుల సెల్‌ఫోన్స్
3. బాధితుడి ముఖానికి మాస్క్ ల ఉపయోగించిన ఉన్ని టోపీ. 4. ఒక ద్విచక్ర వాహనం.

ఈ కేసును ఛేదించడంలో చురుకుగా పనిచేసిన భిక్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, దోమకొండ ఎస్ఐ ప్రభాకర్ కానిస్టేబుల్ సాయిబాబా , బాలకృష్ణ, బైరవప్రసాద్, హోం గార్డ్ శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి - అదనపు కలెక్టర్ విక్టర్




కామారెడ్డి బ్యూరో నవంబర్ 9(విజన్ఆంధ్ర) : ప్రజావాణిలో ప్రజల నుంచి 45 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ విక్టర్ స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు.కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ ప్రజల నుంచి 45 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, అధికారులు వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి శివ మండల దీక్షలు ప్రారంభం

- అయ్యాసాగర్ శివాలయంలో ఘనంగా మాలధారణ..

- 41 రోజులు నియమ నిష్ఠలతో దీక్షలు



కల్వకుర్తి, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): శివ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఎంతో ఆత్రుతగా ఎదురుచూసే పవిత్ర శివ మండల దీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పరమశివుని అనుగ్రహం కోసం, ఆత్మశుద్ధి కోసం వేలాది మంది భక్తులు చేపట్టే ఈ దీక్షలు రానున్న 41 రోజుల పాటు ఎంతో నియమ నిష్ఠలతో, భక్తి భావంతో కొనసాగనున్నాయి. కల్వకుర్తి నియోజకవర్గంలోని పవిత్ర క్షేత్రమైన అయ్యాసాగర్ శివాలయంలో మాలలు ధరించాలని గురుస్వామి ఆనంద్ గౌడ్ భక్తులకు పిలుపునిచ్చారు. శివ మండల దీక్ష చేపట్టాలనుకునే భక్తులందరూ నేడు ఉదయమే అయ్యాసాగర్ శివాలయానికి చేరుకోవాలని ఆయన కోరారు. ఈ ఏడాది కూడా పెద్ద సంఖ్యలో భక్తులు మాలలు ధరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

మాలధారణకు ముందు ప్రత్యేక పూజలు, అభిషేకాలు

మాలధారణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించనున్నారు. ముందుగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, శతనామావళి, బిల్వాష్టకం, శివాష్టకం మంత్రాలతో స్వామివారిని ఘనంగా పూజిస్తామని ఆనంద్ గౌడ్ తెలిపారు. అనంతరం గురుస్వామి ఆశీర్వచనంతో భక్తులు శివ మాలలు ధరిస్తారని ఆయన అన్నారు. స్వామివారి అనుగ్రహంతో, ఎలాంటి ఆటంకాలు, అవాంతరాలు లేకుండా 41 రోజుల దీక్ష దిగ్విజయంగా పూర్తి కావాలని, మాలధారులందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

భక్తులు పాటించాల్సిన నియమ నిష్ఠలు

మాలలు ధరించే భక్తులు తప్పనిసరిగా రుద్రాక్ష మాల, జపమాల ధరించాలని, అలాగే గోధుమ రంగు దుస్తులు ధరించాలని గురుస్వామి ఆనంద్ గౌడ్ స్పష్టం చేశారు. గోధుమ రంగు దుస్తులు శివ దీక్షకు ప్రతీకగా, భక్తి భావానికి చిహ్నంగా నిలుస్తాయని ఆయన అన్నారు. దీక్షా సమయంలో భక్తులు మద్యం, మాంసాహారం, ఇతర వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఉదయం, సాయంత్రం స్నానం చేసి శివుడిని భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆయన సూచించారు. బ్రహ్మచర్యం పాటిస్తూ, సత్యం పలుకుతూ, ఎవరినీ దూషించకుండా, ఇతరులకు సేవ చేస్తూ, వినయ విధేయతలతో దీక్షను కొనసాగించాలని ఆయన తెలిపారు. నేలపై పడుకోవడం, ఒక్క పూట భోజనం వంటి నియమాలను కూడా భక్తులు పాటించాలని ఆయన అన్నారు.

41 రోజుల దీక్ష విశిష్టత.. భక్తుల నమ్మకం

శివ మండల దీక్ష అంటే కేవలం మాల వేసుకోవడం, బట్టలు మార్చుకోవడం కాదని, మనసును, శరీరాన్ని, ఆత్మను శుద్ధి చేసుకోవడమని ఆనంద్ గౌడ్ అన్నారు. 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్ష చేస్తే, పరమశివుని అనుగ్రహంతో కోరిన కోర్కెలు నెరవేరుతాయని, కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, శ్రేయస్సు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం అని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత ఈ దీక్షలో పాల్గొని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి మార్గంలో నడవాలని, జీవితంలో క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్ష వల్ల మనిషిలో ఓర్పు, సహనం, భక్తి, మానవత్వం పెరుగుతాయని ఆయన అన్నారు.

భక్తులకు అన్ని ఏర్పాట్లు

అయ్యాసాగర్ శివాలయంలో మాలధారణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, దీక్షా సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని గురుస్వామి ఆనంద్ గౌడ్ తెలిపారు. మాలధారణకు వచ్చే భక్తుల కోసం పూజా సామగ్రి, ప్రసాదం తదితర ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని ఆయన అన్నారు. శివ నామస్మరణతో అయ్యాసాగర్ ప్రాంతం మార్మోగనుందని ఆయన అన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గుడిసెల్లో నివసిస్తున్న అత్యంత నిరుపేదలైన 630 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు మంజూరి

- 412 మంది లబ్ధిదారులకు 4,12,47,792 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

- కార్మిక ,ఉపాధి గనుల ,భూగర్భ శాఖ , మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి



నర్సాపూర్, నవంబర్ 9:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలంలోని తుల్జాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నర్సాపూర్ మునిపల్ లోని ప్రైవేట్ ఫంక్షనల్ లో



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలసి మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం పేద, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. జీరో విద్యుత్ ,సన్న బియ్యం, నూతన పెన్షన్లు, రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలమంది విద్యార్థులకు సీఎం బ్రేక్ ఫాస్ట్ , మహాలక్ష్మి, ఏటీసీ సెంటర్ ఏర్పాటుచేసి ఉద్యోగాలు కల్పన లాంటి పథకాలు అందిస్తున్నాం అన్నారు.సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..పేదింటి ఆడబిడ్డల పెళ్లికి వరం కళ్యాణ లక్ష్మి అన్నారు. కొన్ని ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని పూర్తి చేయాలన్నారు. అనంతరం నర్సాపూర్ మున్సిపల్ వార్డు 3లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి , మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మి రాజు యాదవ్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, హౌసింగ్ పి ,డి, మాణిక్యం, నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ ,ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి పై లేని ప్రేమ వలకపోస్తున్న రేవంత్ రెడ్డి...

- సుధీర్ రెడ్డి ఎద్దేవా

- కేసీఆర్‌పై కక్షతోనే తెలంగాణకు కరువు తెచ్చిన రేవంత్ రెడ్డి..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ధ్వజం



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రానికి నీటి కొరత తెచ్చి, రైతులను, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఉన్న కక్ష, ద్వేషంతోనే రేవంత్ రెడ్డి కావాలని నీళ్లు ఎత్తిపోయకుండా తెలంగాణను కరువు వైపు నెట్టాడని ఆయన ఆరోపించారు. ప్రజల ప్రయోజనాల కంటే రాజకీయ కక్ష సాధింపే ఆయనకు ముఖ్యమైపోయిందని, అందుకే రాష్ట్రం ఇవాళ తాగునీటికి, సాగునీటికి కూడా ఇబ్బంది పడుతోందని సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన సుధీర్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కట్టాడనే ఒక్క కారణంతో దానిని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని, అందులో భాగంగానే నీళ్లు ఎత్తిపోయకుండా అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఒక ప్రాజెక్టు ఎవరు కట్టారు అన్నది కాదు, అది ప్రజలకు ఎంత మేలు చేస్తుంది అన్నదే ముఖ్యమని, కానీ రేవంత్ రెడ్డికి ఆ ఆలోచన లేదని విమర్శించారు. ఆగస్టు 1వ తేదీన ఏకంగా 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రంలో కలిసిపోయాయని సుధీర్ రెడ్డి గుర్తుచేశారు. అంత పెద్ద మొత్తంలో నీళ్లు వృధాగా పోతున్నా, ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని, నీళ్లను ఎత్తిపోయి రిజర్వాయర్లలో నిల్వ చేసుకోవాలన్న కనీస చొరవ కూడా చూపలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నీళ్లను నిల్వ చేసి ఉంటే, ఈ రోజు తెలంగాణలో తాగునీటి కొరత, సాగునీటి కొరత అన్న మాటే వచ్చేది కాదని ఆయన అన్నారు. రైతులు పంటలు ఎండిపోతున్నాయని గగ్గోలు పెడుతున్నా, ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు ఎలాంటి ప్రమాదం లేదని కేంద్ర సంస్థలు స్పష్టంగా చెప్పినా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం నీళ్ల ఎత్తిపోయలేదని సుధీర్ రెడ్డి ఆరోపించారు. నిపుణులు, కేంద్ర సంస్థలు చెప్పిన తర్వాత కూడా నీళ్లు ఎత్తకపోవడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును పనికిరాదని చెప్పడానికి, కేసీఆర్‌ను బద్నాం చేయడానికి రేవంత్ రెడ్డి కావాలనే నీళ్లను వృధా చేశాడని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. నీళ్లు ఎత్తిపోస్తే ప్రాజెక్టు విజయవంతం అవుతుందని, అది కేసీఆర్‌కు మంచి పేరు తెస్తుందని భయపడే రేవంత్ రెడ్డి ఈ పని చేశాడని సుధీర్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మీద కక్షతో ప్రజలను బలి చేయడం ఎంతవరకు సమంజసమని సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి రాజకీయ కక్షలను పక్కన పెట్టి, ప్రజల కోసం ఆలోచించాలని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ రైతుల కళ్లలో నీళ్లు తెప్పించిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని ఆయన వ్యాఖ్యానించారు. గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తుంటే చూస్తూ ఊరుకోవడం అంటే, తెలంగాణ ప్రజలకు ద్రోహం చేయడమేనని ఆయన అన్నారు. జైపాల్ రెడ్డి విషయంలో కూడా రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరిని సుధీర్ రెడ్డి ఎండగట్టారు. జైపాల్ రెడ్డి పచ్చి అవకాశవాది అని రేవంత్ రెడ్డి గతంలో తిట్టాడని ఆయన గుర్తుచేశారు. గతంలో ఎవరినైతే అవకాశవాది అని తిట్టాడో, ఈరోజు అదే జైపాల్ రెడ్డి పేరు మీద జిల్లా ఏర్పాటు చేస్తానని లేని ప్రేమ అంతా పలక పోస్తున్నాడని సుధీర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇది రేవంత్ రెడ్డి నిజమైన ప్రేమ కాదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న నాటకమని ఆయన అన్నారు. అవసరం ఉంటే ఎవరినైనా పొగుడుతాడు, అవసరం తీరిపోతే ఎవరినైనా తిడతాడు అన్నదే రేవంత్ రెడ్డి నైజమని సుధీర్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ నగరానికి నీటి కొరత వస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని సుధీర్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నీటి కొరత వస్తే ఖైరతాబాద్ చౌరస్తాలో ప్రజలు నీ ప్యాంట్ విప్పి పిర్రల మీద వాతలు పెడతారని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నీళ్లు ఎత్తిపోయమని అడిగితే తమను తిట్టడం కాదని, నీటి కొరతకు కారణమైన రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన బుద్ధి చెప్తారని సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం పండుగలు, పుట్టినరోజు వేడుకల్లో మునిగిపోయారని సుధీర్ రెడ్డి విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, సొంత ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, ప్రజలు నీటి కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం చేతులు ముడుచుకుని కూర్చోవడం దారుణమని ఆయన అన్నారు. వెంటనే నీళ్లు ఎత్తిపోసి, రిజర్వాయర్లను నింపి, రైతులను, ప్రజలను ఆదుకోవాలని సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

కన్నీటికి ఊరట.. ఖాకీ చేతుల భరోసా!!

- గ్రీవెన్స్ డేలో ఆర్తుల ఆవేదనకు తక్షణ పరిష్కారం

- న్యాయం కోసం వచ్చిన వారికి అండగా సీపీ



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): మండుటెండల్లో మైళ్ళ దూరం ప్రయాణించి వచ్చిన ఓ వృద్ధురాలి చేతికర్ర చప్పుడు.. మోసపోయి దిక్కుతోచక నిలబడ్డ ఓ సామాన్యుడి నిస్సహాయ చూపులు.. అన్యాయం జరిగిందంటూ న్యాయం కోసం తపించే సామాన్య జనాల ఆశల దీపం.. రామగుండం పోలీస్ కమిషనరేట్ గ్రీవెన్స్ డే వేదిక. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల మారుమూల గ్రామాల నుంచి వచ్చిన బాధితుల గోడును రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా ఆలకించి, వారికి కొండంత అండగా నిలిచారు.

మీ వెనుక చట్టం ఉంది.. భయపడకండి!

"పోలీస్ స్టేషన్ అంటే భయం కాదు.. న్యాయం దొరికే దేవాలయం కావాలి" అనే సందేశాన్ని నిజం చేస్తూ, కమిషనర్ ప్రతి బాధితుడి వద్దకు వెళ్లి వారి బాధను సావధానంగా విన్నారు. భూ సమస్యలు, కుటుంబ తగాదాలు, ఆర్థిక మోసాలతో కన్నీరుమున్నీరవుతున్న బాధితులకు 'నేనున్నాను' అంటూ భరోసా ఇచ్చారు. అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి, ఆలస్యం లేకుండా సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు చట్టబద్ధంగా న్యాయం చేయాలని ఆదేశించారు.

పోలీసింగ్ అంటే లాఠీ చప్పుడు మాత్రమే కాదు.. సానుభూతి నిండిన గుండె!

ఈ సందర్భంగా అధికారులకు సీపీ ఇచ్చిన ఆదేశాలు పోలీసింగ్ నవతరాన్ని ప్రతిబింబించాయి. "పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యుడిని గౌరవించండి. వారి కన్నీటి వెనుక ఎంతో వేదన ఉంటుంది. మర్యాదపూర్వక ప్రవర్తనతోనే ప్రజల్లో వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుంది. ప్రజా సమస్యల పరిష్కారంలో ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదు" అని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన సేవలందించినప్పుడే ప్రజల గుండెల్లో ఖాకీ గౌరవం నిలుస్తుందని ఉద్బోధించారు. బాధితుల ఆవేదనకు ఆలంబనగా నిలిచిన ఈ ప్రజా దర్బార్‌లో అదనపు డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) కె. శ్రీనివాస్ పాల్గొని ఫిర్యాదుల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. కమిషనర్ ఇచ్చిన ఆత్మీయ భరోసాతో.. నిరాశతో వచ్చిన ఎందరో కళ్లల్లో న్యాయం దక్కుతుందనే సరికొత్త ఆశల వెలుగులు విరబూశాయి.

కంచంలో ముద్ద... కళ్లల్లో కన్నీరు కారాదు!!

- బియ్యం దోపిడీపై సర్కార్ కొరడా

- కృత్రిమ కొరతకు చెక్

- సామాన్యుడికి ప్రభుత్వం భరోసా

- బియ్యం ధరలపై పౌర సరఫరాల శాఖ నియంత్రణ



హైదరాబాద్ (జనరల్ డెస్క్), నవంబర్ 9:

ఆకలి కేకల మధ్య అడ్డగోలు దోపిడీ!

తెలుగు లోగిళ్లలో సాయంత్రం వేళ పొయ్యి వెలిగి, అన్నం ఉడుకుతుంటే వచ్చే ఆ సువాసన కేవలం ఆకలిని తీర్చేది మాత్రమే కాదు; అది ఆ కుటుంబపు భరోసా, ఓ కమ్మని సంతృప్తి. అలాంటి పేద, మధ్యతరగతి గుండెల్లో ఇప్పుడు బియ్యం ధరలు మంటలు రేపుతున్నాయి. నెలాఖరు లెక్కల్లో నలిగిపోయే సామాన్యుడికి ఒక్క రూపాయి పెరిగినా గుదిబండలా మారుతున్న వేళ, వ్యాపారుల కృత్రిమ కొరత ప్రచారాలు, అడ్డగోలు దోపిడీ మరింత బెంబేలెత్తిస్తున్నాయి.

రంగంలోకి బిగిన పౌరసరఫరాల శాఖ!

ఈ క్రమంలో తెలంగాణ పౌరసరఫరాల శాఖ ఒక్కసారిగా రంగంలోకి దిగి, దోపిడీదారుల ఆటకట్టించేందుకు గట్టి నిర్ణయం తీసుకుంది.

కొరత లేనే లేదు...

ఇదంతా కృత్రిమ మాయాజాలం!

రాష్ట్రంలో బియ్యం కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో, మార్కెట్లలో కొందరు సృష్టిస్తున్న వదంతులపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ధాన్యాగారంగా విలసిల్లుతున్న తెలంగాణ నేలపై తిండిగింజలకు కొరతేంటని పౌరసరఫరాల శాఖ నిలదీసింది. కొరత పేరుతో కృత్రిమంగా ధరలు పెంచి సొమ్ము చేసుకునే బ్లాక్ మార్కెట్ దందాపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది.

సామాన్యుడికి ఊరట... బియ్యం ధరలకు గరిష్ట పరిమితులు!

సామాన్యుడి జేబుకు చిల్లు పడకుండా ప్రధాన రకాల బియ్యంపై కిలోవారీగా గరిష్ట విక్రయ ధరలను ఖరారు చేస్తూ ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ప్రకారం... బిపిటి, కెఎన్ఎం రకం బియ్యం కిలో గరిష్ట ధరను 66 రూపాయలుగా నిర్ణయించింది. అలాగే ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం బియ్యం కిలో ధరను 74 రూపాయలుగా, మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉండే హెచ్ఎంటి, జెఎస్ఆర్ రకం బియ్యం కిలో గరిష్ట ధరను 79 రూపాయలుగా ప్రభుత్వం ఖరారు చేసింది.



అదనంగా ఒక్క పైసా వసూలు చేసినా కఠిన చర్యలు!

ఈ నిర్ణయించిన ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా వ్యాపారులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధిక ధరలకు విక్రయిస్తే నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం దుకాణాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మార్కెట్లలో ధరల నియంత్రణను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక విజిలెన్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నాయి. అలాగే ఎక్కడైనా వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తే వినియోగదారులు నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు.

ఆకలిపై వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదు!

పొద్దున లేస్తే రెక్కాడితే గానీ డొక్కాడని దినసరి కూలీ నుంచి, నెలాఖరు బడ్జెట్‌తో కుస్తీ పట్టే మధ్యతరగతి వేతనజీవి వరకు... ప్రతి ఒక్కరి కంచంలోకి వెళ్లే అన్నపు ముద్ద భారంగా మారకూడదన్నదే ప్రభుత్వ సంకల్పం. కృత్రిమ కొరత సృష్టించి అన్నదాతల శ్రమను, సామాన్యుల ఆకలిని సొమ్ము చేసుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని పాలక యంత్రాంగం తేల్చిచెప్పింది.

- గడ్డం సంతోష్ రాజ్

స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర



రూపాయలుగా ప్రభుత్వం ఖరారు చేసింది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.